: fb.com/vaartha

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com
WWW.VAARTHA.COM

విజయవాడ

15-7-2023 శనివారం సంపుటి : 29 సం
చిక : 165, పేజీలు : 10+4 వెల : 6.50

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM



శుక్రవారం ప్యారిస్‌లో ప్రధాని మోడీని ఫ్రాన్స్ అత్యున్నత పురస్కారం 'గ్రాండ్ క్రాస్ ఆఫ ది లెజియన్ ఆఫ్ ఆనర్'తో సత్కరిస్తున్న దేశ అధ్యక్షుడు ఇమ్మాన్యుయెల్ మాక్రాన్

## ప్రధాని మోడీకి ఫ్రాన్స్ అత్యున్నత పురస్కారం

**ప్యారిస్, జులై 14:** ప్రధాని మోడీకి ఫ్రాన్స్ ప్రభుత్వం ఆదేశ అత్యున్నత పురస్కారం ప్రధానం చేసింది. రెండురోజుల అధికార పర్యటనలో భాగంగా ఫ్రాన్స్ అధ్యక్షుడు ప్యారిస్‌లో అనేకకార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఫ్రాన్స్ అత్యున్నత పురస్కారం గ్రాండ్‌క్రాస్ ఆఫ్‌ది లెజియన్ ఆఫ్ ఆనర్ పురస్కారం ఆదేశ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ చేతులమీదుగా ప్రధానం చేసారు. ఇండో ఫ్రెంచ్ భాగస్వామ్యానికి నిదర్శనంగా ప్రధాని మోడీకి ఈ పురస్కారం ప్రధానం చేసినట్లు ఫ్రెంచ్ అధ్యక్ష కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. అత్యున్నతస్థాయి దేశసేవలు అందించి నందుకుగాను ఈపురస్కారం ప్రధానం చేస్తారు. భారత్, ఫ్రాన్స్ మధ్య విభిన్నరంగాల్లో ఏర్పడిన మైత్రీబంధం, ఇరుదేశాల మధ్య ≫2

# తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఫలసాయం

### అధిక ఉత్పత్తికి నూతన యాజమాన్యపద్ధతులు

### కడప జిల్లా ఇ.కొత్తపల్లి పంచాయితీకి జాతీయ అవార్డు

### చిరుధాన్యాల సాగుకు ప్రత్యేక ప్రోత్సాహం: సిఎం జగన్

**విజయవాడ.జులై14,ప్రభాతవార్తప్రతినిధి:** వ్యవసాయం రంగంలో అత్యధిక ఉత్పత్తులు సాధన లక్ష్యంగా నూతన యాజమాన్య పద్ధతులు అమలు చేయాలని సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు.తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఫలసాయం ఉండాల న్నారు.వ్యవసాయ.ఉద్యానశాఖలపై తన వ్యక్తిగత కార్యాలయంలో శుక్రవారం సీఎంజగన్ ఉన్నతస్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. వందశాతం సూక్ష్మ సేద్యాన్ని అమలు చేస్తూ ఉత్తమ యాజమాన్య పద్ధతుల్లో అధిక దిగుబడులు సాధించి నందుకు వైఎస్సార్‌కడప జిల్లా ఇ.కొత్తపల్లి పంచాయితీకి కేంద్ర వ్యవసాయశాఖ అవార్డును ప్రకటించింది. ఆ అవార్డును సూక్ష్మనీటి పథకం పీవో సీబీ హరినాథ్‌రెడ్డి, వ్యవసాయశాఖాధికారులు సీఎం జగన్‌కు చూపించారు.వారిని సీఎం జగన్ అభి నందించారు. చిరుధాన్యాల సాగుకు అత్యధిక ప్రాధాన్యతను ఇస్తున్నట్లు తెలిపారు.ఇందు కోసం 19 జిల్లాల్లో 100 హెకార్టుల్లో మిల్లెట్(చిరుధాన్యాల) క్లస్టర్లు, మూడు ఆర్గానిక్ క్లస్టర్‌ను పెట్టినట్లు తెలిపారు.ఎగుమతి అవకాశం ఉన్న వరివంగడాల సాగును ప్రోత్సాహిస్తున్నామని తెలిపారు. 2022 ఖరీఫ్‌లో 2.74లక్షల హెక్టారుల్లో ఈ వరివంగడాల సాగుతో 6.29లక్షల మెట్రిక్ టన్నులు ఉత్పత్తి అయ్యిందన్నారు.రబీలో 3.79లక్షల మెట్రిక్ టన్నులు ఉత్పత్తి ఉందని అధికారుల నివేదికల ద్వారా తెలుసుకున్న వివరాలను సీఎం జగన్ వెల్లడించారు.ఆర్బీకెల్లో కియోస్క్‌ల సేవలు పూర్తి స్థాయిలో రైతులకు అందాలని దీనిపై ఎప్పటికప్పుడు సమీక్ష చేయాలన్నారు.ప్లాంట్ డాక్టర్ కాన్సెప్ట్‌ను అనుసరించి వచ్చే నివేదికల ఆధారంగా జూన్‌లో ఖరీఫ్ సాగు విధానాలుండాలన్నారు. వ్యవసాయరంగానికి అధిక ప్రయోజనం కల్పిస్తామన్నారు.ఫుడ్ ప్రాసెసింగ్‌తో పాటుగా,మిల్లెట్ ప్రాసెసింగ్‌పైన దృష్టి పెట్టాలన్నారు.నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా ముందుగా జిల్లాకు ఒక్కటిగా రాష్ట్రంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాట్లు చేయాలని సీఎం జగన్ ఆదేశించారు.సరిగ్గా మార్కెటింగ్ జరుగక,గిట్టుబాటు ధర లభించక ఇబ్బందులు కలిగిస్తున్న ఏడు, ఎనిమిదిరకాల పంటను గుర్తించి,వాటి ప్రాసెసింగ్‌తో పాటు, వాల్యు ఎడిషన్ ఏం చేయగలమో ఆలోచించాలన్నారు. ప్రాథమికస్థాయిలో ఫుడ్ ప్రాసెసింగ్,మండల,నియోజకవర్గాల స్థాయిల్లో తదుపరి ప్రాసెసింగ్‌కు సంబంధించి అంచనాలు తయారుచేయాలన్నారు.టమోటో ఉత్పత్తులు ≫2



శుక్రవారం సూక్ష్మసేద్యంలో అవార్డు సాధించిన అధికారులను అభినందిస్తున్న సిఎం జగన్




# జాబిలివైపు చంద్ర 'యానం'

- 16.6 నిముషాల్లోనే కక్ష్యలోకి
- 'బాహుబలి' రాకెట్ సాధించిన విజయం
- రోవర్ బయటకు వచ్చిన తర్వాత చంద్రునిపై పరిశోధనలు
- ప్రపంచానికి అద్భుతమైన సమాచారం అందించగలమని శాస్త్రజ్ఞుల అంచనా
- ఇస్రో శాస్త్రవేత్తలకు దేశ ప్రజలు జేజేలు
- ప్రధాని మోడీ, ప్రముఖుల అభినందనలు
- ఇది భారత్ సరికొత్త చరిత్ర: ఇస్రో చైర్మన్ సోమనాథ్

**పర్వతరెడ్డి శ్రీనివాసులురెడ్డి /శ్రీహరికోట**

అంతరిక్షంలో భారత కీర్తిపతాక మరోసారి రెపరెపలాడింది. 15 ఏళ్ల శాస్త్రవేత్తల కఠోర శ్రమ ఫలించే రోజు దగ్గరయింది. జాబిలమ్మపై పరిశోధనలు 'మీరే కాదు మేము కూడా చేయగలం' అంటూ మరోసారి అమెరికా, రష్యా, చైనాలకు భారత్ గట్టిగా సమాధానమిచ్చింది. ముఖ్యంగా మన అంతరిక్ష పరిశోధనలకు అడుగడుగునా అడ్డుతగులుతున్న కొన్ని అగ్రరాజ్యాలకు ధీటైన జవాబిచ్చింది. 2008లో మొదటి చంద్రయాన్-1 ప్రయోగం జరిగినప్పుడు చంద్రునిపై మన మూన్ ఇంపాక్ట్ ప్రోబ్ పడినప్పుడు భారత పతాకం విచ్చుకునేలా డిజైన్ చేయాలని అంతరిక్ష పితామహుడు అబ్దుల్‌కలామ్ సూచించారు. అది ముచ్చటగామూడోసారి ≫2




గ్లోబల్ ఇ-కామర్స్‌ను శుక్రవారం విశాఖలో ప్రారంభిస్తున్న మంత్రి అమర్నాథ్

# వెయ్యి ఎకరాల్లో టాయ్ పార్క్

### టాయ్స్ ఎక్స్‌పోర్ట్‌హబ్‌గా ఎపి

### గ్లోబల్ ఇ-కామర్స్‌లో అడుగుపెట్టిన పల్స్‌ప్లష్

### లాంఛనంగా ప్రారంభించిన మంత్రి అమర్నాథ్

**విశాఖపట్నం, జులై 14, ప్రభాతవార్త :** రాష్ట్రంలో వెయ్యి ఎకరాల్లో టాయ్‌పార్క్ ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు వచ్చాయని, ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డితో సంప్రదించి త్వరలోనే దీనిపై ఒకనిర్ణయం తీసుకుంటామని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ తెలిపారు. గాజువాక గ్రీన్‌సిటీలో ఉన్న పల్ స్ప్లష్ బొమ్మల కంపెనీ డిస్నీ, వాల్మార్ట్, టెస్కా, హాస్బ్రో, స్పిన్ మాస్టర్ తదితర వ్యాపార సంస్థల ద్వారా న్యూయార్క్ ఫ్లోరిడా, శాన్ ఫ్రాన్సిస్కోతో పాటు యుఎస్‌లోని మరిన్ని నగరాలకు తమ బొమ్మలను ఎగుమతులు చేసేందుకు వీలుగా గ్లోబల్ ఈ-కామర్స్‌ను శుక్రవారం మంత్రి అమర్నాథ్ లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇటీవల తాను శ్రీసిటీలో పర్యటించినప్పుడు దేవంలో బొమ్మల మార్కెట్ ఉన్న ప్రాధాన్య ఏమిటో తెలిసిందని దేశవాప్తంగా ఏడాదికి ఏడునుంచి 8 ఆంధ్రప్రదేశ్ టాయ్స్ ఎక్స్‌ర్ట్ హాబ్‌గా మారనుందని ఆయన తెలిపారు. ఎపిలో టాయ్‌పార్క్ ఏర్పాటుచేయడం వలన 30 నుంచి 40 వేల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రపంచ స్థాయిలో బొమ్మల ఎగుమతికి తనకెంతో ఆనందంగా ఉందని అమర్నాథ్ చెప్పారు. ఈ సందర్భంగా పల్స్‌ప్లష్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ప్రైవేట్‌లిమిటెడ్ సంస్థ ప్రెసిడెంట్ అజయ్‌సిన్హా మాట్లాడుతూ బొమ్మలు తయారీపై తనకు మక్కువ ఎక్కువ అని సుమారు 30 సంవత్సరాల నుంచితాను ఈ రంగంలో దేశ, విదేశాలల్లోని అనేకసంస్థలలో కీలక భాద్యతలు పోషించానన్నారు. 1955లో నోయిడాలో బొమ్మలను తయారుచేశామని అప్పట్లో దేశంలో డిస్నీ లైసెన్స్ తనసంస్థకుమాత్రమే ఉండేదని తెలిపారు. 1997 నుంచి 2000 తయారుచేయాలన్నదే తన లక్ష్యమని అయితే ఆ సమయంలో ముడిసుకు సమస్య ఎదుర్కొవలసి వచ్చిందనిఅన్నారు. ఎన్ని కష్టనస్టాలువచ్చినా నాణ్యమైన బొమ్మల తయారీలో వెనుకడగు వేయకూడదన్న లక్ష్యం ఒకపక్క చైనా బొమ్మలకు ధీటుగా భారతదేశ అత్యంత నాణ్యమైన ప్రమాదరహితమైన బొమ్మలు తయారుచేసి మార్కెట్లోకితేవాలన్న సంకల్పంతో తాను రెండువేల 2011-12 మధ్య తిరుపతి దగ్గర ఉన్న శ్రీ సిటీలో పల్స్‌ప్లష్ బొమ్మల తయారీకి శ్రీకారం చుట్టానని చెప్పారు. శ్రీసిటీలో కేవలం ఐదు ఎకరాల్లో ఏర్పాటుచేసిన పరిశ్రమలో ఎగుమతులకు అనువైన బొమ్మల తయారుచేస్తున్నామని అజయ్‌సిన్హా తెలిపారు. ఆ తర్వాత కాకినాడలో 300 ఎకరాల్లో పల్స్‌ప్లష్ బొమ్మల తయారీ పెద్ద ఎత్తునజరుగుతున్న నేపథ్యంలో ఆ ప్రాంతంలో ఫార్మా కంపెనీలు పెద్ద ఎత్తున రావడంతోతమ కార్యకలాపాలను విశాఖపట్నం నగరానికి మార్చు కున్నామని అజయ్‌సిన్హా తెలిపారు. విశాఖలో ప్రస్తుతం నడుస్తున్న తమ కంపెనీని మరింతగా విస్త రించినందుకు రాష్ట్ర ప్రభుత్వ సహాయసహకారాలకోసం ఎదురుచూస్తున్నామని ఆయన తెలిపారు. ప్రస్తుతం విశాఖలో తయారువుతున్న బొమ్మలను స్వదేశీయులేకాకుండా, విదేశాలలో ఉన్న చిన్నారులకు గ్లోబల్ ఈ-కామర్స్‌లోని డిస్నీ, వాల్మార్ట్,టెస్కో, హాస్బ్రో, స్పిన్‌మాస్టర్ తదితర వ్యాపార సం స్థల ద్వారా న్యూయార్క్ ఫ్లోరిడా, శాన్‌ఫ్రాన్సిస్కోతో పాటు యుఎస్‌లోని మరిన్ని నగరాలకు తమ బొమ్మలను విక్రయించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు.

# సంస్కృతం పవిత్రమైన భాష

### కేంద్రప్రభుత్వం సంప్రదాయ భాష ప్రోత్సాహానికి సహకారం: ఎపి గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్

**తిరుపతి,జులై 14ప్రభాతవార్తప్రతినిధి:** భారతదేశం ఐదువేల మాట్లాడే భాషల భాండాగారాన్ని కలిగి ఉన్నప్పటికీ, సంస్కృతం మాత్రమే పవిత్రమైన భాషగా పరిగణించబడుతున్నదని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ పేర్కొన్నారు. ఇది చాలా పురాతన సాహిత్యం, జ్ఞానం ,సంస్కృతి యొక్క ప్రాధమిక మూలంగా నిలిచిందన్నారు. సంస్కృత భాషను ప్రోత్సహించడానికి దేశంలోని వందలాది విద్యాసంస్థల్లో సంస్కృతం బోధించబడుతూ ఒక సబ్జెక్ట్‌గా కొనసాగుతోందని గుర్తుచేశారు. ఈ భాషను ప్రోత్సహించడానికి కేంద్రప్రభుత్వం గత మూడు దశాబ్దాలుగా తన నోడల్ ఏజెన్సీ రాష్ట్రీయ సంస్కృత సంస్థాన్ న్యూఢిల్లీ ద్వారా అనేక పథకాలు అమలుచేస్తోందని అన్నారు. తిరుపతిలోని జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో సదస్సు ముగింపుకు ముఖ్య అతిధిగా గవర్నర్ జస్టిస్ నజీర్ ≫7



శుక్రవారం తిరుపతిలోని జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో తాళపత్రగ్రంథాలను పరిశీలిస్తున్న గవర్నర్ నజీర్

# ఎపిపిఎస్సీ గ్రూప్-1 ఫలితాలు విడుదల

### ఆగస్టు 2నుంచి ఇంటర్వ్యూలు

**విజయవాడ,జూలై14,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవల జరిగిన ఏపీపీఎస్సీ గ్రూప్-1 మెయిన్స్ ఫలితాలు విడుదలయ్యాయి.జూన్ 3 నుంచి 10వ తేది వరకు రాష్ట్ర వ్యాప్తంగా 10 కేంద్రాల్లో నిర్వహించిన ఈ పరీక్షలకు 5,028 మంది అభ్యర్థులు హాజరయ్యారు.పూర్తి పకడ్బందీ వాతావరణంలో ఈ పరీక్షలను నిర్వహించారు.అధికారులు పరీక్షల సమయంలో పలు పర్యాయాలు తనిఖీలు నిర్వహించారు. నిఘా ఏర్పాటు చేసారు.అన్ని పరీక్షా కేంద్రాలను ఏపీపీఎస్సీ చైర్మన్ గౌతమ్ సవాంగ్ స్వయంగా తనిఖీలు చేసారు.ఈ పరీక్ష ఫలితాలను రికార్డు స్థాయిలో ప్రకటించి.ఎంపికల ప్రక్రియను పూర్తి చేస్తామని ఏపీపీఎస్సీ చైర్మన్ గౌతమ్ సవాంగ్ ప్రకటించారు.ఈ పరీక్షా ఫలితాలను ఈ రోజు ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ అధికారులు విడుదలచేసారు.మొత్తం111 గ్రూపు-1 ఉద్యోగాల కు 259 మందిని ≫2

# నా 'మహాశక్తి' రథసారధులు ఆడబిడ్డలే



శుక్రవారం చంద్రబాబుకు శాలువాకప్పి సత్కరిస్తున్న వంగలపూడి అనిత, ఎమ్మెల్సీ అనురాధ తదితరులు

### మహిళల జీవితాలు మార్చటమే లక్ష్యం

### జగన్ అసమర్ధ పాలనతో రాష్ట్రం నాశనం

### మహాశక్తి చైతన్య రథయాత్ర ప్రారంభంలో చంద్రబాబు

**అమరావతి, జూలై 14, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని ఆడబిడ్డల అభివృద్ధి, సంక్షేమం కోసమే మహాశక్తి'ని తీసుకురాబోతున్నామని తెదేపా జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. మహాశక్తి కార్యక్రమాన్ని ప్రకటించినపుడు ఈ మహాశక్తి రథసారధులుగా ఎంతోమంది ముందుకు పోవటానికి ఎంతోఉత్సాహంగా వచ్చారని అందుకు శుభాకాంక్షలు అని అన్నారు. శుక్రవారం తెదేపా జాతీయ కార్యాలయంలో మహాశక్తి చైతన్య రథయాత్ర ప్రారంభ సభలో చంద్రబాబు మహిళల నుద్దేశించి ప్రసంగించారు. తెదేపా రాకముందు, వచ్చిన తర్వాత మహిళల ప్రాధాన్యత గతాన్ని గుర్తుచేసుకుని భవిష్యత్తుకు నాంది పలకాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందన్నారు. తాను అధికారంలోని ఉండగా పలు పబ్లిక్ పాలసీలు తీసుకొచ్చానని, వాటి విధానాల వల్ల ఇవాళ హైదరాబాద్ భారతదేశంలో నెంబర్1 గా తయారైందంటే ఆరోజు నేనిచ్చిన విజన్‌యే కారణమని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పుట్టిన తెలుగు జాతిబిడ్డలు ప్రపంచం అంతా వెళ్లారంటే ఆరోజు వారికి ఐటిని ఒక ఆయుధంగా ఇచ్చానన్నారు. ఇవాళ ఆ ఐటి ఆయుధం నాలెడ్జ్ ఎకానమీలో ఎక్కడిపోయినా బ్యాక్‌బోన్‌గా తయారై ప్రపంచంలోనే ఒక పారిశ్రామికవేత్తలు కావాలన్నా, ఒక సంపద సృష్టించాలన్నా సునాయా సంగా చేయగలుగుతున్నారంటే 25 ఏళ్లకిందట నేనిచ్చిన విజన్ అదిఅన్నారు. ఇవాళ అందుకనే అన్నీ ఆలోచించి ఒక కార్యక్రమం తీసుకున్నానని, అదే మహాశక్తి' అని అన్నారు. ఈ పేరు కూడ నా మనసులోంచి వచ్చిందేనని అన్నారు. ≫2

# మద్య నిషేధం పేరుతో కోట్లు గడిస్తున్న సర్కార్

### తణుకు 'వారాహి' యాత్రలో పవన్

6లో



శుక్రవారం తణుకులో జరిగిన సభలో మాట్లాడుతన్న పవన్

# చంద్ర 'యానం'

≫ భారత్ జెండా జాబిల్లిపై రెపరెపలాడే రోజు వచ్చేస్తోంది.. శుక్రవారం మధ్యాహ్నం సరిగ్గా 2గంటల 35 నిమిషాల 13 సెకన్లకు భారత అంతరిక్ష ప్రయోగ కేంద్రం తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని రెండవ ప్రయోగ వేదిక నుంచి ఎల్వీఎం3-ఎం4 రాకెట్ నిప్పులు చెరుగుతూ నింగి వైపు దూసుకెళ్లింది. అది అలా దూసుకెళ్లడమే కాదు. 150కోట్ల దేశ ప్రజల ఆశలను మోసుకెళ్లింది. మన బాహుబలి రాకెట్‌విజయాలు కొత్తకాదు. ప్రయోగ సమయాన 43.5 మీటర్ల ఎత్తు 642 టన్నుల బరువు, 4మీటర్ల వ్యాసంతో కూడిన ఈ భారీ రాకెట్.. 3895కిలోలబరువున్న చంద్రయాన్-3నిఅంతరిక్షంలోకిపంపడమే తీసుకెళ్లింది.

**దూకుడులో తగ్గేదేలే..**

ఘన, ద్రవ, క్రయో ఇంధనాలతో కూడిన మూడు దశల బాహుబలి రాకెట్ శాస్త్రవేత్తల నమ్మకాన్ని నిమిషాల్లోనే నిలబెట్టింది. ఇటీవల రెండుసార్లు ఏకంగా ఒకటి కాదు 36 చొప్పున ఉపగ్రహాలను అంతరిక్షంలో నిర్దేశించిన కక్ష్యకు మోసుకెళ్లిన ఈ రాకెట్ కేవలం ఒక్క ఉపగ్రహం ఒక లెక్కా.. ఏమిటి.. అంటూ ఇదే దూకుడు ప్రదర్శించింది. లాంచ్ వెహికల్ మార్క్3-మిషన్4 రాకెట్ అన్ని దశలను విజయవంతంగా పూర్తి చేసుకుంది. గతంలో జీఎస్ఎల్వీ మార్క్3 పేరుతో ఉన్న ఈ రాకెట్‌ను ఎల్వీఎం3-ఎం4గా పేరు మార్చారు. పేరు మారిన తర్వాత వరుసగా ఈ సిరీస్‌లో ఇది నాలుగో విజయం కావడం విశేషం.

చంద్రయాన్-3 ఉపగ్రహాన్ని మోసుకెళ్లిన రాకెట్ ఒక్కో దశను విజయవంతంగా ముగించుకొని అంతరిక్ష యానం చేసింది. కౌంట్‌డౌన్ పూర్తవగానే రాకెట్‌కు ఇరువైపులా ఉన్న బలమైన ఒక్కొక్కటి 200 టన్నుల ఘన ఇంధనాన్ని కలిగి ఉన్న స్ట్రాపాన్ మోటార్లు అంటుకున్నాయి. ఆ తర్వాత 108 సెకన్లకు ఎల్110గా పిలిచే 110 టన్నుల ద్రవ ఇంధనం కౌంట్‌డౌన్ సమయంలో కూర్చిన రెండో దశ అంటుకుంది. 127 సెకన్లకు రెండు ఘన ఇంధన బూస్టర్లు విడిపోయాయి. అప్పటి రాకెట్ అంతరిక్షంలో 62 కిలోమీటర్ల దూరం వెళ్లిపోయింది. 194 సెకన్లకు రాకెట్ పైభాగంలో ఉపగ్రహానికి ముఖగా ఉన్న హీట్ షీల్డ్ విడిపోయింది. రాకెట్ ప్రయోగం జరిగిన 305 సెకన్లకు రెండవ ద్రవ ఇంధన దశ విడిపోయింది. మరో రెండు సెకన్ల వ్యవధిలోనే కీలకమైన క్రయో ఇంధన దశ మండుకుంది. ఈ దశ ప్రయాణం మీదనే ఇస్రో శాస్త్రవేత్తలతో పాటు దేశ ప్రజలు దృష్టి పెట్టారు. సి25గా పిలిచే మూడవ దశలో క్రయో ఇంధనం కూర్చి ఉన్నారు. ఈ దశ అత్యంత వేగవంతంగాను, సుదూరంగాను నడిచింది. నిర్దేశించిన కక్ష్యకు ఉపగ్రహాన్ని చేర్చాలంటే క్రయో ఇంజన్ దశ అత్యంత కీలకమైనది. మన శాస్త్రవేత్తలకు అప్పుడప్పుడు ఇబ్బంది పెట్టిన దశ కూడా ఇదే. అయితే శుక్రవారం నాటి ప్రయోగంలో క్రయో ఇంజన్ దశ శాస్త్రవేత్తల నమ్మకాన్ని ఏమాత్రం వమ్ము చేయకుండా నడిచింది. రాకెట్ ప్రయోగం జరిగిన 954 సెకన్లకు ఈ క్రయో దశ విడిపోయింది. ఆ తర్వాత 15 సెకన్లలో చంద్రయాన్-3 ఉపగ్రహాన్ని ఈ రాకెట్ నిర్ణీత కక్ష్యలో ప్రవేశపెట్టింది. ఈ దృశ్యాలు రాకెట్‌లోని కీలక కెమెరాలు చిత్రీకరించి భూకేంద్రాలకు పంపించడం శ్రీహరికోటలో పెద్ద తెరల మీద శాస్త్రవేత్తలు మీడియా వారు వీక్షించడం, చప్పట్ల మోత వినిపించడం క్షణాల్లో జరిగిపోయాయి. అంతరిక్షంలోని భూమికి దగ్గర దూరం 170 కిలోమీటర్లు, భూమికి ఎక్కువ దూరం 36500 కిలోమీటర్ల భూస్థిర కక్ష్యలో ఈ ఉపగ్రహం క్షేమంగా చేరింది.



ప్రయోగ విజయం తర్వాత రాకెట్ నమూనాను మీడియాకు చూపిస్తున్న జితేంద్రసింగ్, సోమనాథ్

**ఇక సాఫ్ట్ ల్యాండింగే మిగిలింది**

ప్రస్తుతం అంతరిక్షంలోని భూఉపరిభ కక్ష్యలో ఉన్న చంద్రయాన్-3 ఉపగ్రహం 24రోజుల పాటు భూమిని చుట్టి చంద్ర కక్ష్యలో ప్రవేశించాల్సి ఉంది. చంద్రుని కక్ష్యలో పరిభ్రమిస్తూ ఉపగ్రహంలోని ప్రొపల్షన్ మాడ్యూల్ క్రమంగా చంద్రుని సమీప ప్రాంతానికి వెళ్లి అక్కడ ల్యాండర్‌ను విడిచిపెడుతుంది. ఈ ల్యాండర్ చంద్రుని దగ్గరకు వెళ్లి శాస్త్రవేత్తలు నిర్దేశించిన విధంగా ఆగస్టు 23 లేదా 24 తేదీలలో సాఫ్ట్ ల్యాండింగ్ జరగాల్సి ఉంది. ప్రపంచంలోని ఏ దేశమూ పరిశోధన చేయని చంద్రుని దక్షిణ ధ్రువంపై ల్యాండర్ క్షేమంగా, భద్రంగా దిగితే మనం మిగిలిన మూడు దేశాలతో సమానమవుతాం. చంద్రయాన్-2 ఉపగ్రహప్రయోగంలో అదిజరగలేదు. క్రాష్ ల్యాండింగ్ జరగడంతో అప్పట్లో విక్రమ్ ల్యాండర్, ప్రజ్ఞాన్ రోవర్‌లు పేలిపోయాయి. అయితే రాకెట్ వేగం ఎంత ఎక్కువగా ఉంటుందో సాఫ్ట్ ల్యాండింగ్ సమయాన శాటిలైట్ అంత తక్కువవేగంగా చంద్రునిపై దిగాల్సి ఉంది. శుక్రవారంఉపగ్రహం అంతరిక్ష కక్ష్యలో చేరేటప్పుడు మన రాకెట్ వేగం సెకనుకు 10 కిలోమీటర్ల కన్నా ఎక్కువగా ఉంది. చంద్రునిపై ల్యాండర్ దిగే సమయాన దాని వేగం సెకనుకు కేవలం 0.5 మీటర్లుగా ఉంటుంది. ఇంత సాఫ్ట్‌గా చంద్రుని దక్షిణ ధ్రువంపై ల్యాండర్ దిగిన తర్వాత కొన్ని సెకన్ల వ్యవధిలో అందులోని బుల్లి రోవర్ బయటకు వస్తుంది. ఆ రోవర్ కొంతమేర చంద్రునిపై నడిచి పరిశోధనలు చేస్తుంది. ఇప్పటికే మనం చంద్రునిపై నీటి జాడలు ఉన్నట్లు కనుగొన్నాం. ప్రస్తుతం ప్రయోగించిన రోవర్‌కూడా చంద్రునిపై దిగి పరిశోధన చేస్తే అందులోని కెమెరాలు ల్యాండర్‌కు సమాచారం అందిస్తాయి. ఈ సమయాన ల్యాండర్‌లో అమర్చిన కెమెరాలు రోవర్‌కు సమాచారం అందిస్తాయి. ఈ రెండు సమాచారాలను అందుకున్న ఇస్రోశాస్త్రవేత్తలు విశ్వ వ్యాప్తంగా ఉన్న ఎందరో శాస్త్రవేత్తలకు ఆ అరుదైన సమాచారం అందించనున్నారు. చంద్రునిపై భారత్ భళా అనిపించుకుంటుంది. అది ఖచ్చితంగా జరగాలని శుక్రవారం దేశ ప్రజలంతా కోరుకుంటున్నారు.

**ప్రధానితో పాటు పలువురు అభినందనలు**

చంద్రయాన్-3 ప్రయోగ విజయం తర్వాత ఇస్రో శాస్త్రవేత్తలకు దేశ వ్యాప్తంగా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. ప్రధాని నరేంద్రమోడీతో పాటు పలువురు ఇస్రో ఛైర్మన్ సోమనాథ్, ఇతర శాస్త్రవేత్తలను అభినందించారు. షార్‌లోని మిషన్ కంట్రోల్ సెంటర్లో ఈ ప్రయోగాన్ని వీక్షించిన కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖమంత్రి జితేంద్రసింగ్ మొదట సోమనాథ్‌ను అభినందించారు. అనంతరం ఇద్దరు చేతులు పైకెత్తి విజయానికి చిహ్నంగా ఫోటోలకు పోజులిచ్చారు. శ్రీహరికోటలో ఎప్పుడు లేనివిధంగా ఈసారి రాకెట్ నింగిలోకి దూసుకెళ్లేటప్పుడు భారత్ మాతాకి జై అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. చంద్రయాన్-3 కక్ష్యకు చేరిన వెంటనే టపాసులు పేల్చి తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు. అక్కడికి కొంచెం దూరంలోని వీక్షకుల గ్యాలరీలో ఎందరో క్రిక్కిరిసిన జనం ఈ ప్రయోగాన్ని అద్భుతం ఆనందంగా పులకించిపోయారు.

# ఎక్కువ ఫలసాయం

≫ మన రాష్ట్రంలో అత్యధిక స్థాయిలో ఉంటా యన్నారు.టమోటోను నిత్యావసర వినియోగం తో పాటుగా,ప్రాసెసింగ్ వీలుగా కుడా విని యోగంలోకి తీసుకునే విధంగా వంగడాలను ఎం పికచేసి సాగు చేయాలన్నారు.పంటల ఉత్ప త్తులకు ఖచ్చితంగా డిమాండ్ ఉంటుందని, మార్కెటింగ్‌లో దళారుల ధరలను మందగింప చేయడం వలన ఇబ్బందులు తలెత్తున్నాయ న్నారు.ఈ పరిస్థితిని నియంత్రించడానికే మనం రైతులకు మార్కెటింగ్ కల్పిస్తున్నామన్నారు. అరటి,చీనీ., టమోటా,బత్తాయి,నిమ్మ ఇతర పం టల సాగుదారులు లాభాల్లో ఉండాలన్నారు. రైతు తన పంటను అమ్ముకునేలా మార్కెటిం గ్‌శాఖ తోడ్పాటు అందించాలన్నారు.కనీస గిట్టు బాటు ధర రాని పక్షంలో ధర స్థిరికరణ నిధితో ఆదుకోవాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రం లో కొత్తగా ఏర్పాటు చేయదలిచిన గోదాములు తదితర అంశాలపై సీఎం జగన్‌కు అధికారులు పలు అంశాలకు సంబంధించిన సమాచారాన్ని అందించారు. దశలవారిగా కాకుండా ఒకే సారి గోదాముల నిర్మాణం చేపట్టాలని సీఎం జగన్ స్పష్టం చేసారు.రైతుల ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించే ప్రక్రియలో వాటిని నిల్వచేయడం కోసం విధిగా ప్రతిమండలంలో శీతల గిడ్డంగి, శీతల గదులు ఉండాలన్న మన లక్ష్యం ఖచ్చి తంగా అమలు చేయాలన్నారు రైతు భరోసా కింద ఇప్పటి వరకు రూ.6940 కోట్లు అం దించినట్లు తెలిపారు.రైతు భరో,కిసాన్ యోజన కింద రూ.7,220 కోట్లు అందించామన్నారు. రైతులకు యూనివర్శల్ బీమా పథకం కల్పించిన ఒకే ఒక్క రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అన్నారు.ఏపీ సీడ్స్‌కు జాతీయ స్థాయిలో అవార్డులు లభిం చాయన్నారు.విత్తనాల రాయితీకి రూ.200కోట్లు కేటాయించామన్నారు.ఆర్బీకెల ద్వారా రూ.450 కోట్లు విలువైన ఎరువులు సరఫరా చేస్తున్నా మన్నారు.ఆర్బీకెల్లో 50వేలటన్నుల ఎరు వు లను నిల్వ చేస్తున్నామన్నారు.వ్యవసాయ సలహా మండళ్ళను ఏర్పాటు చేసామన్నారు.వాటర్ గన్స్ అవసరమే రాలేదన్నారు. రూ.6.01లక్షల కోట్ల వ్యవసాయ రుణాలు మంజూరు చేసామన్నారు. 9లక్షల మంది కౌలు రైతులకు లబ్ది చేకూరింద న్నారు.3.50లక్షల మంది సన్నకారు రైతులకు రాయితీలపై స్ప్రేయర్లు,డ్రోనుల ద్వారా పురు గుమందుల పిచికారి చేసేలా చర్యలు,ఆర్బీకెల ద్వారా 10వేల డ్రోనులను రైతులకు అందిస్తా_మన్నారు. చిరుధాన్యాలు సమగ్ర సాగు విధానం తీసుకుని వచ్చామన్నారు.చిరు ధాన్యాల సాగు హెక్టారుకు రూ.6వేల ప్రోత్సహాకం అంది స్తామన్నారు.రాష్ట్రంలో పట్టుపరిశ్రమ ప్రగతి పథంలో ఉందన్నారు. ప్రపంచ బ్యాంకు సైతం వ్యవసాయరంగంలో మనం అనుసరిస్తున్న విధా నాలను అభినందించిందన్నారు.ఈ అంశాలను సీఎం జగన్ సమీక్షా సమావేశంలో ప్రస్తావిం చారు.వ్యవసాయరంగానికి తమ ప్రభుత్వం చేయూతగా నిలుస్తున్న విషయం తెలిపారు. ఇప్పటికే వ్యవసాయరంగానికి రూ.11,589 కోట్లు 2023-24 ఆర్థిక బడ్జెట్‌లో కేటాయిం చారు. వ్యవసాయానికి ప్రత్యేకించిన బడ్జెట్‌లో రూ.41,436కోట్ల కేటాయించారు. 8,837 రైతుభరోసా భవనాలు,వివిధ స్థాయిలో ఉన్నా యన్నారు. 155లక్షల మెట్రిక్ టన్నుల ఆహార ధాన్యాల ఉత్పత్తి జరిగిందన్నారు. ఆర్‌బికెలు 10,778 కేంద్రాలకుగాను 172 అర్బన్,363 గ్రామీణ సొంత భవనాలు మొత్తం 535 సొంత భవనాలు ఉన్నాయన్నారు.మిగిలిన 10,243 కేంద్రాలు శాశ్వత భవనాలు నిర్మాణానికి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు మంజూ రయ్యాయన్నారు,2022-23 సంవత్సరానికి మన దేశం తరపున ఎఫ్ఏ ఛాంపియన్ అవా ర్డుకు రైతు భరోసా కేంద్రాలు నామినేట్ చేయబ డ్డాయన్న విషయాన్ని మనం కీలకంగా గుర్తిం చామన్నారు.మనం వ్యవసాయంలో తీసుకుని వస్తున్న సంస్కరణలకు జాతీయ స్థాయిలో గుర్తింపు ఉండటమే కాకుండా ఒక రోల్‌మోడల్‌గా తీసుకుంటున్నారు.ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు బృందం ఇటీవల వ్యవసాయంలో మనం చేప ట్టిన మార్పులు ఇతరంశాలపై ప్రశంసలు తెలిపిం దన్నారు.అందుకే వ్యవసాయ అనుబంధ రంగాల ప్రగతిలో రైతు భరోసా కేంద్రాలు నూతన చరి త్రను సృష్టిస్తున్నాయన్నారు..ఆర్‌బికెఛానల్,రైతు భరోసా మాస పత్రిక పనిచేస్తున్నాయన్నారు. రైతు భరోసా కేంద్రాలకు రూ.41,55 కోట్లు ప్రతిపాదిస్తున్నట్లు తెలిపారు.మన ప్రభుత్వం ఏర్పడిన మొదటి సంవత్సరంలోనే రాష్ట్రంలో ఆహార ధాన్యాలు ఉత్పత్తి ఎన్నడు లేనంతగా రికార్డు స్థాయిలో 175 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వచ్చిందన్నారు. ఇక 2021-22 సం వత్సరంలో గులాబ్ తుఫాను,నవంబర్ 2021 అధిక వర్షాలు వచ్చినా ఆహార ధాన్యాల ఉత్పత్తి 155లక్షల మెట్రిక్‌టన్నులు నమో దైందన్నారు. 2022-23ఆర్థిక సంవత్సరానికి 169 లక్షల మెట్రిక్ టన్నులు ఆహార ధాన్యాలు దిగుబడులు వస్తాయనిఅంచనా వేసామన్నారు. వ్యవసాయ శాఖమంత్రి గోవర్ధన్‌రెడ్డి,ప్రభుత్వ ప్రధాన కార్య దర్శి కెఎస్ జవహరెడ్డి,అగ్రిమిషన్ వైస్ చైర్మన్ ఎంవీఎస్ నాగిరెడ్డి,వ్యవసాయశాఖసలహాదా రుడు తిరుపాల్‌రెడ్డి, వ్యవసాయశాఖముఖ్య కార్య దర్శి గోపాలకృష్ణదివ్వేది, వ్యవసాయశాఖ స్పెషల్ కమిషనర్ పి,హారికిరణ్,ఉద్యానవన శాఖ కమి షనపర్ ఎస్ఎస్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:14/07/23

DAY - SINGAM SERIES Dr No:195
1st Prize Rs.100000/- 486188
2nd Prize Rs.7000/- 68175
3rd Prize Rs.3500/-
04673 05890 09697 32185 39870
46589 67889 69139 76755 89804
4th Prize Rs.200/-
0709 1882 2509 4077 4248 6655 6963
7304 7745 8489
5th Prize Rs.100/-
0727 1145 1349 1658 2614 4939 5094
5379 7578 8226
6th Prize Rs.50/-
0009 0863 2467 3630 5034 6822 8664
0115 0895 2505 3738 5257 6916 8777
0160 0908 2533 3775 5290 7182 8861
0224 1011 2560 3862 5318 7211 9076
0250 1059 2791 3893 5342 7245 9446
0255 1107 2797 3941 5385 7330 9494
0407 1181 2865 4177 5750 7853 9499
0425 1188 2873 4326 5799 7986 9545
0469 1303 2907 4482 5820 7997 9645
0516 1674 3014 4510 5905 8415 9970
0554 1896 3111 4548 6219 8482
0556 2011 3333 4585 6223 8485
0574 2115 3414 4801 6246 8509
0663 2292 3440 4838 6303 8545
0685 2410 3580 4886 6389 8546

DAY - KUIL SERIES Dr No:195
1st Prize Rs.100000/- 695827
2nd Prize Rs.7000/- 75815
3rd Prize Rs.3500/-
20260 28449 32688 34052 36606
40372 43068 64458 73204 81427
4th Prize Rs.200/-
0953 1010 1115 2774 2829 3616 4831
6373 7624 8218
5th Prize Rs.100/-
0202 1066 1616 4671 5085 7026 7622
8193 9627 9691
6th Prize Rs.50/-
0252 1957 3436 4840 6157 7712 9347
0316 2036 3437 4873 6206 7716 9351
0324 2308 3494 4912 6285 7781 9395
0565 2384 3508 5040 6375 7961 9436
0631 2445 3526 5070 6380 7981 9507
0663 2495 3539 5130 6658 8108 9512
0825 2566 3640 5162 6905 8301 9522
0920 2627 3718 5195 6913 8435 9670
1095 2645 3756 5356 6984 8472 9855
1258 2743 3877 5427 7125 8977 9865
1357 2858 3893 5656 7201 8980
1454 2932 4485 5745 7397 9043
1591 2991 4526 5829 7485 9059
1659 3136 4710 6001 7513 9219
1894 3351 4783 6131 7585 9332

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:14/07/23

DAY - ROSA SERIES Dr No:195
1st Prize Rs.100000/- 371849
2nd Prize Rs.7000/- 61628
3rd Prize Rs.3500/-
01644 10285 24231 26985 28060
28163 37584 44017 60141 99064
4th Prize Rs.200/-
0755 0773 1995 2921 4186 4931 4999
6952 7022 8852
5th Prize Rs.100/-
2368 2684 2937 3359 3719 5404 5956
6356 7288 7949
6th Prize Rs.50/-
0187 1187 2693 4201 5958 7285 8954
0189 1189 2742 4267 6065 7632 9012
0249 1220 2792 4447 6090 7881 9430
0258 1313 2827 5064 6132 7959 9459
0389 1363 3066 5163 6272 8038 9478
0494 1410 3158 5165 6297 8201 9616
0639 1509 3219 5318 6328 8283 9647
0683 1629 3256 5397 6527 8325 9725
0721 1694 3446 5442 6551 8351 9854
0777 1884 3627 5483 6657 8426 9940
0789 2006 3745 5584 6869 8629
0810 2145 3761 5634 6880 8690
1012 2234 3795 5677 6928 8699
1061 2282 3815 5752 7204 8771
1100 2424 4085 5762 7235 8801

DAY - DEAR SERIES Dr No:195
1st Prize Rs.100000/- 927685
2nd Prize Rs.7000/- 97576
3rd Prize Rs.3500/-
08621 25432 38408 45326 48857
55783 72514 77583 89501 94809
4th Prize Rs.200/-
0261 1730 2559 3314 6029 6210 7085
7921 9319 9407
5th Prize Rs.100/-
1071 2132 3461 4488 7433 7587 8781
9380 9461 9736
6th Prize Rs.50/-
0003 1351 2800 4026 6261 8010 9525
0004 1382 2946 4126 6308 8022 9678
0036 1399 3061 4144 6472 8035 9742
0165 1464 3146 4211 6487 8125 9744
0421 1557 3151 4218 6516 8143 9762
0486 1615 3494 4249 6606 8256 9807
0552 1801 3503 4370 6908 8580 9850
0569 1882 3510 4711 6917 8588 9901
0675 1957 3550 4866 6940 8690 9947
0707 2098 3607 4967 7525 8793 9969
0772 2275 3627 5101 7581 8861
0857 2597 3774 5179 7792 8864
0966 2629 3834 5930 7925 8992
1054 2671 3838 6028 7926 9309
1249 2758 3888 6214 8007 9481

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:14/07/23

DAY - THANGAM SERIES Dr No:195
1st Prize Rs.100000/- 176594
2nd Prize Rs.7000/- 85448
3rd Prize Rs.3500/-
07743 11763 20862 28171 30840
37176 39896 46692 53843 53968
4th Prize Rs.200/-
0157 0894 2510 2942 3182 3918 4292
4478 5068 6634
5th Prize Rs.100/-
0110 0131 2118 2605 3861 5745 6340
6956 7599 7622
6th Prize Rs.50/-
0042 1641 3190 4940 6116 7390 8782
0138 1851 3339 4978 6156 7562 9001
0338 1872 3440 4986 6160 8091 9144
0342 2006 3509 5041 6238 8160 9238
0491 2072 3723 5139 6354 8166 9515
0525 2225 3798 5381 6356 8180 9618
0661 2290 3819 5406 6426 8193 9669
0715 2353 4053 5490 6789 8432 9803
0743 2447 4165 5584 6809 8587 9876
0811 2701 4489 5608 6823 8598 9926
0842 2735 4498 5655 6853 8615
1105 2859 4584 5822 7039 8668
1152 2887 4585 5958 7121 8742
1349 2898 4813 5970 7181 8746
1503 2904 4851 6104 7317 8772

DAY - VAIRAM SERIES Dr No:54
1st Prize Rs.50000/- 622922
2nd Prize Rs.7000/- 62356
3rd Prize Rs.3500/-
13498 16111 34595 45201 45954
60862 72578 86122 88999 97832
4th Prize Rs.200/-
0398 0486 3508 3724 5217 7473 7813
8530 8935 9133
5th Prize Rs.100/-
2210 2252 2378 3183 5854 5958 6300
7078 8745 8887
6th Prize Rs.50/-
0034 1419 2842 4165 5977 7045 8790
0099 1578 2912 4223 5991 7049 8975
0128 1658 2971 4241 5993 7050 9205
0180 1698 3187 4435 6005 7051 9268
0309 1856 3281 4438 6069 7219 9389
0325 1869 3325 4677 6123 7242 9584
0331 1873 3339 4726 6234 7304 9593
0513 1876 3362 4797 6567 7552 9615
0664 2086 3497 4874 6653 7693 9660
0792 2096 3609 4884 6701 8252 9800
0835 2204 3691 5415 6768 8392
0852 2347 3694 5671 6792 8395
0928 2464 3783 5857 6798 8733
1188 2660 3925 5922 6837 8749
1273 2833 4155 5931 6865 8764

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:14/07/23

DAY - NALLANERAM SERIES Dr No:195
1st Prize Rs.50000/- 286514
2nd Prize Rs.7000/- 46017
3rd Prize Rs.3500/-
09658 10675 21852 30007 48872
79584 82759 87530 88186 88461
4th Prize Rs.200/-
0534 0774 1558 2452 6714 6996 7256
8521 8750 9719
5th Prize Rs.100/-
1094 1354 1904 2491 2606 4519 6109
7263 7918 7984
6th Prize Rs.50/-
0243 2279 3586 4753 5913 6938 8911
0350 2282 3688 4755 5935 7067 9046
0451 2591 3690 4767 6015 7112 9150
0631 2615 3947 4848 6128 7658 9390
0681 2730 4046 4868 6164 7695 9412
0860 2770 4159 4871 6360 7710 9502
0903 2851 4165 4873 6385 7822 9622
0908 3017 4242 5028 6436 7991 9689
1178 3050 4249 5048 6516 8020 9793
1184 3069 4296 5185 6545 8187 9936
1248 3263 4339 5314 6549 8428
1323 3314 4411 5370 6665 8561
1776 3479 4526 5529 6696 8764
1809 3496 4593 5709 6846 8799
1949 3556 4662 5786 6921 8906

DAY - MANI SERIES Dr No:54
1st Prize Rs.50000/- 743313
2nd Prize Rs.7000/- 14713
3rd Prize Rs.3500/-
06012 25841 31289 33217 35850
35909 44275 48356 61146 72826
4th Prize Rs.200/-
0359 0382 1311 2498 4207 4355 6472
6770 8198 9990
5th Prize Rs.100/-
0205 0503 0515 2362 3803 5144 5759
5944 6416 8543
6th Prize Rs.50/-
0135 1407 2822 4507 5945 7958 9462
0144 1455 2873 4668 5994 8072 9481
0178 1633 3110 4726 6111 8156 9489
0200 1691 3262 4799 6196 8468 9494
0262 1719 3277 4881 6474 8471 9504
0367 1768 3546 5150 6598 8493 9570
0518 1823 3618 5160 6685 8517 9696
0575 1846 3666 5420 7449 8770 9780
0586 1921 3670 5435 7546 8867 9781
0774 2070 3682 5445 7587 8902 9989
0912 2139 3748 5458 7664 8922
1055 2372 3788 5719 7689 9096
1364 2526 4161 5744 7718 9104
1373 2674 4177 5822 7739 9323
1398 2793 4299 5922 7820 9375

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:14/07/23

DAY - KUMARAN SERIES Dr No:195
1st Prize Rs.50000/- 522746
2nd Prize Rs.7000/- 54354
3rd Prize Rs.3500/-
05991 28051 32191 48084 53513
57472 59297 66269 87342 95786
4th Prize Rs.200/-
0535 1652 4652 5061 5268 5870 7433
7929 9181 9581
5th Prize Rs.100/-
0051 1893 1945 5314 5496 6058 6155
7880 7923 9664
6th Prize Rs.50/-
0029 1651 3197 4731 6446 7965 9227
0128 1665 3214 5018 6459 8118 9408
0149 1668 3384 5047 6685 8214 9482
0507 1697 3471 5088 6717 8362 9619
0574 2016 3557 5218 6771 8387 9633
0599 2053 3591 5371 6907 8461 9732
0897 2070 3742 5431 6977 8518 9822
0984 2080 3837 5444 7072 8579 9827
1110 2097 3885 5840 7114 8590 9866
1173 2133 3942 5927 7266 8630 9964
1248 2138 3956 5933 7283 8777
1364 2205 4009 5960 7296 8804
1383 2402 4322 6041 7416 8915
1472 2472 4460 6222 7678 8974
1530 2854 4571 6366 7696 9130

DAY - VISHNU SERIES Dr No:195
1st Prize Rs.50000/- 937683
2nd Prize Rs.7000/- 47262
3rd Prize Rs.3500/-
10738 24442 36501 47775 58842
60394 66131 68789 74722 86980
4th Prize Rs.200/-
0355 1377 3458 3523 5776 6478 7394
7847 7864 8999
5th Prize Rs.100/-
0709 1019 4107 4577 5027 5293 7141
7506 8637 9721
6th Prize Rs.50/-
0227 1230 3270 5086 6423 7962 9088
0237 1495 3334 5146 6451 7994 9209
0318 1524 3477 5230 6491 8021 9608
0435 1679 3627 5392 6547 8030 9748
0442 1788 3643 5474 6737 8033 9771
0615 2011 4008 5599 6772 8224 9781
0741 2034 4011 5709 6927 8242 9783
0769 2149 4036 5850 6950 8252 9817
0784 2600 4402 5949 7148 8422 9854
0868 2664 4598 6023 7149 8554 9855
0921 2732 4607 6108 7251 8675
1004 2747 4647 6182 7535 8729
1033 3142 4678 6216 7601 8730
1069 3163 4802 6325 7729 8984
1145 3267 4854 6367 7833 9047

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:14/07/23

SWARNALAXMI SERIES Dr No:195
1st Prize Rs.50000/- 468824
2nd Prize Rs.7000/- 35835
3rd Prize Rs.3500/-
13970 24741 35144 35522 46215
57504 68301 79431 81428 92234
4th Prize Rs.200/-
0635 2496 2975 4684 5264 6765 7020
7259 8103 9920
5th Prize Rs.100/-
1198 2670 4086 5262 5295 6007 6036
6038 6690 7932
6th Prize Rs.50/-
0169 2528 4600 5466 6703 7962 9138
0475 2651 4716 5487 6793 7972 9204
0872 2844 4745 5562 6800 8092 9269
1044 3009 4936 5629 6801 8234 9326
1046 3071 4963 5776 6922 8273 9440
1060 3515 5015 5819 7010 8319 9524
1077 3669 5127 5851 7141 8344 9551
1265 3792 5184 6088 7320 8480 9564
1812 4053 5187 6123 7333 8507 9644
2048 4076 5194 6144 7519 8710 9865
2098 4217 5240 6233 7549 8721
2102 4473 5341 6318 7652 8752
2130 4486 5351 6368 7758 8783
2503 4509 5427 6389 7873 8870
2514 4589 5443 6619 7917 8989

DAY - LION SERIES Dr No:54
1st Prize Rs.50000/- 967110
2nd Prize Rs.7000/- 12813
3rd Prize Rs.3500/-
12363 23821 34401 34754 45615
56482 67979 78654 89940 91556
4th Prize Rs.200/-
0868 1373 2772 3697 4882 6602 6655
8128 8400 9294
5th Prize Rs.100/-
0540 1330 1877 3108 3164 6730 7345
8486 9740 9818
6th Prize Rs.50/-
0008 1883 3617 4835 6316 7786 8988
0023 1904 3623 4876 6359 7807 9089
0175 2184 3643 4997 6399 7833 9191
0242 2251 3646 5039 6495 7947 9421
0300 2358 3741 5065 6751 7974 9473
0453 2456 3962 5200 7094 8043 9513
0631 2494 4217 5444 7170 8093 9598
0864 2502 4282 5493 7228 8188 9644
0898 2796 4341 5545 7230 8196 9666
1029 3038 4367 5593 7268 8442 9906
1224 3082 4458 5649 7274 8468
1251 3233 4626 5761 7357 8571
1466 3408 4650 5950 7521 8759
1626 3415 4745 5993 7570 8789
1627 3589 4833 6137 7693 8904



శుక్రవారం చంద్రయాన్-3 ప్రయోగాన్ని వీక్షించడానికి శ్రీహరికోటలో క్రిక్కిరిసిన జనం

# ఇస్రోకి 'మూడొచ్చింది'

## చంద్రయాన్-3 ప్రయోగంలో అంతా మూడు సంఖ్యే

**శ్రీహరికోట (తడ), జూలై 14 ప్రభాతవార్త:** శ్రీహరికోట నుంచి శుక్రవారం ఇస్రో విజయవంతంగా ప్రయోగించిన చంద్రయాన్-3 ప్రయోగంలో ఈ సారి మూడు సంఖ్యకు ఎంతో ప్రాధాన్యత ఉంది. ఈ ఉపగ్రహం పేరే చంద్రయాన్-3. ఇందులో ల్యాండర్, రోవర్‌తో పాటు ప్రొపల్షన్ మాడ్యూల్ అనే మూడు అత్యంత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిండిన పరికరాలను పంపించారు. దీనికి తోడు మన రాకెట్ పేరు కూడా ఎల్వీఎం3 అని వేరే చెప్పక్కర్లేదు. చంద్రయాన్ ప్రయోగాలు మొదలుపెట్టిన తర్వాత మూడు ప్రయోగాలకు ముగ్గురు ప్రముఖులు ఛైర్మన్లుగా వ్యవహరించారు. మొదటి ప్రయోగానికి జి.మాధవన్ నాయక్, చంద్రయాన్-2కు కె.శివన్, ప్రస్తుతం ముచ్చటగా మూడవ ప్రయోగానికి ఎస్.సోమనాథ్‌లు ఇస్రో ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. మూడు చంద్రయాన్ ప్రయోగాలు చేపట్టిన రాకెట్లు మూడు పేర్లతో రూపొందించడం మరో విశేషం. తొలి ప్రయోగం పిఎస్ఎల్వి సి-11 పేరుతో రూపొందించిన రాకెట్ ద్వారా జరిగింది. రెండవ చంద్రయాన్ జిఎస్ఎల్వి మార్క్3 పేరుతో రూపొందించిన రాకెట్ ద్వారా జరిగింది. మూడవ ప్రయోగం ఎల్వీఎం3-ఎం4 పేరుతో రాకెట్‌ను నిర్మించి శుక్రవారం గగన తలానికి గురిపెట్టి వదిలారు. ఇదిలావుంటే చంద్రయాన్-3 ప్రయోగంలో మూడు కీలక పరిశోధనలు ఉన్నాయి. అందులో ఒకటి ఉపగ్రహం ప్రస్తుతం అంతరిక్షంలోని భూకక్ష్యలో పరిభ్రమిస్తోంది. రెండవది చంద్రుని కక్ష్యలో ప్రవేశించి కొన్నిరోజుల పాటు జాబిల్లి చుట్టూ తిరగాల్సి ఉంది. మూడోది చంద్రునిపై దిగే ల్యాండర్, రోవర్‌లు చంద్రునిపై తిరుగుతూ పరిశోధనలు చేయాల్సి ఉంది. ఈవిధంగా చంద్రయాన్-3 పేరుకు తగ్గట్లే మూడు సంఖ్య ఈ సారి ప్రాధాన్యతను కలిగి ఉంది.

# ప్రధాని మోడీకి ఫ్రాన్స్ అత్యున్నత పురస్కారం

≫ నెలకొన్న దౌత్యబంధాలకు నిదర్శనంగా మోడీకి ఈపురస్కారం ప్రధానం చేసారు. మాన వహక్కులు, పత్రికా స్వేచ్ఛ, మానవతాదృక్పథం, ప్రభుత్వ పరంగాపర్యటనలు వంటివాటినిఈ పురస్కారానికి కొలమానంగా తీసుకుంటారు. శుక్రవారం మోడీ ఫ్రాన్స్ జాతీయ దినోత్సవ వేడుకల్లో విశిష్ట అతిధిగా పాల్గొన్నారు. బాసి ల్లీడబేగా పిలిచే ఈ కార్యక్రమాల్లో మోడీ విశిష్ట అతిధిగా పాల్గొన్నారు. ఫ్రాన్స్ సెనేట్ నాయకు లను కలుసుకున్నారు. ఫ్రెంచ్ ప్రధాని ఎలిజబెత్ బోర్న్‌తో భేటీ అయ్యారు. భారతీయ సంతతి నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే మాక్రాన్ ఇచ్చిన ప్రైవేటు విందులో పా ల్గొన్నారు. మాక్రాన్‌తోపాటు ఆయన భార్య బ్రిగెట్టి మాక్రాన్‌కూడా ఈ విందులో పాల్గొ న్నారు. ప్యారిస్‌అధ్యక్ష భవనం ఎలిసీ ప్యాలెస్‌లో మోడీ గౌరవార్థం ఈ విందు ఇచ్చారు.

# ఫలితాలు విడుదల

≫ మౌఖిక(ఇంటర్వ్యూ)లకు ఎంపిక చేసారు. వీరిలో 39మందిని స్పోర్ట్ కోటా ఎంపిక చేసి నట్లు తెలిపారు.అభ్యర్దులకు ఆగస్టు 2నుంచి ఇం టర్వ్యూలు నిర్వహించనున్నారు.ఈ పరీక్షా ఫలి తాలు ,ఇంటర్వ్యూలకు ఎంపికైన అభ్యర్దుల జాబి తాను ఏపీపీఎస్సీ వెబ్‌సైట్‌లో ఉంచారు.ప్రతి అభ్యర్ది పేరును ఊరును నెంబరును పూర్తి వివరాలతో పొందు పరిచారు.

# నా 'మహాశక్తి' రథసారధులు ఆడబిడ్డలే

≫ ఈ మహాశక్తి ఈ రాష్ట్రంలోని 2కోట్ల 50లక్షల మంది మహిళల జీవితాన్ని మార్చటమేకాకుండా మీకుటుంబాలను అభివృద్ధి చేసే శక్తి మీ చేతికి ఇస్తున్నానని అన్నారు. తొలిసారిగా 1986లో మన నాయకుడు ఎన్టీఆర్ ఆలోచించి బిడ్డలంతా సమానమని, మగ, ఆడపిల్లలకు సమానంగా ఆస్తిహక్కులు ఉండాలని నిర్ణయించారన్నారు. ఆపై 30 ఏళ్లకు దేశంలో అది చట్టంగా వచ్చిందన్నారు. అంతేకాకుండా పద్మావతీ మహిళా యూనివర్శిటీని పెట్టి దేశంలోనే గొప్ప ఘనత తెదేపాకే దక్కిందన్నారు. ప్రతి కి.మీకు ఒక ఎలిమెంటరీ స్కూల్ పెట్టామని, 2 కి.మీ ఒక అప్పర్ ప్రైమరీ స్కూల్, 5 కి.మీకు ఒక హైస్కూల్‌ను పెట్టింది తెదేపా ప్రభుత్వమే అన్నారు. అదేవిధంగా మండలానికి ఒక జూనియర్ కళాశాల, రెవెన్యూ డివిజన్‌కు ఒక ఇంజనీరింగ్ కళాశాల,జిల్లాకు ఒక మెడికల్ కళాశాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 8,9,10 చదువుకునే ఆడపిల్లలకు సైకిళ్ల ఇచ్చామన్నారు. ఉద్యోగాల్లో, కాలేజీల్లో 33శాతం రిజర్వేషన్లు అమలుచేశామన్నారు. మన జనాభాలో సగం మహిళే అని, వీరికి తిరుగులేదని అన్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలను కండక్టర్లుగా నియమించినట్లు గుర్తుచేశారు.. ఇప్పుడైతే ఏకంగా బస్సులను నడిపే శక్తి మహిళలకు వచ్చేసిందన్నారు. మన ఇళ్లలో గమనిస్తే కొడుకు కంటే కోడలికే ఎక్కువ జీతం వస్తోందని అన్నారు. ఒక బిడ్డకే రూ.15వేలు ఇచ్చి ఆ బిడ్డనే చదివిస్తే మరో బిడ్డ పరిస్థితి ఏంటి? అని ప్రశ్నించారు.. ఆ తల్లి ఒప్పుకుంటుందా? అందుకే మహాశక్తిలో భాగంగా ఇంట్లో ఎందరు ఆడపిల్లలుంటే అందరికీ ఆర్థికసాయం అందించబోతున్నామని తెలిపారు. ఆడవారికి సహనం, తెలివితేటలు ఎక్కువ అని చెబుతూ, పిల్లలను కని,పెంచే శక్తి మహిళలకే ఉందన్నారు. ఆడబిడ్డ పుడితే భారమనే రోజుల్లోనే రూ.5వేలు డిపాజిట్ చేశామన్నారు.. బ్యాంకుల ద్వారా సర్టిఫికెట్లు ఇచ్చామని, ఆ తర్వాత ఆ సాయం వారి చదువుకు ఉపయోగపడిందని అన్నారు. పెళ్లికి రూ.20వేలు ఆడపిల్లలకు ఇచ్చామని తెలిపారు. ప్రతిభా భారతిని మహిళా స్పీకర్‌గా పెడితే, వైఎస్ రాజశేఖరరెడ్డి 'స్పీకర్ మహోదయ' అని సంబోధించారని అన్నారు. ఇళ్ల పట్టాలు మహిళల పేరు మీదనే ఇచ్చామని గుర్తుచేశారు. ఇళ్లు కట్టించామని, రుణాలు మహిళల పేరు మీదనే ఇచ్చామన్నారు.. డ్వాక్రా ఏర్పాటుతో మహిళల ఆర్థిక స్వావలంబనకు బాటలు వేశామన్నారు. నా తల్లి వంటిల్లో పడిన ఇబ్బందులు చూశానని, దీపం పథకం తెచ్చి మహిళల జీవితాల్లో పండగలు తెచ్చామన్నారు. నేడు గ్యాస్ సిలిండర్ ధర చూసి మళ్లీ కట్టెల పొయ్యి దగ్గరకు పోయే స్థితి వచ్చిందన్నారు. అందుకే తెదేపా అధికారంలోకి రాగానే మహాశక్తి పథకం కింద మూడు గ్యాస్ సిలిండర్లు ఇవ్వాలని నిర్ణయించామని అన్నారు. తాను డ్వాక్రా సంఘాలను పెడితే చాలా మంది ఎగతాళి చేశారని, మహిళల కోసం డ్వాక్రా సంఘాలు తెచ్చామన్నారు.

రాష్ట్రంలోని 2కోట్ల 50లక్షల మంది మహిళలు ముందుకు వచ్చి అవినీతి ప్రభుత్వాన్ని తరిమికొట్టాలని, అన్ని సమస్యలకు పరిష్కారం మహాశక్తి సంకల్పం అన్నారు. మహాశక్తి దసరా బ్యాండ్లు వేసుకుని ప్రజల్లోకి వెళ్లండని, 41 రోజులు దీక్ష చేస్తామని సంకల్పం చేయాలని పిలుపునిచ్చారు. మళ్లీ దసరా రోజు భారీ సభ పెట్టుకుందామని, మహిళా శక్తి చూపించాలని అన్నారు.

**ఆడపడుచుల కోసమే మహాశక్తి పథకం: అచ్చెన్నాయుడు:** మహాశక్తి చైతన్య రథయాత్ర ప్రారంభంలో రాష్ట్ర తెదేపా అధ్యక్షుడు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, మహానాడు సాక్షిగా చంద్రబాబునాయుడు అత్యంత ప్రతిష్టాత్మకంగా భవిష్యత్ గ్యారెంటీని ప్రకటించారన్నారు. ఈ పథకాన్ని ఏపిలో ఉన్న ప్రతి ఒక్క ఇంటికీ, మహిళకు తెలియజేయాలనే ఉద్దేశ్యంతోనే నేడుమహాశక్తి చైతన్య రథయాత్రను ప్రారంభిం చుకుం టున్నామని తెలిపారు.

**మహిళా శక్తిని బయటకు తీసుకొచ్చిన ఘనత ఎన్టీఆర్, టిడిపిదే: వంగలపూడి అనిత**

మహిళా శక్తిని బయటకు తీసుకొచ్చిన ఘనత దివంగత ఎన్టీఆర్‌దే అని తెలుగు మహిళ అధ్యక్షురాలు వంగలపూడి అనిత అన్నారు.. ఆస్తిలో మహిళలకు సమానహక్కు కల్పించింది తెదేపానే అని అన్నారు. వైకాపా మహిళా నేతలు వారి తండ్రి ఆస్తిలో సమాన వాటా తీసుకుంటున్నారనంటే అది తెదేపా పెట్టిన భిక్షే అని అన్నారు.. తెదేపాకు ఎవరి సంక్షేమ పథకాలను కాపీ కొట్టాల్సిన అవసరం లేదన్నారు.. మహిళల స్వయం శక్తికి చంద్రబాబు ఎంతగానో కృషిచేశారని తెలిపారు.

## వారం - వర్జ్యం

15-7-2023 శనివారం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం

ఆషాఢ మాసం, కృష్ణ పక్షం, కార్తి పునర్వసు

త్రయోదశి రా.08-08; మృగశిర రా.12-45

శేష వర్జ్యం ఉ.07-09

రా.కా.ఉ.9-00-10.30 వ

యమగండం మ.1-30 ల 3-00 వ

దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

## వార్తాఫలం

**మేషం:** క్రయ-విక్రయాలు సామాన్యం. దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు.

**వృషభం:** గృహ సౌఖ్యం. అనుకున్న పనులు పూర్తి అవుతాయి.

**మిథునం:** ప్రతికూలతలుంటాయి. సామాన్య ధన లాభం.

**కర్కాటకం:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఆకస్మిక ధన యోగం.

**సింహం:** శుభ వార్తలు వింటారు. అనుకున్న పనులు సకాలంలో పూర్తి.

**కన్య:** భాగస్వామ్య వ్యాపారులకు సమస్యలుంటాయి. చర్చలు వాయిదా.

**తుల:** తీర్థ యాత్రలు చేస్తారు. ధన వృద్ధి. ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**వృశ్చికం:** సమస్యలు పరిష్కారమవుతాయి. చిన్ననాటి మిత్రులను కలుసుకుంటారు.

**ధనుస్సు:** సామాన్య ధన లాభం. వ్యతిరేకతలున్నా ముఖ్యమైన పనులు పూర్తి.

**మకరం:** కీర్తి ప్రతిష్టలు లభిస్తాయి. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

**కుంభం:** క్రయ-విక్రయాలు బాగుంటాయి. విద్యార్థులకు పరీక్షల్లో విజయం.

**మీనం:** ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

**- పాలకుర్తి సంతోష శర్మ,** విజయపురి కాలనీ, హైదరాబాద్

# రాకెట్ ప్రయోగాల రాచబాట..శ్రీహరికోట

## ఒకప్పుడు పౌరాణిక, చారిత్రక ప్రాధాన్యం, నేడు గ్రహాల పరిశోధన కేంద్రం



చంద్రయాన్-3 ప్రయోగ సమయాన సెల్ఫీలు తీసుకుంటున్న జిజ్ఞాసికులు



రాకెట్‌లో ఘన ఇంధన స్ట్రాపాన్ మోటార్లు అందుకున్న దృశ్యం



సూళ్లూరుపేట-శ్రీహరికోట మార్గంలో బారులుతీరిన వాహనాలు

**శ్రీహరికోట (తడ), జులై 14 ప్రభాతవార్త**

**గ్రహాంతరాలను అధిగమించి**
**ఘనతారల పథముల నుంచి**
**గగనాంతర రోదసీలో గంధర్వగోళ గతులు దాటి**
**చంద్రలోకమైనా.. దేవేంద్ర లోకమైనా..**

అంటూ చంద్రయాన్-3 ఉపగ్రహం చంద్రగోళంపైకి చకచకా చేరుకునే రోజులు వచ్చేశాయి. ఇందుకు ఎందరో మహానుభావులు కృషి చేశారు. అయితే ఎన్ని పరిశోధనలు జరిగినా ప్రపంచంలోనూ, దేశంలోనూ ఎంత శిక్షణ పొందినా చివరకు మన శాస్త్రవేత్తలు శ్రీహరికోట నుంచి మాత్రమే ఈ గ్రహ పరిశోధనలకు రాకెట్లు ప్రయోగిస్తున్నారు. ఒకప్పుడు పురాణ ప్రసిద్ధి చెందినా, చారిత్రక ప్రాధాన్యత కలిగినా ఆ తర్వాత పెద్దపెద్ద దోమలకు, బోదకాలు వ్యాధులు సోకిన గ్రామీణులకు, ప్రపంచ జ్ఞానం తెలియని గిరిజనులకు నిలయమై ఉన్న శ్రీహరికోట నేడు అంతర్జాతీయ ప్రముఖులు,ఇంకా చెప్పాలంటే దేశ రాష్ట్రపతులు, ప్రధానమంత్రులు తిరుగాడే నేలగా దినదినాభివృద్ధిచెందింది.

ఆరు దశాబ్దాల క్రితం విక్రమ్ సారా బాయ్ అనే ఒక మహానుభావుడు ఈ శ్రీహరికోటను కనిపెట్టి ఇక్కడ రాకెట్ ప్రయోగ కేంద్రం ఏర్పాటు చేయాలని కేంద్రప్రభుత్వానికి సిఫార్సు చేశారు. ఆయన పేరుతో ప్రస్తుతం తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పట్టణానికి శ్రీహరికోట రాకెట్ ప్రయోగ కేంద్రానికి మధ్యనున్న రహదారికి విక్రమ్ సారా బాయ్ పేరే పెట్టారు. శుక్రవారం చంద్రయాన్-3 ప్రయోగ సమయాన తెల్లవారుజాము నుంచే కాశ్మీర్ నుంచి కన్యా కుమారి దాకా ఈ మార్గంలో వీక్షకులు పోటెత్తారు. దీనికి ఇంత ప్రాధాన్యత పెరిగింది. ప్రస్తుతం శ్రీహరికోట ఒక విజ్ఞాన కేంద్రమే కాకుండా వినోదకేంద్రంగా, విహార కేంద్రంగా అభివృద్ధి చెందింది. ప్రత్యక్షంగా, పరోక్షంగా 20 వేల మందికి పైగా ఇక్కడ ఉపాధి పొందుతున్నారు.ఈ కారణంగా సమీపంలోని సూళ్లూరుపేటతో సహా పలు పట్టణాలు బాగా అభివృద్ధి చెందాయి.

**గ్రహ పరిశోధనలకు...**

2002 సెప్టెంబర్ 5న భారత అంతరిక్ష పరిశోధన సంస్థ మాజీ ఛైర్మన్ ప్రొఫెసర్ సతీష్‌ధవన్ జ్ఞాపకార్థం శ్రీహరికోటకు సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రం (షార్)గా నామకరణం చేశారు. అప్పటి నుంచి ప్రపంచ ప్రముఖ అంతరిక్ష ప్రయోగ కేంద్రాల్లో ఒకటిగా దినదినాభివృద్ధి చెందింది. ఇప్పటికే మూడుసార్లు చంద్ర గ్రహంపై పరిశోధనలు చేశారు. మంగళయాన్ ప్రయోగం కూడా విజయవంతంగా జరిపారు. త్వరలోనే సూర్య, శుక్రగ్రహాలపై పరిశోధనలు చేపట్టనున్నారు. అనేక అంతరిక్ష ప్రయోగాలకు ఉపకరించే వాతావరణం, ప్రాంతం ఇక్కడ ఉంది. తూర్పున బంగాళాఖాతం, పశ్చిమాన పులికాట్ సరస్సు ఉండటంతో రాకెట్ ప్రయోగ సమయాలలో ఏమైనా అవాంతరాలు జరిగినప్పటికీ జనావాసాల మీద అవి పడకుండా రక్షణ కవచంగా ఉపయోగపడుతున్నాయి. తూర్పు వైపు ప్రయోగించబడే ప్రయోగాలకు ఉపకరించే అనుకూల భూభ్రమణ దిశ, భూమధ్య రేఖకు సమీపంలో ఉండటం దీనికి మరింతసానుకూల అంశం. చెన్నై-కోల్‌కతా జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న సూళ్లూరుపేట పట్టణం నుంచి తూర్పుదిశగా పులికాట్ సరస్సులో కేవలం శ్రీహరికోట కోసం 20కిలోమీటర్ల రహదారి వేశారు. సుమారు 43, 360 చదరపుఎకరాలలో అంటే 175 చదరపు కిలోమీటర్లు విస్తరించి ఉన్న శ్రీహరికోట 50 కిలోమీటర్ల తీరప్రాంతాన్ని కలిగిఉంది. ఇక్కడ రాకెట్ ప్రయోగ కేంద్రం ఏర్పడిన తర్వాత అతిపెద్ద ఘన ఇంధన బూస్టర్ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఘన ఇంధన ఉత్పత్తి ఎప్పటికప్పుడు పెంచుకుంటూ పోతున్నారు. ఇప్పటికే ఇక్కడ మొదటి, రెండవ ప్రయోగవేదికలు ఉన్నాయి. ప్రారంభంలో రోహిణి అనే చిన్న రాకెట్లను విడిచిపెట్టే ప్రాంతం, అనంతరం ఎస్ఎల్‌వి, ఎఎస్ఎల్‌వి, పిఎస్ఎల్‌వి, జిఎస్ఎల్‌వి, జిఎస్ఎల్‌వి మార్క్3, ఎల్వీఎం3, ఎస్ఎస్ఎల్‌వి వంటి విభిన్న రాకెట్లను ఈ రెండు ప్రయోగ వేదికల నుంచి అంతరిక్షంలోకి అలవోకగా పంపిస్తున్నారు. స్వదేశీ, విదేశీ ఉపగ్రహాలను సైతం ప్రయోగించి శ్రీహరికోట దేశానికి వాణిజ్య లాభాలను కూడా అందిస్తోంది.

## రేపు 'డయల్ యువర్ ఇఒ'



**తిరుమల,జులై 14ప్రభాతవార్తప్రతినిధి:** దేశవిదేశాల నుండి తిరుమలకు వచ్చిన భక్తులు ఇక్కడ సౌకర్యాలు, సమస్యలపై సూచనలు,సలహాలతోబాటు ఫిర్యాదు చేయడానికి వీలుగా ప్రతినెలానిర్వహించే 'డయల్ యువర్ ఇఒ' కార్యక్రమం (రేపు) ఆదివారం ఉదయం జరుగుతుంది. ఉదయం 9గంటల నుండి 10గంటల వరకు తిరుమల అన్నమయ్యభవనంలో ఏర్పాటు చేసిన 0877-2263261 నంబర్‌కు భక్తులు ఫోన్‌చేసి నేరుగా ఇఒ ఏవి ధర్మారెడ్డికి తమ సమస్యలు తెలియజేయవచ్చు.

## అన్నప్రసాదానికి దాతలు ముందుకు రావాలని టిటిడి పిలుపు



**తిరుమల,జులై 14ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనార్థమ్ విచ్చేస్తున్న భక్తులకు నిరంతరాయంగా అక్షయపాత్రలా రుచిగా శుచిగా ఉచిత అన్నప్రసాదం వడ్డిస్తున్నారు. ఇదే తరహాలో తిరుమల తిరుపతి దేవస్థానం అనుబంధంగా ఉన్న తిరుపతిలోని అన్ని ఆలయాల్లో కూడా భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేసేందుకు కార్యాచరణ రూపొందించారు. ఇప్పటికే తిరుచానూరులోని పద్మావతి అమ్మవారి ఆలయానికి విచ్చేస్తున్న భక్తులకు ఉదయం 11గంటల నుంచి సాయంత్రం 4.30గంటల వరకు రుచికరమైన అన్నప్రసాదాలను భక్తులకు వడ్డిస్తున్నారు. ఇక్కడ భక్తుల సంఖ్య పెరగడం, టిటిడి నిధులు కేటాయించడంతో తిరుచానూరులోకూడా ఇకపై సాయంత్రం6.30గంటల నుంచి రాత్రి 9.30గంటల వరకు భక్తులకు నిరంతరాయంగా అన్నప్రసాదాలు వడ్డించే దిశగా నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారు. రోజువారీగా తిరుచానూరులో 6వేలమంది భక్తులు ఉచిత అన్నప్రసాదాన్ని స్వీకరిస్తున్నట్లు టిటిడి వర్గాల సమాచారం. రాత్రిపూట కూడా భక్తుల సౌకర్యార్థం ఈ ఏర్పాట్లు చేయడంతో పలువురు అమ్మవారి దర్శనార్థం వచ్చే భక్తులు ప్రైవేట్ హోటళ్ళపై ఆశ్రయించాల్సిన అవసరం ఉండదు. ఇక తిరుపతి పరిసరాల్లోని శ్రీనివాసమంగాపురం కల్యాణవేంకటేశ్వరస్వామి ఆలయం,అప్పలాయగుంట ఆలయం,ఒంటిమిట్టలోని కోదండరామస్వామి ఆలయం, నాగలాపురం ఆలయాల్లో కూడా భక్తులకు అన్నప్రసాదాలు అందించే దిశగా టిటిడి ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.దాతలు కూడాఇందుకు తమవంతు సహకారం అందించాలని కోరుతున్నారు.ఇప్పటికే తిరుమలలోని మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం భవనంలో నిత్యం నిరంతరాయంగా 1.30లక్షలమంది భక్తులకు అన్నప్రసాదాలను వడ్డిస్తున్న విషయం విదితమే.



## నాలుగేళ్లలో ఎన్నో పాఠాలు ఇబ్బంది లేకుండా ఎగిరిన రాకెట్

**శ్రీహరికోట (తడ), జులై 14 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) అమ్ములపొదిలో ఎంతో బలశాలిగా పేరుపొందిన బాహుబలి రాకెట్ ఈ సారి ఎటువంటి ఇబ్బంది లేకుండా గగనతలంలోకి ఘనంగా దూసుకెళ్లింది. సరిగ్గా నాలుగేళ్ల క్రితం 2019 జులై 14న అర్ధరాత్రి జిఎస్ఎల్వి మార్క్3 రాకెట్ ద్వారా చంద్రయాన్2 ఉపగ్రహాన్ని ప్రయోగించ తలపెట్టారు. అప్పుడు శాస్త్రవేత్తలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ రాకెట్ ప్రయోగం ఆఖరు క్షణంలో నిలిచి పోయింది. జిఎస్ఎల్వి రాకెట్లలో ఉపయోగించే క్రయోజనిక్ దశ మళ్లీ ఒడిదుడుకులకు గురైనట్లు భావించారు. అయితే గ్యాస్ లీక్ వల్లే ప్రయోగం ఆగిందని కూడా అన్నారు. అసలేం జరిగిందో తెలుసుకోవడానికి నిపుణుల కమిటీ వేశారు. మళ్లీ రాకెట్‌ను సరిచేసి జులై 22న చంద్రయాన్-2ను ప్రయోగించారు. అప్పట్లో ఆ ప్రయోగం విజయవంతమైంది. భూకక్ష్యను దాటి చంద్ర కక్ష్యను చేరుకుంది. ఆర్బిటర్ పనిచేసినప్పటికీ చంద్రునిపై సాఫ్ట్ ల్యాండింగ్ జరగలేదు. ఆ రోజున ఇస్రో వర్గాలు పూర్తి నిరాశ చెందినప్పటికీ దేశ ప్రధానితో పాటు కోట్లాది ప్రజానీకం వారికి అండగా నిలిచారు. అప్పట్లో 98 శాతం ఆ ప్రయోగం విజయవంతమైనట్లు పెద్దలు ప్రకటించారు.

## చంద్రయాన్-3 ప్రయోగం పట్ల ఇస్రో బృందానికి సీఎం జగన్ అభినందనలు

విజయవాడ,జులై14,ప్రభాతవార్తప్రతినిధి:భారత్ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ చంద్రయాన్-3 ప్రయోగం పట్ల ఇస్రో బృందానికి సీఎం జగన్ అభినందనలు తెలిపారు. శ్రీహరి కోట కేంద్రం నుంచి శుక్రవారం చంద్రయాన్3ని ప్రయోగించారు. చంద్రుని మీద అడుగుపెట్టే దిశలో మిషన్ 2019 సంవత్సరం చంద్రయాన్2 తదుపరి మిషన్‌గా బారతదేశం ఈ మూడవ మిషన్‌లో శాస్త్రవేత్తలు చంద్రునిపై ఉపరితలంపై ల్యాండర్ 'సాఫ్ట్ ల్యాండింగ్' లక్ష్యంగా పెట్టుకున్నారన్నారు.ఇది విజయవంతం కావాలన్నారు. ఇస్రో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చంద్రయాన్ ప్రాజెక్టు ఎల్వీఎం3ఎం4 రాకెట్‌తో అంతరిక్షంలోకి ఇ వెళ్ళడం సంతోషంగా ఉందన్నారు.ఈ మిషన్ విజయవంతమైతే అటువంటి ఘనత సాధించిన అమెరికా, చైనా, మాజీ సోవియట్ యూనియన్ వంటి దేశాల క్లబ్‌లో :భారతదేశం చేరుతుందన్నారు.ఈ లక్ష్యం నేరవేరాలన్నారు.ఈదిశలో ఇస్రో శాస్త్రవేత్తలు పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటారన్నారు.ఇది భారతదేశానికే కాకుండా ఏపీకి కుడా పూర్తి గర్వకారణమన్నారు.

### కియా ఇండియాకు సీఎం జగన్ అభినందన

కియా ఇండియా గత నాలుగేళ్ళలో 10లక్షల కార్లను ఉత్పత్తి చేయడంపై సీఎం జగన్ అభినందనలు తెలిపారు.స్వల్ప కాలంలోనే మిలియన్ కార్లను ఉత్పత్తి చేయడం ద్వారా కియా ఇండియా చరిత్ర సృష్టించిందన్నారు.ఇందుకు కియా ఇండియాకు హృదయ పూర్వక అభినందలంటూ ఆయన ట్విట్ చేసారు.ఏపీ ఆటో మొబైల్‌రంగం పెట్టుబడులకు అనుకూలమైన గమ్యస్థానమని ఈ మైలురాయి చాటి చెప్పిందని పేర్కొన్నార, ఈ రికార్డు ద్వారా పెట్టుబడులకు తగినట్లు ఆయా పరిశ్రమలకు పుష్కల వనరులన్న రాష్ట్రమని మరోసారి రుజువైందన్నారు.భవిష్యత్తులో కియా ఇండియా మరిన్ని విజయాలు సాధించాలని సీఎం జగన్ ఆకాంక్షించారు.

## ప్రభుత్వ ప్రాధాన్యతా భవనాలు నెలాఖరుకు పూర్తి కావాలి

### నిధులు పుష్కలంగా ఉన్నాయి... పనులు వేగవంతం చేయండి: జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి బొత్స సత్యనారాయణ




శుక్రవారం ఆమదాలవలస నియోజకవర్గంపై సమీక్షిస్తున్న ఇన్‌ఛార్జి మంత్రి బొత్స సత్యనారాయణ

**శ్రీకాకుళం, జులై 14 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల వద్దకు చేర్చడంలో అధికారులు క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారని మంత్రి అన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యతా భవనాలు నెలాఖరు నాటికి పూర్తి కావాలని సూచించారు. నిధులు పుష్కలంగా ఉన్నాయని, పనులు వేగవంతంగా చేసి నిర్దేశించిన సమయానికి భవనాలు అప్పగించాలని గుత్తేదారులను మంత్రి ఆదేశించారు. శుక్రవారం శ్రీకాకుళం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఆమదాలవలస నియోజకవర్గ సమీక్ష సమావేశానికి ఇన్‌చార్జ్ మంత్రి బొత్స సత్యన్నారాయణ అధ్యక్షత వహించారు. వివిధ శాఖల్లో జరుగుతున్న అభివృద్ధి పనులపై సం బంధిత అధికారులతో విద్యాశాఖ మంత్రి బొత్స సత్యన్నారాయణ సమీక్షిం చారు. గ్రామీణ ప్రాంతాల్లో గతంలో ఎన్నడూ లేని విధంగా కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి కార్యక్రమాలకు కోట్లాది రూపాయలు నిధులు కేటాయిం చామని మంత్రి బొత్స సత్యన్నారాయణ అన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం, ఇతర గ్రాంటుల కింద మంజూరైన పనులు ఇంజనీరింగ్ అధికారులు సకాలంలో పూర్తి చేసి అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు. శాసనస భాపతి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గం అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలవాలని ఆ దిశగా అందరూ అడుగులు వేసి ముందుకు వెళ్లాలని సూచిం చారు. పంచాయతీరాజ్‌శాఖ ద్వారా చేపడుతున్న పనులు పురోగతిపై మంత్రి సమీక్షించారు. అనంతరం గృహ, విద్యుత్, విద్య, వైద్యం, వ్యవసా య రంగాలు, ఇతర శాఖల్లో జరు గుతున్న అభివృద్ధి పనులను అధి కారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆదే శాలతో వారానికి ఒక నియోజకవర్గం చొప్పున సమీక్ష సమావేశం నిర్వహి స్తామని మంత్రి అన్నారు. ప్రతి శుక్రవారం విధిగా ఈ సమీక్ష ఉంటుందని అన్నారు. సమస్యలు ఏమైనా ఉంటే స్పీకర్, జిల్లా కలెక్టర్‌కి తెలియజేస్తే పరిష్కరించడం జరుగుతుందన్నారు. అలాగే గడప గడపకి మన ప్రభుత్వం పనులపై సమీక్షించారు. ఎన్‌ఆర్‌జిఎస్ ద్వారా చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వంలో ఆగిన పనులకు సంబంధించిన ఫైనాన్స నివేదికలు అందజేయాలన్నారు. అనంతరం విద్యుత్‌శాఖకు సం బంధించిన చేపట్టిన పనులపై సమీక్షించారు. పెండింగ్‌లో ఉన్నపనులు వేగ వంతం చేయాలని జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి సూచించగా ఎస్‌ఈ రానున్న నాలు గైదురోజుల్లో పనులు పూర్తిచేయడం జరుగుతుందన్నారు.

శాసనసభాపతి తమ్మినేని సీతారాం మాట్లాడుతూ రాష్ట్రంలో ఒక ఆదర్శవంతమైన నియోజకవర్గంగా ఆమదాలవలసను తయారు చేయుటకు అన్ని రకాల సన్నాహాలు చేస్తున్నామని అన్నారు. అధికారులు పూర్తి స్థాయిలో సహకరిస్తే ప్రభుత్వం చేపడుతున్న ఫలాలు ప్రజలకు అందుతాయని అన్నారు. గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాలు, ఆరోగ్య కేంద్రాలు, సచివాలయ భవనాలు, అంగన్వాడీ కేంద్రాలు పెద్దఎత్తున నిర్మిస్తున్నామని స్పీకర్ అన్నారు. శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ ప్రజాప్రతినిధులకు, అధికారులకు స్వాగతం పలికారు. జిల్లాలో నియోజకవర్గ పరిధిలోని సమీక్షలకు శ్రీకారం చుట్టామన్నారు. ఈ సమావేశానికి ఇన్‌చార్జ్ జిల్లా రెవెన్యూ అధికారి మురళీకృష్ణ, శ్రీకాకు ళం రెవెన్యూ డివిజనల్ అధికారి బి.శాంతి, జిల్లా పరిషత్ సీఈఓ వెంకట్రామన్, జిల్లా పంచాయతీ అధికారి రవికుమార్, డిఆర్‌డిఎ పీడీ విద్యాసాగర్, సిపిఓ లక్ష్మిప్రసన్న, ఆమదాలవలస నియోజకవర్గంలో వివిధ శాఖల మండల అధికారులు, జెడ్పీటీసీ తదితరులు పాల్గొన్నారు.



## 17న శ్రీవారి ఆలయంలో 'ఆణివార ఆస్థానం'

### సాయంత్రం పుష్పపల్లకి, ఆర్జితసేవలు రద్దు

**తిరుమల,జులై 14ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి పూర్వం వార్షిక లెక్కలు నివేదించే 'సాలకట్ల ఆణివార ఆస్థానం' ఆనవాయితీగా ఆషాడమాసం దక్షిణాయనం పుణ్యకాలంలో తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు నిర్వహిస్తారు. ఈ ప్రాధాన్యత ఘట్టం 17వతేదీ సోమవారం గోవిందుని ఆలయంలో బంగారువాకిలిలో జరిపిస్తారు. ఆణివార ఆస్థానంకు తిరుమల ఆలయంలో ఎంతో ప్రాశస్త్యం ఉంది. ఆరోజు ఉదయం సుప్రభాతసేవతో మేల్కొలిపే అర్చకులు ఉదయం మొదటి గంటి తరువాత విశ్వక్సేనులవారిని, ఉత్సవమూర్తులను బంగారువాకిలిలో కొలువుదీర్చుతారు. అక్కడ జీయర్లు, ఆలయ అర్చకులు, వేదపండితులు, టిటిడి అధికారులు స్వామివారికి వేదోక్తంగా ఆస్థానం నిర్వహిస్తారు. ఆనందనిలయంలో కొలువైన శ్రీవేంకటేశ్వరస్వామి మూలవిరాట్టుకు,ఉత్సవమూర్తులకు నూతన పట్టువస్త్రాలు ధరింపజేస్తారు. అనంతరం బియ్యం భిక్షగా స్వీకరించి స్వామివారికి నివేదిస్తారు.జీయరుస్వాములకు, టిటిడిఇఒకు లచ్చన అనే తాళపు గుత్తిని తగిలిస్తారు.రూపాయి దక్షిణ స్వీకరణతో ఆణివార ఆస్థానం ముగుస్తుంది. ఈ పర్వదినం సందర్భంగా ఆరోజుసాయంత్రం శ్రీదేవిభూదేవిసమేతుడై మలయప్పస్వామి సుగంధసువాసనలు వెదజల్లేపుష్పాలతో రూపొందించిన పుష్పపల్లకినెక్కి ఆలయ మాఢవీధుల్లో ఊరేగుతూభక్తులను కటాక్షిస్తారు.సోమవారం ఆలయంలో జరిగేకల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకారసేవలు రద్దుచేశారు.

## పవన్‌కు మల్టిపుల్ పర్సనాలిటీ డిజార్డర్ సమస్య : మంత్రి అంబటి



**విజయవాడ,జులై14,ప్రభాతవార్తప్రతినిధి:** జనసేన అధినేత పవన్ కల్యాణ్ బహుళ మానసిక సమస్యలతో ఇబ్బందిపడుతున్నారని ఏపీ జలవనరులశాఖా మంత్రి అంబటి రాంబాబు వ్యాఖ్యానించారు. పవన్‌కు మల్టిపుల్ పర్సనాలిటీ డిజార్డర్ సమస్య ఉందన్నారు.ఆయన ఏమీ మాట్లాడతారో ఆయనకే తెలియని చిత్ర,విచిత్ర స్వభావాలు కలిగిన వ్యక్తి అన్నారు.ఆయన ఏపీ సీఎం జగన్‌పైన, గ్రామవలంటీరు వ్యవస్థను ఆయన ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారన్నారు.శుక్రవారం ఆయన వైకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అంబటి పవన్ కల్యాణ్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుని పడ్డారు.పీఆర్పీలో ఉన్నప్పుడై వైఎస్సార్‌ను పంచలు ఊడదీసి కొడతానన్నారు.తెలంగాణాలో వెర్రిగా ప్రవర్తించానా న్నరు.అప్పుడే పవన్ రాజకీయాలకు పనికిరాడని ప్రజలు అనుకున్నారన్నారు.మాటపై నిలబడని మానసిక రోగి పవన్ అన్నాడు,పవన్ వ్యక్తిత్వంలో విభిన్న కోణాలు కన్పిస్తున్నాయన్నారు.అసభ్యపదజాలం వాటిన నువ్వు సంస్కారం గురించి మాట్లాడటమేమీటి పవన్ అంటూ వ్యాఖ్యానించారు.సంస్కారం గురించి పవన్ మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. కాపులను రెచ్చగొట్టే కార్యక్రమం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారన్నారు.మిస్టర్ గాలి కల్యాణ్ వలంటీర్లపై నీ అభ్యంతరం ఏంటన్నారు. పవన్ కల్యాణ్ యాత్రలు చేయడం అలవాటు అన్నారు. వారాహి అనే అమ్మవారిని వాహనంగా పెట్టుకోవడం సరికాదన్నారు.పవన్ ది వారాహి యాత్ర కాదన్నారు.వారాహి యాత్ర చేస్తున్నాడని గుర్తు పెట్టుకోవాలన్నారు.పవన్ కల్యాణ్ గతంలో కామన్ ప్రొటెక్షన్ ఫోర్స్ పెట్టారకు.ఇప్పుడు దుష్ట చతు ష్టయం ప్రొటెక్షన్ .పోర్సు పెట్టారు. చెప్పు తీసు కుని కొడతా అని బూతులు మాట్లాడిన పవన్ కల్యాణ్ సంస్కారం గురించి మాట్లాడతారా? అన్నారు. పవన్ కల్యాణ్ ఎన్ని కుట్రలు చేసినా జగన్మోహనరెడ్డికి అడుగుదూరంలోకి కూడా రాలే రన్నారు.ఆయన జీవితంలో ఎంఎల్ఏ గెలవలేరన్నారు.

## స్వర్ణం గెలిచిన జ్యోతి యర్రాజీకి సిఎం జగన్ అభినందన






**విజయవాడ,జులై14,ప్రభాతవార్తప్రతినిధి:** ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ స్వర్ణం గెలిచిన జ్యోతి యర్రాజీకి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అభినందనలు తెలిపారు.థాయిలాండ్ వేదికగా జరిగిన 25వ ఆసియా అథ్లెటిక్స్ చాంఫియన్ షిప్‌లో జ్యోతి 100 మీటర్లు హర్డిల్స్ స్వర్ణం సాధించింది.ఆమె విజయం పట్ల సీఎం జగన్ ట్వీటరు వేదికగా స్పందిస్తూ వైజాగ్‌కు చెందిన జ్యోతి యర్రాజీకి శుభాకాంక్షలు తెలిపారు.25వ ఆసియా అథ్లెటిక్స్ చాంఫియన్‌షిప్‌లో స్వర్ణం సాధించి ఎవరికి సాధ్యంగాని రికార్డును అందుకున్నావు.మీ ప్రదర్శరతో అందరిని గర్వపడేలా చేసారు. కంగ్రాట్స్ జ్యోతి యర్రాజీ అంటూ ట్వీట్ చేసారు.థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్‌లో జరుగుతున్న ఈ మెగా ఈవెంట్‌లో జ్యోతి 100మీటర్లు హర్డిల్స్ ఫైనల్ రేసును 13.09 సెకనుల్లో ముగించి చాంఫియన్‌గా నిలిచింది.తదా ్వరా 50 ఏళ్ళ ఈ పోటీల చరిత్రల 100 మీటర్లు హర్డిల్స్‌లో బంగారు పతకం గెలిచిన తొలి భారతీయ అథ్లెట్‌గా జ్యోతి గుర్తింపు పొందింది. విశాఖ జిల్లాకు చెందిన జ్యోతి ఈ ప్రదర్శనతో వచ్చే నెలలో బుడాపెస్ట్‌లో జరిగే ప్రపంచ చాంఫియన్‌షిప్ పోటీలకు కుడా అర్హత సాధించింది. భువనేశ్వర్‌లోని రిలయన్స్ అథ్లెటిక్స్ హై పెర్ఫార్మెన్స్ సెంటర్‌లో ఇంగ్లండ్‌కు చెందిన కోచ్ జేమ్ హీలియర్ వద్ద జ్యోతి శిక్షణ తీసుకుంటుంది. గత రెండేళ్ళుగా జ్యోతి జాతీయ, అంతర్జాతీయ మీట్‌లక్ష నిలకడగా పతకాలు సాధిస్తోంది.ఆమెను ఏపీ సీఎం జగన్ అభినందించారు.

## మహిళలను అగౌరవపర్చే వారెవరైనా ఉపేక్షించం: వాసిరెడ్డి పద్మ



**విజయవాడ,జులై14,ప్రభాతవార్తప్రతినిధి:** మహిళలను సామాజిక మాధ్య మాల్లో అగౌరవపర్చే వారు ఎవ్వరైనా సరే సహించేది లేదని వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఏపీ విమెన్స్ కమీషన్ చైర్మన్ వాసిరెడ్డి పద్మ హెచ్చరించారు.రాష్ట్రంలో ప్రతి శుక్రవారం మహిళా కమీషన్ స్త్రీల ఆత్మగౌరవ దినోత్సవాన్ని నిర్వ హిస్తున్నామన్నారు. సచివాల య మహిళా ఉద్యోగుల సూచనలను మహిళా కమిషన్ తీసుకుందన్నారు.మహిళల ఆత్మ గౌరవ దినోత్సవానికి మద్దతుగా సెక్రెటరియేట్‌లోని మహిళా అధికారులు, ఉద్యోగిణీలు సంతకాలు చేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల ఆత్మగౌరవానికి భంగం కలిగించే వ్యక్తుల విషయంలో మహిళా కమిషన్ తీవ్రంగా తీసుకుంటుందన్నారు. మహిళలను కించపర్చే విధంగా సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెడుతున్నారన్నారు. మహిళలను గౌరవించలేని సమాజం అభివృద్ది సాదించలేదన్నారు.మహిళా సాధికారతకు ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందన్నారు. ప్రతి పథకాన్ని మహిళల పేరు మీదనే అమలు చేస్తు న్నారన్నారు. మహిళల రక్షణకు ప్రభుత్వ దిశ యాప్ తీసుకుని వచ్చిందన్నారు.పవన్ కల్యాణ్‌కు మహిళా కమీషన్ అంటే లెక్కలేని పరిస్థితిలో ఉన్నా రన్నారు. ఆయనకు నోటీసు జారీ చేసామన్నారు. స్పందిం చకుంటే తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇక మహిళలను కించపరిచే నైజమున్న పవన్ తగిన మూ ల్యం చెల్లించుకుంటార్నారు.తమపైన పవన్ కల్యాణ్ అనుచరులు జనసేన కార్యకర్తలు ట్రోల్ చేస్తున్నారన్నారు.మరి మీరు పార్టీని రద్దు చేస్తారా? అన్నారు.



## రోడ్డుప్రమాద క్షతగాత్రురాలికి చంద్రబాబు పరామర్శ

### కాన్వాయ్‌లోని వాహనం ద్వారా ఆమెను ఇంటివద్ద దిగబెట్టిరావాలని సిబ్బందికి ఆదేశం

**అమరావతి, జులై 14, ప్రభాతవార్త ప్రతినిధి:** ద్విచక్రవాహనంపై వెళ్తున్న ఇద్దరు మహిళలు హఠాత్తుగా రోడ్డుపై పడిపోయారు. అటుగా ప్రయాణిస్తున్న టిడిపిఅధ్యక్షుడు చంద్రబాబు గమనించి వారిని పరామర్శించారు. వివరాలిలా ఉన్నాయి. శుక్రవారం సాయంత్రం ప్రకాశంబ్యారేజ్ వైపు ద్విచక్రవాహనంపై వెళ్తున్న ఇద్దరు మహిళలు సీతానగరంలో వాహనం అదుపుతప్పి రోడ్డుపై పడిపోయారు. అదే సమయంలో ఆ మార్గంలో వెళ్తున్న చంద్రబాబు గమనించి తన కాన్వాయ్ నుంచి దిగి ఇద్దరు మహిళలను పరామర్శించారు. వీరికి కాన్వాయ్‌లోని మెడికల్ ఆఫీసర్ ద్వారా ప్రాథమిక చికిత్స అందించారు. స్వల్పంగా గాయపడిన మహిళకు తాడేపల్లి హెల్త్ సెంటర్‌లో వైద్యంచేయించి,తన కాన్వాయ్‌లోని వాహనంద్వారా గాయపడిన మహిళలను ఆమె ఇంటివద్ద దిగిబెట్టి రావాలని చంద్రబాబు తన సిబ్బందిని ఆదేశించారు.

## విజయవాడలో 28 నుంచి 30 వరకు సీ ఫుడ్ ఫెస్టివల్: మత్స్యశాఖ కమిషనర్ కన్నబాబు



**విజయవాడ,జులై14,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలో ఈ నెల28 నుంచి 30 వరకు మూడు రోజుల పాటు సీ ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించనున్నామని ఏపీ మత్స్యశాఖ కమీషనర్ కన్నబాబు తెలిపారు.శుక్రవారం మీడియాకు విడుదల చేసిన సమాచారంలో ఆయన ఏపీ ఆక్వాహబ్ అన్నారు. రాష్ట్రంలో ఏటా సగటు ఒక వ్యక్తి 8 కేజీల ఫిష్ వినియోగిస్తున్నారని తెలిపారు. ఏపీలో చేపల ఉత్పత్తి ఎక్కు వగా ఉందన్నారు. అయితే వినియోగం అనుకున్న స్థాయిలో లేదన్నారు.ఆక్వా ఉత్పత్తుల వినియోగం పెంచాలనే లక్ష్యంతో సీ ఫుడ్ పెస్టివల్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఫిష్ ఆంధ్రా అనే బ్రాండ్‌ను మరింతగా ప్రమోట్ చేయాల్సిన అవసరం ఉందన్నారు.న్యూట్రిషన్ విలువలు ఎక్కువగా ఉండే ఆహారమన్నారు.అయితే అందుబాటు తక్కువగా ఉంటోందన్నారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, వినియోగదారుల్లో మరింత అవగాహన పెంచడమే ఈ ఫెస్టివల్ ఉద్దేశమన్నారు.భూమి ఆర్గానిక్స్ సంస్థ ఈ ఫుడ్ ఫెస్టివల్‌కు సహకారం అందిస్తోందన్నారు.20వేల మంది వస్తారని అంచనా వేస్తున్నామన్నారు.ఆక్వారైతులు. సీ ఫుడ్ ప్రమోటర్స్, ప్రాసెసింగ్ ఫర్మన్స్. వినియోగదారులు వస్తారన్నారు.అన్‌లిమిటెడ్ సీ ఫుడ్ బఫే రూ.699కు ఏర్పాటు చేస్తున్నామన్నారు. సీ ఫుడ్ వంటకాల పోటీలు,ఆహార నిపుణులతో సెమినార్స్., 2కే రన్ వంటి విభిన్న కార్యక్రమాలు మూడు రోజులుంటాయన్నారు. ప్రస్తుతం ఈ ఫెస్టివల్ విజయవాడ కేంద్రంగా ప్రస్తుతం నిర్వహిస్తున్నామన్నారు. ఇతర రాష్ట్రాల్లోను నిర్వహిస్తామన్నారు. వైజాగ్ వంటి ఇతర పట్టణాలు, ఇతర రాష్ట్రాల్లోను నిర్వహిస్తామన్నారు.

మూర్ఖుని హృదయం అతని నోట్లో ఉంటుంది. వివేకి నోరు అతని హృదయంలో ఉంటుంది.

-బెంజమిన్ ఫ్రాంక్లిన్

# కాగితాల్లోనే గ్రామస్వరాజ్యం!


గాంధీ మహాత్ముడు ప్రవచించిన గ్రామ స్వరాజ్యం లక్ష్యంలో స్థానిక సంస్థల పటిష్టత అన్నది ఒక ముఖ్యాంశం. భారత రాజ్యాంగంలో కూడా స్థానిక సంస్థలకు అవసరమైన అధికారాలు, నిధులు ఇవ్వడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని స్పష్టంగా సూచించారు. గ్రామస్వరాజ్యం ద్వారానే దేశాభివృద్ధి సాధ్యపడుతుందని ఎందరో పెద్దలు వక్కాణించారు. ఈ మేరకు పంచాయతీరాజ్ వ్యవస్థకు సంబంధించి అనేక మార్పులు, చేర్పులు, సవరణలు చేశారు. కానీ అవన్నీ కాగితాలకే పరిమితమైపోతున్నాయి. స్థానిక సంస్థలను పటిష్టంగా తీర్చిదిద్దేందుకు పాలకులకు చేతులు రావడం లేదు. 23వ రాజ్యాంగ సవరణ ప్రకారం స్థానిక సంస్థలకు అధికారాలను బదలాయించడంలో గత మూడు దశాబ్దాలుగా జరుగుతున్న జాప్యమే ఇందుకు నిదర్శనం. రాజ్యాంగంలోని 11 షెడ్యూల్డ్ అనుసరించి 29 రకాల విధులను స్థానిక సంస్థలకు బదలీ చేయాల్సి ఉండగా నేటికీ పూర్తికాలేదు. నిధులు, విధులు అనేది స్థానిక సంస్థలకు అప్పగించడంలో ఈపార్టీ,ఆపార్టీ అనికాదు. ఎవరు అధికారంలో ఉన్నా మోకాలొడ్డారనే చెప్పొచ్చు. వాస్తవంగా పంచాయతీరాజ్ వ్యవస్థకు తొలి నాళ్లలో ఎన్నో అధికారాలు, విధులు ఉండేవి. కానీ రాను రాను ఒక వ్యూహం ప్రకారం స్థానిక సంస్థలను నిర్వీర్యం చేశారని చెప్పొచ్చు. అధికారంలో పార్టీలు మారినప్పుడు చివరకు ముఖ్యమంత్రి మారినప్పుడు కూడా పంచాయతీ రాజ్ వ్యవస్థలో మార్పులు చేర్పులు చేయడం ఆనవాయితీగా మారిపోయింది. పంచాయతీరాజ్ వ్యవస్థనుమరింత పటిష్టంగా చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నట్లు అధికారంలో ఉన్న పాలకులు పదేపదే చెప్పుకున్నారు. ఎన్నో కమిటీలు వేశారు. ఆ కమిటీలు దేశవ్యాప్తంగా పర్యటించి క్షేత్రస్థాయిలో పరిస్థితులను అధ్యయనం చేసి స్థానిక సంస్థలను బలోపేతం చేయాల్సిన అవసరం గూర్చి స్పష్టమైన సిఫారసులు చేశారు. కానీ అవన్నీ అటకెక్కించారనే చెప్పొచ్చు. అందుకే వాస్తవ పరిస్థితులను పరిశీలిస్తే పార్టీలతో ప్రమేయం లేకుండా పంచాయతీరాజ్ వ్యవస్థను అందరూ అంతోఇంతో పాడు బెట్టినవారే. తమ అధికారాలకు ప్రాబల్యానికి దెబ్బతగులుతుందనే భయమే ఇందుకు ప్రధాన కారణం. అందుకే పంచాతీయరాజ్ వ్యవస్థను బలపడకుండా ఎప్పటికప్పుడు మోకాలొడ్డుతూనే ఉన్నారు. అన్నింటికంటే బాధాకరమైన విషయం ఏమిటంటే ఈ పంచాయతీరాజ్ వ్యవస్థద్వారానే రాజకీయప్రవేశం చేసి ఉన్నతస్థాయికి చేరిన కొందరు నాయకులు కూడా పంచాయతీలను నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నించడం. స్థానిక సంస్థలు అనేవి ఇప్పటికిప్పుడు పుట్టుకొచ్చినవి కావు. దాదాపు రెండువేల సంవత్సరాలకు పైగా చరిత్ర ఉంది. చంద్రగుప్తుడి కంటే ముందు గ్రామాలు, గ్రామవ్యవస్థ అమలులో ఉన్నట్లు ఆధారాలున్నాయి. అప్పుడు కూడా గ్రామసభలు ఉండేవి. ఆ గ్రామ సభల నిర్ణయాలనే అమలుచేసేవారు. వాటి నిర్ణయాలకు ఆనాటి రాజరిక వ్యవస్థ ఎంతో ప్రాముఖ్యత ఇచ్చేది. ప్రాచీన కాలం నుండి గ్రామవ్యవస్థ ఏదోఒక రూపంలో భారత్‌లో కొనసాగుతూనే ఉన్నది. 1882లో బ్రిటిష్ ప్రభుత్వ ప్రతినిధి లార్డ్‌రిప్పన్ స్థానిక సంస్థలకు ఒక ప్రతిపత్తిని కల్పించారు. ఆ తర్వాత మొదటి పంచవర్షప్రణాళిక నుండి ఎన్నో కమిటీలు, అధ్యయనాలు జరిగాయి. అన్ని కమిటీలు గ్రామ అభివృద్ధికి నిర్ణయాలు తీసుకునే అధికారాలు, స్వేచ్ఛ స్థానికసంస్థలకు ఉండాలని అవి మూడంచెల విధానంలో ఉంటే బాగుంటుందని తదితర స్పష్టమైన సూచనలు చేసింది. ఆ సూచనల మేరకు మొదట రాజస్థాన్ ఆ తర్వాత అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మూడంచెల విధానాన్ని ప్రవేశపెట్టారు. 1964లో గ్రామపంచాయతీ చట్టం తీసుకొచ్చారు. ఆ తర్వాత దేశవ్యాప్తంగా ఒకేతరహా పంచాయతీరాజ్ వ్యవస్థ అమలులో ఉండాలనే ఉద్దేశ్యంతో 73వ రాజ్యాంగ సవరణ బిల్లును పార్లమెంటు ఆమోదించింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి 1994 మే 30వ తేదీ నుండి ఈ చట్టం అమలులోకి వచ్చింది. ఈ చట్టప్రకారం ఐదంచెల విధానాన్ని ప్రవేశపెట్టి ప్రాదేశిక నియోజకవర్గాలకు ఎంపిటీసీలు, జెడ్పీటీసీలు అని కొత్త పదం సృష్టించారు. ఒకపక్క వార్డుమెంబర్లు, సర్పంచ్‌లు, మండలాధ్యక్షులు ఉండగా వీరు ఎవరికి ప్రాధాన్యత వహిస్తారో, అసలువారు ఏం చేయాలో ప్రజలకే కాదు ఇప్పటికీ వారికి కూడా తెలియకుండాపోయింది. ఇన్ని చట్టాలు, సవరణలు వస్తున్నా పంచాయతీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నాలు కొనసాగుతూనే ఉన్నాయి. విద్యాకమిటీలు, సాగునీటి సంఘాలు, తదితర కమిటీలను పంచాయతీలకు సమాంతరంగా ఏర్పాటుచేసి సర్పంచ్‌లను ఉత్సవ విగ్రహాలుగా మార్చారు. ఆంధ్రప్రదేశ్‌లో అయితే వాలంటర్ల వ్యవస్థను ప్రవేశపెట్టడంతో అసలు సర్పంచ్‌ల ఉనికికూడా ప్రశ్నార్థకంగా మారిపోయింది. గ్రామాభివృద్ధికి సంబంధించిన అనేక పథకాలు వారి ప్రమేయం లేకుండానే జరిగిపోతున్నాయి. ఇదంతా ఒక ఎత్తైతే ఇప్పుడు కొత్తగానిధులు విడుదల చేయకుండానే పనులు పూర్తి చేయాలని ఒత్తిడిలు పెంచారు. ఒత్తిడులు తట్టుకోలేక అప్పుతెచ్చి పనులు పూర్తి చేసిన సర్పంచుల్లో కొందరు పడుతున్న బాధలు వర్ణనాతీతం. కొందరు ఆత్మహత్యలకు కూడా పాల్పడ్డారంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థంచేసుకోవచ్చు. నిధులు సమకూర్చుకునేందుకు వనరులు ఏర్పాటు చేయడంతోపాటు సంపూర్ణ అధికారాలతో స్వతంత్రంగా వ్యవహరించే రీతిలో చట్టాన్ని అమలు చేసి నప్పుడే గాంధీజీ ప్రవచించిన గ్రామస్వరాజ్యం సాధించగలుగుతాం.

మతానికి సామాజిక చట్టాలను శాసించే అధికారం లేదు. మతం తన పరిధిని అతిక్రమించకూడదు.



స్వామి వివేకానంద

సంపన్నమైన హృదయం లేనప్పుడు ఎంత సంపద ఉన్నప్పటికి అది వికారమైన బిచ్చగాడిలా కన్పిస్తుంది.



ఎమర్సన్

## ప్రజావాక్కు



### చర్యలేవి?

తాజాగా రాష్ట్ర బిజెపి అధ్యక్షపదవి చేపట్టిన పురందేశ్వరి రాష్ట్ర ప్రభుత్వంపైపలుఅవినీతి ఆరోపణలుచేశారు. ఇటీవల రాష్ట్రంలో పర్యటించిన బిజెపి జాతీయఅధ్యక్షుడు జెపినడ్డా, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా కూడా రాష్ట్ర ప్రభుత్వంపై పలు అవినీతి ఆరోపణలు చేశారు. రాష్ట్రపాలనలో భారీ అవినీతి చోటు చేసుకుంటున్న వైనాలు నిత్యం దినపత్రికల్లో కూడా వస్తున్నాయి. అవినీతి పరులను వదిలిపెట్టేది లేదని ప్రధానమంత్రి తరుచూ పలు వేదికలపై నుంచి గంభీరమైన ఉపన్యాసాలు ఇస్తున్నారు. మరికేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపివారు తాము చేస్తున్న ఆరోపణలపై కేంద్రదర్యాప్తు సంస్థల చేత విచారణ జరిపించవచ్చు కదా? అదివారి బాధ్యత కూడా! కేంద్రం వివిధ గ్రాంట్ల కిందఇస్తున్ననిధులను కూడా రాష్ట్రప్రభుత్వం దారి మళ్లిస్తున్నా కేంద్ర మంత్రులు పట్టించుకోవడం లేదు. స్థూలంగా ప్రజలకు అర్థమవుతున్నదేమంటే కేంద్ర పెద్దల ఆశీస్సులతోనే రాష్ట్ర ప్రభుత్వం ఆడింది ఆట పాటింది పాటగా పాలన సాగుతోంది.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరుజిల్లా

### సంక్షేమ తాయిలాలు

ఎన్నికలు వచ్చిన ప్రతీసారి అన్ని పార్టీలు పోటాపోటీగా గృహిణులకు ఫ్రీగా డబ్బులు ఇస్తాం, గ్యాస్ సిలిండర్ ఇస్తాం లాంటి అనేక సంక్షేమ తాయిలాలను ప్రకటిస్తుంటాయి. ఈ సంక్షేమ పథకాలపై పెట్టే ఖర్చు, మౌలిక సదుపాయాలపై పెట్టి ఉంటే మనదేశం ఎప్పుడో అభివృద్ధి చెందేది. స్వాతంత్ర్యం వచ్చిన పుటి నుంచి ఇప్పటివరకు అన్ని ఎన్నికల్లో అన్ని పార్టీలు సంక్షేమ పథకాల గురించి ప్రచారం చేశాయి.కానీ మౌలిక సదుపాయాల గురించి ప్రచారం చేయలేదు. సంక్షేమ పథకాల వల్ల తాత్కాలిక అభివృద్ధి మాత్రమే జరుగుతుంది.మౌలిక సదుపాయాలవల్ల దీర్ఘకాలిక అభివృద్ధిజరుగుతుంది. ప్రభుత్వం సంక్షేమంపైన చేసే ప్రతి రూపాయిని కూడా పన్నుల రూపంలో ప్రజల నుంచి వసూలు చేస్తుంది అని ఓటర్లు గమనించాలి.

-పాలెగార్ శ్రీరాములనాయుడు,కర్నూలు

### ఫోన్‌పే చెల్లింపులు

ప్రజలు ఫోన్‌పే ద్వారా కేవలం వ్యాపార రంగంలో ఎక్కువగా వినియోగిస్తున్నారు. ప్రభుత్వ చెల్లింపులకు కూడా బిల్లులు చెల్లించడం, ఫీజులు చెల్లించడం, బ్యాంకులు, పోస్ట్ ఆఫీస్‌వంటి అన్ని ప్రభుత్వం కార్యక్రమాలలో ఈ విధానం పెట్టాలి. బస్ టికెట్ కోసం ఫోన్‌పే విధానం ఉండాలి. విద్యవైద్యసంస్థలలో కూడా ఉండాలి.

-డాక్టర్ ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

### ఇన్ని సమాంతర వ్యవస్థలు అవసరమా?

ప్రజల వద్దకే పాలనలో భాగంగా గ్రామ సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చామని పాలకులు చెబుతున్నారు. అలాగే పట్టణాల్లో, నగరాల్లో కూడా వార్డ్ సచివాలయాలు ఏర్పాటు చేశారు. ఈ వ్యవస్థ అందుబాటులో ఉండగా ఇంకా వలంటీర్ల అవసరం ఏముంది? వృద్ధుల పెన్షన్ చెల్లింపు గ్రామసచివాలయం దగ్గర నిర్వహించవచ్చు. ఇంతకన్నా వలంటీర్లు అందిస్తున్న సేవలు ఏమున్నాయి?ఏదైనాఉంటే అదిసచివాలయ సిబ్బంది చేయొచ్చు కదా. అంతగా అవసరం అనుకుంటే ఒక సచివాలయానికి ఒక వలంటీర్‌ను నియమిస్తే సరిపోతుంది?ఈవలంటీర్లు ప్రభుత్వానికి అదనపుభారమే కాకుండా అసలు వారు ఎవరికీ జవాబుదారీ కాదు. వారిలో కొన్ని అసాంఘిక శక్తులు చొరబడి ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకువస్తున్నారు. వారిని రాజకీయ అవసరాలకు వాడుకుందామనుకోవడం సరికాదు. వలం టీర్లకు ఇచ్చేవేతనంతో ప్రత్యేక ఉపాధ్యాయులను నియమిస్తే పేదకుటుంబాల వారి పిల్లలకునాణ్యమైన విద్య బోధించవచ్చు.

-జి. కృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### ప్రమాదాల నివారణకు చర్యలేవి?

తరుచుగా జరుగుతున్న రైలు ప్రమాదాలు ప్రజలను బెంబేలెత్తిస్తున్నాయి. అత్యవసర పనులపై సుదూరప్రాంతాలకు వెళ్లే వారు ప్రాణాలకు తెగించి జనరల్‌బోగీల్లో రైలు ప్రయాణం చేస్తున్నారు. ఇటీవల ఒడిశాలోని బాలాసోర్‌లో కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ ప్రమాదానికి, భువనగిరి సమీపంలో ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్ రైలులోమంటలు చెలరేగడానికి, భద్రతాలోపానికి తోడు మానవ తప్పిదాలే కారణం అంటూ నిపుణుల కమిటీ తేల్చింది. రెండూ ఎక్స్‌ప్రెస్‌రైళ్లే. రెండింటిలో కూడా రైల్వేభద్రత సెస్‌ను వసూలు చేస్తున్నారు. అయినప్పటికీ భద్రతా ప్రమాణాలు అంతంత మాత్రంగాఉన్నాయని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. రైల్వే ప్రొటెక్షన్‌ఫోర్స్ పోలీసులు భద్రతా ప్రమాణాలు పాటించబడుతున్నాయోలేదో గట్టిగా పర్యవేక్షించడం లేదన్న ఫిర్యాదులు వచ్చాయి.

-సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

### అంతిమతీర్పు ఇచ్చేది ప్రజలే

గుజరాత్‌రాష్ట్రం మోడీ,షాల స్వస్థలం. అక్కడి ప్రజలేకాదు పోలీసు విభాగం, న్యాయవ్యవస్థ, అధికార యంత్రాంగం మొత్తం అంతా వారిద్దరి చేతుల్లోనే ఉంటుంది. పనిచేసే వారందరు వారి మనుషులే ఉంటారు. వీరిని అభిమానించే వారేఉంటారు. మోడీ, షాలు చెప్పినట్లే చేస్తారు. గుజరాత్ హైకోర్టులో రాహుల్‌గాంధీకి అనుకూలంగా తీర్పు వస్తుందని ఏఒక్కరుఅనుకోరు. ఈ తీర్పు ముందు ఊహించినదే.

-మిథునం, హైదరాబాద్

# ధరల జోరుతో బతుకు బేజారు!

**ధరలను అదుపు చేసేందుకు నల్లబజారుకు తరలించకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. అందులో భాగంగానే నిత్యావసర చట్టాలను తీసుకొచ్చారు. ఇలాంటి ఎన్నోచర్యలు తీసుకోవడమేకాక, తమ ఉత్పత్తులను రైతులే నేరుగా అమ్ముకునేందుకు ప్రత్యేకంగా రైతుబజారు విధానాన్ని ప్రవేశపెట్టారు. ఇవేమీ ఆశించిన ఫలితాలు ఇవ్వలేకపోతున్నాయి. రైతుబజారులను దళారులే ఆక్రమించుకున్నారు. ధరలు పెరగడంలో తిలాపాపం తలాపిడికెడు ఉన్నట్లు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ భాగస్వాములే. ప్రజలు మోయలేని విధంగా విధిస్తున్న పన్నులభారం కూడా ఈ ధరలు పెరగడానికి ఒక కారణం. ప్రజల కొనుగోలుశక్తిని దృష్టిలో ఉంచుకొని అవగాహన చేసుకొని వ్యవహరించినప్పుడే అది ప్రజాప్రభుత్వం అవుతుంది. అటువంటివారే ప్రజానాయకులు అవుతారు. లేకపోతే ప్రజాసంక్షేమం చట్టబండలు కాకతప్పదు. ఇప్పటికైనా అరుపులు, కేకలు, హెచ్చరికలు తగ్గించి చేతల్లో చూపుతారని ఆశిద్దాం.**

దామెర్ల సాయిబాబ

'దగ్గరకు వస్తే చస్తావ్, లేస్తే బతకవు' అంటూ దారినపోయే వారందరిని బెదిరిస్తూ వెనకటికి ఒకాయన కాలం గడుపుకునేవారట. ఒకనాడు ఒకవ్యక్తి ధైర్యం చేసి ఆయన దగ్గరకువెళ్లి లేచి నిలబడు, ఏం చేస్తావో చేయి అన్నాడట. తీరా చూస్తే ఆయనకు రెండు కాళ్లు లేవట. ఆ విషయం అందరికి తెలిసిపోవడంతో తమను ఇంతకాలం ఊరికే అలా బెదిరించాడని, దీంతో తమ భయమంతా ఒట్టి భ్రమే అనితేలిపోయింది. ఆ తర్వాత ఆయన మాటను కానీ, ఆయనను కానీ పట్టించుకునేవారే లేకుండాపోయారు అలావుంది పాలకుల వ్యవహారశైలి. పెరుగుతున్న ధరలపై ఉక్కుపాదం మోపుతాం, ఎస్మాచట్టాన్ని ప్రయోగించి కటకటాల్లోకి పంపుతాం అంటూ ఉత్తరకుమార ప్రగల్భాలు పలుకుతున్న పాలక పెద్దలను చూసి సామాన్యుడు సైతం ముక్కున వేలేసుకుంటున్నాడు. ఇప్పుడే కాదు అధికారంలో ఏపార్టీ ఉన్నా ధరలు పెరగడం, వాటిని నియంత్రిస్తామని చెప్పడం, అక్రమ నిల్వలు చేసేవారిపై చర్యలు తీసుకొని జైళ్లకు పంపుతామని బెదిరించడం రివాజుగా మారిపోయింది. ఈ విషయంలో ఎప్పుడూ చర్యలు తీసుకోలేదని చెప్పడం లేదు. రకరకాల చట్టాలు తెచ్చారు. బ్లాక్‌మార్కెటీర్లను జైళ్లకు పంపారు. ప్రభుత్వమన్నా, అందులో పనిచేసే అధికారులన్నా అక్రమార్కులు గడగడలాడే సందర్భాలు లేకపోలేదు. వరంగల్ జిల్లాలో గతంలో పనిచేసిన ఒక జాయింట్ కలెక్టర్ ఆనాడు నల్లబజారుదారుల గుండెల్లో నిద్రపోయేవాడు. ఆయన పేరుచెబితే చాలు బ్లాక్‌మార్కెటీర్లు గడగడలాడేవారు. చిన్న పిల్లలకు అవసరమయ్యే పాలపొడిని ఒక బడావ్యాపారి అప్పట్లో బ్లాక్‌చేసి కృత్రిమ కొరత సృష్టించి ఇష్టానుసారంగా రేటు పెంచి అమ్ముకుంటుంటే జాయింట్ కలెక్టర్ స్వయంగా సిబ్బందితో రైడ్ చేసి పట్టుకోవడమే కాదు పాలడబ్బాలు ఆ బడావ్యాపారి నెత్తిన పెట్టించిన్యాయస్థానం వరకు నడిపించుకు తీసుకువెళ్లారు. ఇలాంటి సంఘటనలు ఎన్నో రాష్ట్రవ్యాప్తంగా కూడా జరిగాయి. వాటి గురించి కథలుకథలుగా చెప్పుకునేవారు. నల్లబజారుదారుల గుండెల్లో కొందరు అధికారులు నిద్రపోయేవారు. అలాంటి అధికారుల పేర్లు చెబితేనే బ్లాక్‌మార్కెటరీలు వణికిపోయేవారు. ప్రస్తుతం అలాంటి అధికారులు లేరని కాదు. కానీ వారి విధులను స్వేచ్ఛగా చేయనివ్వడం లేదు. అన్నింటిలోనూ మితిమీరిన రాజకీయజోక్యం, తమ సిఫార్సులకు, ఒత్తిళ్లకు లొంగని సమర్థులను బదలీవేటుతో శంకరగిరిమాన్యాలు పట్టిస్తున్నారు. ఈనల్లబజారు వ్యాపారులు కూడా తమకు అడ్డువచ్చే అధికారులను బదలీచేయించి తమకు అన్నివిధాలా అనుకూలంగా ఉండే ఇష్టులైన వారికి పోస్టింగ్‌లు చేయించుకోగలుగుతున్నారు. రాజకీయ సిఫారసులు లేకుండా పోస్టింగ్‌లు రాని దురదృష్టపు పరిస్థితులు దాపురించాయి. ఇది ఇప్పటికిప్పుడు ప్రారంభం కాకపోయినా రెండు,మూడు దశాబ్దాలుగా జరుగుతున్నా ప్రస్తుతం తారాస్థాయికి చేరిపోయిందనే చెప్పొచ్చు. అందుకే పాలకుల అరుపులు తప్ప చర్యలు నామమాత్రంగా మిగిలిపోతున్నాయి. హెచ్చరికలే తప్పఆచరణ లేకుండాపోతున్నది. గతంలో ఉన్న భయభక్తులు నేడు కన్పించడం లేదు. ఇందుకు ప్రధాన కారణం రాజకీయాల్లో కీలకపాత్ర వహిస్తున్న కొందరుపెద్దలు, మరికొందరు అక్రమవ్యాపారులతో మమేకంకావడమే. వారి అండదండలతో ఈ అక్రమవ్యాపారస్తులు విజృంభిస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో అయితే నాయకులే కుటుంబ సభ్యులపేరుతో వ్యాపారాలుచేస్తున్నవారు కూడాఉన్నారు. ఇదేమీ కొత్త విషయం కాదు. కానీ ఈ సంప్రదాయం రానురాను పెరిగిపోతుండడం ఆందోళన కలిగిస్తున్న విషయం. రాజకీయమే వ్యాపకంగా జీవించే వారి సంఖ్య క్రమేపీ తగ్గిపోతున్నది. డబ్బే సంపాదన ధ్యేయంగా మారుతున్నది. ఎన్నికలు కూడా అలానే రూపాంతరం చెందుతున్నాయి. ఇందులో ప్రజల బాధ్యత కూడా కొంతవరకు ఉందని చెప్పకతప్పదు. పెట్టుబడి, సంపాదన, తిరిగి పెట్టుబడిగా రాజకీయం ఒక విషవలయంగా మారింది. దీంతో కొందరు బడావ్యాపారులతో మరికొందరు రాజకీయనాయకులు అవినాభావ సంబంధాలు ఏర్పర్చుకుంటున్నారు. చివరకు ఈ భారమంతా ప్రజలు భరించక తప్పడంలేదు. దీంతో ఎన్ని కేకలు

ఒక్క మాట

పెట్టినా, మరెన్ని హెచ్చరికలు చేసినా తమను ఏమీచేయలేవనే ధీమా అక్రమవ్యాపారుల్లో పెరిగిపోయింది. ధరలు పెరగడానికి ఇదో ముఖ్యకారణం. ద్రవ్యోల్బణంతోపాటు మార్కెట్ మాయాజాలం ఉందనేది నిర్వివాదం. సరుకులు రహస్యంగా నిల్వచేసి, కృత్రిమ కొరత సృష్టించి ధరలను ఇష్టానుసారంగా పెంచడం పరిపాటిగా వస్తున్నది. రైతులవద్ద ఉత్పత్తులు ఉన్నప్పుడు ధరలు పెరగకపోగా తగ్గించే ప్రయత్నం చేస్తారు. రైతులు అందరూ తమ ఉత్పత్తులను అమ్ముకున్న తర్వాత గోదాములకు చేర్చుకున్న పిదపనే ఈ ధరలు పెంచే కార్యక్రమం ఆరంభమవుతుంది. కొరత ఎంతగా సృష్టించు కోగలిగితే అంతగా ధరలు పెంచుకోవచ్చనే వ్యూహంతో పావులు కదుపుతున్నారు. బియ్యం, నూనెలు, కందిపప్పు, పెసర లాంటి పప్పుదినుసులు రైతులవద్ద సేకరించిన ధరలకు వినియోగదారులకు విక్రయించిన ధరలకు తేడాను పరిశీలిస్తే ఒక్క యేడాదిలోనే వేలాది కోట్లరూపా యలు ఉంటున్నది. ఈ విషయం పాలకులకు కూడా తెలియందికాదు. అప్పుడప్పుడు ప్రజలకోసం వ్యాపారస్తులను హెచ్చరిస్తూ ప్రకటనలు చేస్తున్నారే తప్ప మరేమీకాదు. ఆ లాబీ పవర్ అలాంటిది. ప్రస్తుతం కనీవిని ఎరుగనిరీతిలో పెరిగిన టమోటధరను పరిశీలిస్తే ఎన్నోవిస్తుపోయే విషయాలు వెలుగులోకి వస్తాయి. మార్కెట్లో ప్రస్తుతం కిలో టమోట వంద నుండి రెండు వందల రూపాయలకుపైగా అమ్ముకుంటున్నా వాస్తవంగా రైతుల వద్ద కొనుగోలు చేస్తున్న ధర నలభై రూపాయలు మించి ఉండడం లేదు. ఉల్లిధరను తీసుకోండి ప్రపంచవ్యాప్తంగా కన్నీరు పెట్టిస్తున్నది. కానీ మనదేశంలో పండించిన పంటకు ధరలేక మహారాష్ట్రలో రైతులు రోడ్లపై పారబోస్తున్నారు. ఆసియాలోనే అతిపెద్ద ఉల్లివ్యాపార కేంద్రంగా పేరున్న నాసిక్ ప్రాంతంలో కిలో ధర రూపాయినుండి మూడు రూపాయలవరకు పలుకుతుంది. సోలాపూర్‌లో రాజేంద్రచౌహాన్ అనే రైతు 512కిలోల ఉల్లిని మార్కెట్‌లో విక్రయించగా ఆయనచేతికి కేవలం రెండు రూపాయల నలభై తొమ్మిది పైసలుమాత్రమే వచ్చాయి. రవాణా, కూలీ, తూకం వేసిన ఖర్చులు, మార్కెట్ కమిషన్‌లు పోను ఆయనకు పదిహేను రోజుల తర్వాత చెల్లించే విధంగా ఆ వ్యాపారి రెండు రూపాయలకు చెక్ ఇచ్చాడు. ఇదొక ఉదాహరణ మాత్రమే. ప్రతిపంట విషయంలోనూ ఇదేపరిస్థితి. బియ్యాన్నే తీసుకోండి తెలంగాణలో గతంలో ఎన్నడూ లేని విధంగా వరిపంట అదనంగా సాగు అవడం, దిగుబడులు కూడా అలాగే వచ్చాయి. ఇప్పుడు బియ్యం ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. వాస్తవంగా చూస్తే ఇటు ధరలను అదుపు చేసి రైతులకు గిట్టుబాటు ధర అందించి, మరొకపక్క పేదబడుగు వర్గాలకు సబ్సిడీతో నిత్యావసర వస్తువులను అందించే రేషనింగ్ పద్ధతిని మన పెద్దలు ఏనాడో ప్రవేశపెట్టారు. 1965లో భారత ఆహార సంస్థ (ఎఫ్‌సిఐ) ఏర్పాటుచేశారు. మార్కెట్‌లో ధరలు పడిపోయినప్పుడు ఆ రైతులు నష్టపోకుండా వారి వద్దనుంచి ప్రభుత్వం ప్రకటించిన మద్దతుధరకు ఎఫ్‌సిఐ కొనుగోలు చేస్తుంది. మిల్లర్లు కొనుగోలు చేసిన ధాన్యంలో కూడా కొంత శాతంవిధిగా ఎఫ్‌సిఐకి ప్రభుత్వం ప్రకటించిన ధరకు 'లెవీ'గా ఇవ్వాల్సిదింగా నిబంధన విధించారు. అలా ఉత్పత్తిదారులు నష్టపోకుండా వినియోగదారులకు భారం పడకుండా ధరలను అదుపులో ఉంచేందుకు, ఇంకొకపక్క పేద, బడుగు, బలహీనవర్గాలకు సబ్సిడీ కింద అందించే కార్యక్రమంలో ఎఫ్‌సిఐ కీలకపాత్ర వహించింది. అలాగే ధరలను అదుపు చేసేందుకు నల్లబజారుకు తరలించకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. అందులో భాగంగానే నిత్యావసర చట్టాలను తీసుకొచ్చారు. ఇలాంటి ఎన్నోచర్యలు తీసుకోవడమేకాక, తమ ఉత్పత్తులను రైతులే నేరుగా అమ్ముకునేందుకు ప్రత్యేకంగా రైతు బజారు విధానాన్ని ప్రవేశపెట్టారు. ఇవేమీ ఆశించిన ఫలితాలు ఇవ్వలేకపోతున్నాయి. రైతుబజారులను దళారులే ఆక్రమించుకున్నారు. ధరలు పెరగడంలో తిలాపాపం తలాపిడికెడు ఉన్నట్లు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ భాగస్వాములే. ప్రజలు మోయలేని విధంగా విధిస్తున్న పన్నులభారం కూడా ఈ ధరలు పెరగడానికి ఒక కారణం. ప్రజల కొనుగోలుశక్తిని దృష్టిలో ఉంచుకొని అవగాహన చేసుకొని వ్యవహరించినప్పుడే అది ప్రజాప్రభుత్వం అవుతుంది. అటువంటి వారే ప్రజానాయకులవుతారు. లేకపోతే ప్రజాసంక్షేమం చట్టుబండలు కాకతప్పదు. ఇప్పటికైనా అరుపులు, కేకలు, హెచ్చరికలు తగ్గించి చేతల్లో చూపుతారని ఆశిద్దాం. ●

# స్వయంకృతాపరాధాలే వైపరీత్యాలకు మూలం

పిట్టల రవిబాబు

అక్రమ కట్టడాలను ప్రకృతి ఎప్పుడూ ఉపేక్షించదు. ఖచ్చితంగా ఏదో ఒక రోజు శాసిస్తూనే ఉంటుంది. గుణపాఠం చెబుతూనే ఉంటుంది. అరుణాచల్‌ప్రదేశ్ వరదలు, సిక్కిం వరదలు, ఉత్తరాఖండ్ వరదలు, మునుపటి హైదరాబాద్ వరదల తాకిడికి జరిగిన దుష్పరిణామాలు ఒక ఉదాహరణ. అరుణాచల్‌ప్రదేశ్ వరదలు జూన్ 24 నుండి ఇప్పటివరకు దాదాపుగా 50కిపైగా కొండచరియలు విరిగిపడ్డాయి. 30కిపైగా అకస్మాత్తుగా వరదలు వస్తున్నాయి. అదే విధంగా కుండపోత వర్షాలు, 100కుపైగా మానవ నష్టం అదేవిధంగా పెంపుడుజంతువులు అటవీ జంతువులు నీటిలో ప్రాణాలు వదిలాయి. అనేక కోట్లరూపాయల ఆస్తి నష్టంజరిగింది. ఇది గతకొన్ని దశాబ్దాలుగా ప్రపంచవ్యాప్తంగా కూడా జరుగుతున్న ప్రకృతి ప్రళయ విలయతాండవం. ప్రకృతికి విరుద్ధంగా తీసుకునే మానవ చర్యలే ఈ ప్రకృతి వికృత వైపరీత్యాలకు కారణం. మానవ స్వయం కృతాపరాధం వల్ల జీవ మనుగడను మానవ మనుగడను ఏదో ఒక రూపంలో ప్రకృతి శాసిస్తూనే ఉంటుంది. ఉత్తరభారతదేశం, దక్షిణభారతదేశం, అమెరికాలే అనేకాదు ప్రపంచవ్యాప్తంగా వరదలకు కారణం మానవుని స్వార్థపూరిత ప్రకృతి వ్యతిరేక కార్యకలాపాలే అందుకు ఆ అక్రమ కట్టడ నిర్మాణాలు వరదల ప్రవాహ వేగానికి కొట్టుకొనిపోయిన వైన్యం. ప్రకృతి ధర్మానికి మానవుడు వ్యతిరేకంగా వెళ్లినట్లయితే ఏ రకమైన సమస్యలను ఎదుర్కొంటాడో అరుణాచల్‌ప్రదేశ్ ఒక మంచి ఉదాహరణ. ప్రకృతి తన ధర్మాన్ని పాటిస్తూ ఈ భూమి మీద ఉన్న సమస్త




జీవరాశులను సమానంగా జీవించేలాతన విధులను నిర్వర్తిస్తుంది. ఈ ప్రకృతి ధర్మాలను లెక్క చేయకుండా మానవుడుమధ్యలో ప్రవేశించి ఆ ధర్మాలను కాలరాస్తూ ప్రకృతికి వ్యతిరేకంగా తనకు అనుకూలమైన కృత్రిమ వాతావరణాన్ని సృష్టించుకుంటున్నాడు. ఈ తరుణంలో ప్రకృతికి మానవునికి మధ్య అనేక సమస్యలు చోటు చేసుకుంటున్నాయి. ఆ సమస్యలకు మానవుడు కారణమై మిగతా జీవులను కూడా కోల్పోయే పరిస్థితులను కల్పిస్తున్నాడు. తమ ధర్మాన్ని మళ్లీ నిలబెట్టుకునేందుకు తమ ధర్మాన్ని కొనసాగించేందుకు ప్రకృతి, పర్యావరణం సమతుల్యం చేసుకోవడానికి చర్యలను చేపట్టుకుంది. అందులోని భాగమే ఈ రకమైన మార్పులనే ప్రకృతి వైపరీత్యాలుగా మనం భావించాలి. ఈ వరదలు రావడానికి ముఖ్యకారణం అడవుల నరికివేత. రెండో కారణంమానవ అక్రమ అశాస్త్రీయ నిర్మాణాలు. నీటికి సరైన దారిని వదలకుండా చేపట్టే ఇళ్లనిర్మాణాలు వరదలకు ఆ తర్వాత ఇల్లు కొట్టుకుపోవడానికి కారణాలు. వాతావరణ మార్పులతో వచ్చే అతివృష్టి వర్షపాతం. స్వార్థపూరిత మానవాపరాధకృతం మార్పుచెందిన వాతావరణంతో వచ్చిన అధికవర్షపాతం అదే కుంభవృష్టి. ఓవైపు భూమిపైన వాతావరణ మార్పులవల్లవచ్చిన అకాల కుంభవృష్టి. ఇప్పటికైనా మనుషులు గుణపాఠం తెచ్చుకొని తమ ఉనికికోల్పోకుండా ప్రకృతికి విరుద్ధంగా నడవకుండా ప్రకృతికి సయోధ్యగా ప్రకృతి నీడలో శరణుగాబతకాలని లేదంటే మేధావినని అన్నినాకే తెలుసుఅని విర్రవీగితే ఇలాంటి పర్యవసానాలను చవిచూడకతప్పదు. ఈ రకమైన ప్రకృతివైపరీత్యాలు ప్రతి సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా చూస్తూనే ఉన్నాం. దీనికి మానవ స్వయం కృతాపరాధమే కారణం. ప్రకృతి రక్షణకులోబడి మానవ కార్యకలాపాలు జరగాలని, ఇకమనుంచి అయినా వాటిని దృష్టిలో పెట్టుకుని ముందుకు అడుగులు వేయాల్సి ఉంటుంది. ●

# వలంటీర్ వ్యవస్థకు అసలు చట్టబద్ధత ఉందా?

ముత్తిరెడ్డి రవికృష్ణ

నాలుగేళ్లుగా పనిచేస్తున్న వలంటీర్ల వ్యవస్థపై ఇప్పుడు సర్వత్రా చర్చ కొనసాగుతుంది. అధికారంలోకి వచ్చిన తరువాత జగన్ వలంటీర్ల వ్యవస్థ ద్వారా సమాంతర రాజకీయ వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నారు. ప్రతి యాభై కుటుంబాలకు ఒక వలంటీర్‌ను నియమించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల నుంచి పౌరసేవల వరకూ బాధ్యతలను వారికి అప్పగించారు. సొంత పార్టీ ప్రజాప్రతినిధులను సైతం నిమిత్తమాత్రులుగా మార్చేశారు. ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తుండడంతో అదో పవర్‌ఫుల్ వ్యవస్థగా మారిపోయింది. అందుకే వ్యవస్థలను ప్రశ్నించడానికి ప్రతిఒక్కరూ భయపడుతున్నారు. ఇటువంటి సమయంలో ఈ తేనెతుట్టను జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కదిలించారు. రెండో విడత వారాహీ విజయయాత్ర మొదలు పెట్టిన జనసేనపార్టీ అధినేత పవన్ కళ్యాన్ వలంటీర్‌పై చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు తీవ్ర దుమారం రేపుతున్నాయి. ఏలూరులో నిర్వహించిన బహిరంగ సభలో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ ఎపిలో మానవ అక్రమ రవాణాకు వలంటీర్లు కారణమవుతున్నారనిచేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. రాష్ట్రంలో ఇప్పటికి 18 వేల మంది మహిళల మిస్సింగ్‌కు వలంటీర్లు కారణమనేలా పవన్ వ్యాఖ్యానించారు. వలంటీర్లపై ఇంతటిస్థాయి ఆరోపణలు చేసిన పవన్ ఈ విషయంపై కేంద్ర నిఘావర్గాల నుంచి తనకు సమాచారం ఉందని, దీని వెనుక వైసీపీ పెద్దల హస్తం కూడా ఉందని చేసిన వ్యాఖ్యలు ఇటు వలంటీర్లలో, అటు వైసీపీలో తీవ్ర కలకలం రేపాయి. అయితే ఇందులో వాస్తవాలు ఎంతవరకు అన్నది పక్కనపెడితే రాష్ట్రవ్యాప్తంగా వలంటీరు వ్యవస్థపై చర్చకు పవన్ కారణమయ్యాడు. అసలు వలంటీరు ఎవరు? వారి విధులు ఏమిటి? ప్రజల వ్యక్తిగత డేటా వారి వద్ద ఎందుకు ఉంటోంది? పవన్ చేసిన వ్యాఖ్యల్లో నిజమెంత? వలంటీర్ వ్యవస్థకు ఉన్న నిబద్ధత ఎంత? అన్నదానిపై ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా చర్చ జరుగుతోంది. నిజానికి ఎపి వ్యాప్తంగా ఉన్న వలంటీర్ల వద్ద నిజంగానే ప్రతి ఇంటికి సంబంధించిన వ్యక్తిగత సమాచారం మొత్తం ఉంటుంది. ఒక ఇంట్లో ఎంత మంది ఉన్నారు. వారేం చేస్తారు? ఆదాయం ఎంత? యువతీయువకులు ఎంతమంది? వారేం చదువుతున్నారు? ఎక్కడ ఉన్నారు? ఇంట్లో వితంతువులు ఉన్నారా? వారికి ఆదాయం ఉందా? ఎవరిపై ఆధారపడి జీవిస్తున్నారు? ఆస్తులు,అప్పులు, బ్యాంకు వివరాలు ఇలా ఒకటేమిటి ప్రతి మనిషికి సంబంధించి ప్రతి సమాచారం ఒక్క క్లిక్‌తో వాళ్ల కళ్లకి కనిపిస్తున్నది. మరి ఈ ప్రజల వ్యక్తిగత సమాచారం సంఘవిద్రోహశక్తులకు చేరకుండా రాష్ట్రప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకుందా? రాష్ట్ర ప్రజల వ్యక్తిగత సమాచారానికి ప్రభుత్వం భద్రత కల్పించిందా? అనే విషయంపై ప్రభుత్వమే సమాధానం చెప్పాలి. పవన్ చేసిన వ్యాఖ్యలకు ఆధారాలు కావాలని అడిగే హక్కు ప్రభుత్వానికి ఎంత ఉందో వాలంటీర్ల వద్ద సమా





చారానికి మేము కల్పించిన భద్రత ఇదని ప్రభుత్వం ముందుగా చెప్పాలి. ఉద్యోగులు, వలంటీర్లు ఎంతమాత్రం ఒకటికాదు. ప్రభుత్వ ఉద్యోగులకు, వలంటీర్లకు నక్కకూ నాగలోకానికి ఉన్నంత తేడా ఉంది. అందులో సందేహం లేదు. ఎందుకంటే ఉద్యోగులు రాజ్యాంగ వ్యవస్థకు చెందిన వారు. వలంటీర్లు జగన్ సొంత వ్యవస్థకు చెందినవ్యక్తులు వీరి నియామకాలకు ఎటువంటి నిబంధనలూ లేవు. అదే ప్రభుత్వ ఉద్యోగులైతే రాతపరీక్షలో ఉత్తీర్ణులు కావాలి. ఇంటర్వ్యూను ఎదుర్కొని అందులో సెలెక్ట్ కావాలి. అదే వలంటీర్లకు అయితే ఎలాంటి పరీక్షలూ లేవు. ఇంటర్వ్యూలు అసలే ఉండవు. వారికి ఉండాల్సిన అర్హత వైసీపీనేతల ఆమోదం. ఆపార్టీ కార్యకర్త అన్న ముద్ర. వలంటీర్ అనే వ్యక్తికి ఎలాంటి బాధ్యతా లేదు. అంతకు మించి అధికారం లేదు. అది ఏమాత్రం చట్టబద్ధత లేని వ్యవస్థ. వారు ఉద్యోగులు కాదని ప్రభుత్వమే నేరుగా చెబుతోంది. వారు సేవకులని చెబుతున్నారు. మరి ప్రభుత్వం వద్దేఉండాల్సిన రహస్య ప్రజల డేటా వారికి ఎలా ఇస్తున్నారు అన్నదే ఇక్కడ ప్రధానప్రశ్న. ప్రతియాభై ఇళ్లకు ఓ వలంటీర్‌ను ప్రభుత్వం రాగానే ఏర్పాటు చేశారు. ఒక్కో వలంటీర్‌కు రూ. ఐదువేలు చొప్పున నెలకు ఇస్తున్నారు. వారిలో 90 శాతం మంది పార్టీ కార్యకర్తలేనని మొదట్లో వలంటీర్ నియామక ప్రక్రియను చూసుకున్న విజయసాయిరెడ్డి ప్రకటించారు. అయితే ఎవరు చెప్పినా చెప్పకపోయినా వలంటీర్లు ప్రతీ సందర్భంలోనూ వైఎస్‌ఆర్‌సిపీకి ప్రచారకర్తలుగా ఉన్నారన్నది ప్రజలందరికీ తెలిసిన విషయం. ఎన్నికలు వచ్చినప్పుడు లేదా సిఎం బహిరంగ సభ పెట్టినప్పుడు ఓటర్లను, ప్రజలను సమీకరించడం కూడా వలంటీర్లు చేస్తున్నారు. వైసీపీ సభకు లేదా ప్రభుత్వం తరపున ఏర్పాటు చేసే సభలకుతమ పరిధిలో లబ్ధిదారులు రాకపోతే వారి పథకాలను కట్‌చేసే అధికారం వలంటీర్‌కు ఉంది. అలాగే పథకాలకు లబ్ధిదారుల్ని సిఫారసు కూడా చేయవచ్చు. ఇదే వలంటీర్ అంటే. నిజానికి వలంటీర్‌కు ఇలాంటి వాటిపై ఎలాంటి హక్కు ఉండదు. ప్రభుత్వపరంగా లబ్ధిదారుల్ని తొలగించాలన్నా, కొత్తగా ఇవ్వాలన్నా అనేక విధివిధానాలు ఉంటాయి. వాటిని పాటించాల్సి ఉంటుంది. కానీ ఇక్కడ అల్టిమేట్ వలంటీర్ కావడంవల్ల సమస్య వస్తోంది. వారికేం సంబంధం అనే వాదన వినిపిస్తోంది. వలంటీర్లపై ఈనాలుగేళ్లలో ఎన్నో ఆరోపణలొచ్చాయి. వలంటీర్లు అనేక రకాల క్రిమినల్‌కేసుల్లో నిందితులుగా మారారు. దీంతో ఈ వ్యవస్థ రానురాను నేరస్తులనిలయంగా మారుతోందన్న ఆరోపణలుగట్టిగా వినిపిస్తున్నాయి. వలంటీర్ అంటే స్వచ్ఛందం కాదా? డబ్బులు ఎలా ఇస్తారు? వలంటీర్లు తప్పు చేస్తే ఎవరు శిక్షిస్తారు? వలంటీర్లు లబ్ధిదారుడిని ఎంపిక చేయడమేంటి? ఆ బాధ్యతలు నిర్వర్తించాల్సిన సచివాలయసిబ్బంది ఏంచేస్తున్నారు? ఇవి వలంటీర్ల అక్రమాలపై హైకోర్టులో దాఖలైన హైకోర్టు సంధించిన ప్రశ్నలు. ఇప్పటికే ప్రజాస్వామ్యబద్ధంగా గెలిచిన వార్డు మెంబర్లు, కౌన్సిలర్ల చేతులు కట్టేసింది ప్రభుత్వం. ప్రజాస్వామ్య వ్యవస్థలో గెలిచిన, ప్రజాసేవ చేయడానికి నాయకత్వలక్షణాలున్న వార్డు మెంబర్లకు జీతాలు కూడా ఇవ్వని ప్రభుత్వం పార్టీ కార్యకర్తలకు మాత్రం నెలకు ఐదువేల రూపాయలు ఇచ్చి పార్టీకోసం వాడుకుంటోంది. వారు చేసేది పార్టీపని. తీసుకునేది ప్రభుత్వ జీతం. ●

# అరుణాచల్‌ప్రదేశ్ భారత్‌లో అంతర్భాగం
## అమెరికా సెనెట్ కమిటీ తీర్మానం

**న్యూఢిల్లీ, జులై14:** భారత ప్రధాని నరేంద్రమోదీ చారిత్రాత్మక అమెరికా పర్యటన తర్వాత మనదేశానికి అను కూలంగా అమెరికా కాంగ్రెస్ సెనేటోరి యల్ కమిటీ



ఓ తీర్మానాన్ని ఆమోదించింది. అరుణాచల్‌ప్రదేశ్‌ను భారత్ అంతర్భాగంగా గుర్తిస్తూ తీర్మానాన్ని ఆమోదించింది. ఈ తీర్మానాన్ని సెనేటర్లు జెఫ్ మెర్క్లీ, బిల్ హాగెర్టీ, టిమ్‌కైన్, క్రిస్ వాన్ హోలెన్ ప్రవేశపెట్టారు. పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనా, భారతదేశంలోని అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రానికి మధ్య అంతర్జాతీయ సరిహద్దుగా మెక్‌మాన్ రేఖను యునైటెడ్ స్టేట్స్ గుర్తిస్తుందని తీర్మానం పేర్కొంది. ఇప్పుడీ తీర్మానం పూర్తి ఓటింగ్ కోసం సెనేట్ ఫ్లోర్‌కు వెళుతుంది. అరుణాచల్‌ను భారత్‌లో అంతర్భాగంగా చూడ టంతో పాటు ఒకే రకమైన అభిప్రా యాలు కలిగిన భాగస్వాములతో సహకారాన్ని పెంపొందిచుకోవడానికి కట్టుబడి ఉన్నట్లు ఆ తీర్మానం పేర్కొంది. అరుణాచల్‌ప్రదేశ్‌ను చైనా దక్షిణ టిబెట్‌గా పిలుస్తోంది. భారత ప్రభుత్వం దీనిని వ్యతిరేకిస్తోంది. ఆ రాష్ట్రంతో భారత్‌కు విడదీయరాని బంధం ఉందని, ఇది తమ దేశ అంతర్భాగమని భారత్ చెబుతోంది. ఇక ఇప్పుడీ తీర్మానం అరుణాచల్ ప్రదేశ్ రిపబ్లిక్ ఆఫ్ ఇండియాలో భాగమని ధృవీకరిస్తోందని, కానీ చైనాలో భాగం కాదని సెనేటర్ మెర్క్లీ అన్నారు. ఈ ప్రాంతానికి మరింత మద్దతు, సహాయాన్ని అందించడానికి అమెరికా కట్టుబడి ఉందని పేర్కొన్నారు. చైనా విస్తరణ వ్యూహానికి వ్యతిరేకంగా భారత్ సహా వ్యూహాత్మక భాగస్వాములకు అండగా ఉంటామని హాగెర్టీ తెలిపారు. భారత్, చైనా సరిహద్దుల్లో ఉద్రిక్తతల నేపథ్యంలో ఇండో, పసిఫిక్‌కు యునైటెడ్ స్టేట్స్ మద్దతు ఇచ్చి ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం నిలబడుతుందని సెనేటర్ కార్నిన్ అన్నారు. భారత రాష్ట్రమైన అరుణాచల్‌ప్రదేశ్‌ను రిపబ్లిక్ ఆఫ్ ఇండియాలో భాగంగా అమెరికా గుర్తిస్తోందని చెప్పారు. ఈ తీర్మానాన్ని ఆలస్యం లేకుండా ఆమోదించాలని సహ సెనేటర్లకు విజప్తి చేశారు.



# 'మహా' కేబినెట్‌లో
## అజిత్‌కు 'ఆర్థికం'

### మరో 8 మంది మంత్రులకు శాఖల కేటాయింపు

**ముంబయి, జులై 14:** బాబాయిపై తిరుగుబాటుప్రకటించి ఏక్‌నాథ్‌షిండే ప్రభుత్వంలో చేరిన ఎన్సీపీ నేత అజిత్‌పవార్‌కు కీలకమైన శాఖలు దక్కాయి. అంతేకాకుండా ఆయనతోపాటు ప్రమాణస్వీకారంచేసిన ఎనిమిది మందికిసైతం మెజార్టీశాఖలు దక్కించుకోగలిగారు. సేనబిజెపి ప్రభుత్వంతో కలిసిన అజిత్‌పవార్‌కుకీలకమైన ఆర్థికశాఖను కేటాయించారు. తొమ్మిది మంది ఎన్సీపీ ఎమ్మెల్యేలను కూడా కేబినెట్‌లోకి తీసుకున్నారు. ఆర్థికశాఖతోపాటు ప్రణాళికశాఖను కూడా అజిత్ తీసుకున్నారు. ఇక చగన్ భుజబల్ ఆహార పౌరసరఫరాలశాఖ, వినియోగారుల పరిరక్షణ విభాగం చూస్తారు. ధర్మారావ్‌బాబా ఆత్రం డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ అంటే ఎఫ్‌డిఎ పోర్టుఫోలియో సాధించుకున్నారు. సహకారశాఖను దిలిప్ వాల్సే పాటిల్‌కువెళితే ధనంజయ్‌ముండేకు వ్యవసాయ శాఖను అప్పగించారు. ఇక ఎన్సీపి అధినేత శరద్‌పవార్‌కు అత్యంత విదేయుడుగా నిలిచితిరుగుబాటు వర్గంలో చేరిన హసన్ ముస్రిఫ్‌కు వైద్యవిద్యశాఖను నిర్వహిస్తారు. అనిల్ పాటిల్‌కు సహాయ పునరావాసం,ఉపద్రవ నివారణ మంత్రిత్వశాఖను కేటాయించారు. ఇక అదితి తత్కారేకు మహిళా శిశుసంక్షేమశాఖను ఇస్తే సంజయ్ బాన్సోడేకుక్రీడలు యువన సంక్షేమం, ఓడరేవుల పోర్టుఫోలియో ఇచ్చారు. శరద్‌పవార్ ఆధ్వర్యంలోని ఎన్సీపీలో చీలిక తెచ్చి తన వర్గం మొత్తం ఎమ్మెల్యేలతోకలిసి షిండే బిజెపి ప్రభుత్వంలో కలిసిన అజిత్‌పవార్ ఇపుడు కీలక పోర్టుఫోలియోలు కూడా దక్కించుకున్నారు. ఇక ఇపుడు పార్టీ గుర్తు, పార్టీపేరు తనవర్గానికే కేటాయించాలన్న పోరాటం ఇపుడు ఎన్నికల సంఘం పరిధిలో నిలిచింది. మంత్రివర్గ విస్తరణ పోర్టుఫోలియోల కేటాయింపుపై షిండే వర్గం, బిజెపిలోని ఎమ్మెల్యేలు కూడా తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. తిరుగు బాటు ప్రకటించిన ఎమ్మెల్యేలకే పెద్ద పీటవేసి కీలకశాఖలు కేటాయించడంతో తమకు మంత్రిపదవులపై పెరిగిన ఆశలపై నీళ్ల చల్లినట్లయిందని వారిలో వారే మదనపడుతున్నారు.

ఇదే అదునుగా ఉద్ధవ్ వర్గం శివసేన మంత్రి వర్గ కూర్పు సజావుగానే ఉన్నా కొంత సమతుల్యత దెబ్బతిన్నదని, అనేకమంది ఎమ్మెల్యేల మంత్రి బెర్తలకోసం వేచి ఉన్నారని, వారికికాదని కేవలం ఎన్సీపీ రెబెల్స్‌కే కేటాయింపులుచేయడం ఎంతో కాలం ఈ సర్కారు కొనసాగదని స్పష్టంచేస్తోందని విమర్శలుచేసారు. మహారాష్ట్ర శాసనమండలి ప్రతిపక్ష నేత అంబాదాస్ దాన్వే మాట్లాడుతూ బిజెపి కార్యకర్తలు, ఎమ్మెల్యేల్లోకూడా తీవ్ర అసంతృప్తి నెలకొన్నదని, మూడు పార్టీలకు చెందిన ఎమ్మెల్యేల అంచనాలకు తగ్గట్లు వ్యవహరించడం ఎంతో కష్టమని షిండేకు ఇపుడు ముళ్లబాట తప్పదని పేర్కొన్నారు. కేబినెట్ విస్తరణలో ఏక్‌నాథ్ షిండే వర్గం ఎమ్మెల్యేలను విస్మరించడం ఆశ్చర్యం కలిగిస్తోందని వీటిపై షిండే ఏమి సమాధానంచెపుతారని శివసేన యుబీటీ నేత సంజయ్‌రౌత్‌ప్రశ్నించారు.

# కన్వర్ యాత్రికుల వాహనాన్ని ఢీకొట్టిన ట్రక్కు
## ఐదుగురు మృతి 19 మందికి తీవ్ర గాయాలు

**హరిద్వార్, జులై 14:** కన్వర్ యాత్రీకులను తీసుకువెళుతున్న వాహనం ఒక భారీ ట్రక్కును ఢీకొనడంతో ఐదుగురు అక్కడికక్కడే చనిపోగా మరో 15 మంది తీవ్ర గాయాలతో ఆసుపత్రుల్లోచేరారు. హరిద్వార్‌కు కన్వర్ యాత్రీకులను తీసుకువెళుతున్న వాహనం ఢీకొని ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు. అత్యంత వేగంతో వస్తున్న ట్రక్కు అదుపుతప్పి




కన్వర్ యాత్రీకుల వాహనాన్ని ఢీకొట్టింది. ప్రమాదం జరిగిన వెంటనే భయపడిన డ్రైవర్ ట్రక్కును అక్కడే వదిలిపరారయ్యాడు. ఆతర్వాత ఆతడిని వెండబడించి అరెస్టుచేసినట్లు తెలిపారు. ఢిల్లీపోలీస్ కమిషనర్ రవికుమార్‌సింగ్ తమకు ప్రమాదం జరిగినట్లు రాత్రి 12.44 గంటలకు సమాచారం వచ్చిందని వెంటనే ఆస్థలానికి చేరుకున్నట్లు తెలిపారు. ఢిల్లీవైపు వెళుతున్న ట్రక్కు వేగంగా వచ్చి హైవే డివైడర్‌కు ఢీకొని అదుపుతప్పి ఎదురుగా వస్తున్న కన్వర్ యాత్రీకుల వాహనాన్ని ఢీకొట్టింది. మొత్తం 23 మంతి కన్వర్ యాత్రీకుల్లో 19 మందికి తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన అందరినీ సత్యవాది రాహా హారిష్ చంద్ర ఆసుపత్రికి తరలించినట్లు చెప్పారు. ఆసుపత్రికి వెళ్లేసరికే నలుగురు చనిపోయినట్లు వైద్యులు తెలిపారు.



# మనిషి తలను తిరిగి అతికించిన ఇజ్రాయెల్ వైద్యులు
## ప్రపంచంలో అద్భుతం సృష్టించిన వైద్యరంగం

**జరూసలెం, జులై14:** జోర్డాన్ వ్యాలీకి చెందిన పన్నెండేళ్ల సులేమాన్ హసన్‌కు సైకిల్ రైడ్ ఎంతో ఇష్టం. రోజు పాఠశాల నుంచి ఇంటికిరాగానే తప్పనిసరిగా తన సైకిల్‌పై వ్యాలీలోని రోడ్లపై చక్కర్లు కొట్టాల్సిందే. నిత్యం బిజీగా ఉండే వ్యాలీ రోడ్లపై జాగ్రత్తగా ఉండాలని అతడిని తల్లిదండ్రులు తరచూ హెచ్చరించేవారు. అయితే ఓ రోజు హసన్ సైకిల్ రైడ్‌కి వెళ్లిన కొద్దిసేపటికి ఓ వ్యక్తి వాళ్ల ఇంటికి పరిగెత్తుకుంటూ వచ్చాడు. హసన్ కారు ఢీకొట్టిందని, తీవరవ గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించినట్లు చెప్పాడు. ఆ వార్తకు హసన్ తల్లిదండ్రులు ఒక్కసారి షాక్‌కు గురయ్యారు. అల్లారుముదుగా పెంచుకుంటున్న కొడుక్కి ప్రమాదం జరిగిందని తెలియగానే ఏం చేయాలో తోచలేదు. వెంటనే తేరుకుని ఆసుపత్రికి బయల్దేరారు. హసన్ పరిస్థితి గురించి వైద్యులు చెబుతుంటే తమ కొడుకు తిరిగి బతికే అవకాశం లేదనే విషయం వారికి అర్థమైంది. కానీ బతికించేందుకు తమ వంతు ప్రయత్నం చేస్తామని వైద్యులు చెప్పడంతో తమ కొడుకు ఎప్పటిలానే తిరిగి వస్తాడని వారిలో చిన్న ఆశ మొదలైంది. హసన్ కేసును జెరూసలెంలోని హదస్సా ఈన్ కెరెమ్ ఆసుపత్రి వైద్యులు ఓ సవాలుగా స్వీకరించారు. ప్రమాదంలో హసన్ మెడ భాగంలో తీవ్ర గాయాలయ్యాయి. దాంతోపాటు పొత్తి కడుపులో బలమైన గాయనమైనట్లు గుర్తించారు. దాదాపు తల , శరీరం ఒకదాన్నుంచి మరోటి వేరైన పరిస్థితిలో హసన్‌ను తీసుకొచ్చినట్లు ఆసుపత్రిలో డాక్టర్ తెలిపారు. హసన్‌ను ఆసుపత్రికి తీసుకొచ్చిన వెంటనే మేమంతా అతడి పరిస్థితి చూసి నివ్వెరపోయాం. తల, మెడ కలిసే చోటులో తీవ్ర గాయమైంది. అక్కడ లిగమెంట్లు కూడా పూర్తిగా దెబ్బతిన్నాయి. వాటితోపాటు పొత్తికడుపులో బలమైన గాయాన్ని గుర్తించాం. అతడి పరిస్థితిపై సత్వర సమీక్ష నిర్వహించి ఆపరేషన్ చేయాలని నిర్ణయించాం. ఈ ఆపరేషన్‌లో హసన్ తల, వెన్నెముకను తిరిగి కలిపాం. ఇది ఎంతో క్లిష్టమైన ప్రక్రియ. ఈ ఆపరేషన్ కోసం ఆసుపత్రిలోని అన్ని విభాగాల్లో పనిచేస్తున్న స్పెషలిస్ట్ వైద్యుల బృందంతోపాటు, నర్సులు ఆపరేషన్ థియేటర్‌లో కొన్ని గంటలపాటు ఎంతో శ్రమించారు. ఆపరేషన్ సమయంలో వైద్యుల సాంకేతిక అనుభవం ఎంతగానో ఉపయోగపడింది. ఈ కీలక ఘట్టంలో ప్రమాదం జరిగిన వెంటనే ట్రామా సిబ్బంది సత్వరం స్పందించి ప్రాథమిక చికిత్స అందించడం నుంచి ఆపరేషన్ చేయడం వరకు ప్రతి నిర్ణయం హసన్ ప్రాణాల్ని నిలబెట్టేందుకు తోడ్పడింది. మా ప్రయత్నం వృధా కాలేదు. ఆపరేషన్ విజయవంతమైంది అని డా.ఓహద్ ఈనావ్ తెలిపారు. గత నెలలో ఆపరేషన్ చేయగా ప్రస్తుతం హసన్ పరిస్థితి మెరుగవడంతో ఆసుపత్రి నుంచి డిశ్చార్జి చేశారు. ఆపరేషన్ తర్వాత నెలరోజులపాటు హసన్‌ను ఆసుపత్రిలో వైద్యులు, నర్సులు అనుక్షణం గమనిస్తూ కంటికి రెప్పలా కాపాడారు. అపార అనుభవం ఉన్న వైద్య సిబ్బంది, సాంకేతికత, సత్వర నిర్ణయం, ట్రామా, ఆర్థోపెడిక్ బృందాలే మా అబ్బాయిని కాపాడాయి. ఇందుకు నేను వారికి పెద్ద థ్యాంక్స్ చెప్పడం మినహా ఏమీ చేయలేను అని హసన్ తండ్రి చెప్పారు.

# సరిహద్దు ఇన్నర్‌లైన్‌లోని 62 గ్రామాలు మావే
## అస్సాం ప్రభుత్వానికి స్పష్టంచేసిన మిజోరమ్

**ఐజ్వాల్, జులై 14:** అస్సాం సరిహద్దువెంబడి ఉన్న ఇన్నర్‌లైన్ అటవీ ప్రాంతంలో 62 గ్రామాలు మిజోరమ్‌పరిధిలోనివేనని రాష్ట్ర హోంమంత్రి లాల్‌చమ్లియినా వెల్లడించారు. ఏళ్లతరబడి మిజోరమ్ మొత్తం 509 చదరపు మైళ లవిస్తీర్ణ తమ పరిధిలోనిదేనని వాదిస్తోంది. 1875 బెంగాల్ తూర్పు ఫ్రాంటియర్ రెగ్యులేషన్ ప్రకారం వాస్తవ సరిహద్దును నిర్ణయించారని, అప్పటినుంచి తమసరిహద్దు వెంబడి ఇన్నర్‌లైన్‌లో ఉన్న 62 గ్రామాలు తమవేనని వాదించింది. అయితే అస్సాం మాత్రం భారత సర్వేశాఖ 1933లో రూపొందించిన చిత్రపటం ప్రకారం నిర్దేశించిన సరిహద్దే రాజ్యాంగబద్ధమైన సరిహద్దు అని వాదిస్తోంది. మిజోరమ్‌లోని మూడు జిల్లాలు ఐజ్వాల్, కోలాసిబ్, మామిట్ జిల్లాలకు 164.6 కిలోమీటర్ల అంతర్‌రాష్ట్ర సరిహద్దు ఉంది. ఈ జిల్లాలకు మూడు అస్సాం జిల్లాలు ఎదురవుతాయి. కచార్, హైలాకండి, కరీంగంజ్ జిల్లాలు మిజోరమ్ మూడు జిల్లాలతో సరిహద్దు పంచుకుంటున్నాయి. గత ఫిబ్రవరిలోనే తమ డిమాండ్,తమ నివేదికలను అస్సాం ప్రభుత్వానికి నివేదించామని హోంమంత్రి తెలిపారు. ఇక సరిహద్దు వివాదంపై తదుపరి చర్చలకు తేదీ నిర్ధారణ కావాల్సి ఉంటుందన్నారు. ఇవేకాకుండా అనేకపర్యాయాలు రెండు రాష్ట్రాలు వర్చువల్ సమావేశాలునిర్వహించుకున్నాయి. 2021 జులైలో ఈ వివాదం తీవ్రస్థాయికి చేరింది.రెండురాష్ట్రాల పోలీసులు ఒకరిపై ఒకరు సరిహద్దుల్లో కాల్పులుజరుపుకోడం వల్ల ఆరుగురు పోలీసులు, ఒక అస్సాం పౌరుడు చనిపోయారు. మిజోరమ్‌లోని వైరెంట్ గ్రామం వద్ద ఈ ఘర్షణ జరిగింది. ఈ తర్వాత రెండు రాష్ట్రాలు ఉన్నతస్థాయి ప్రతినిధిబృందాలతో చర్చలుజరిపాయి. చివరిసారిగా 2022 నవంబరులో గువాహతిలో చర్చలుజరిగాయి. రెండువైపులా చర్చలుజరిగినతర్వాత మిజోరమ్ తమ గ్రామాల జాబితాను వెల్లడిస్తుందని, వారి భౌగోళిక ప్రాంతం, వివిధ జాతుల ప్రజల వివరాలు, మూడునెలల్లోపు అందిస్తుందని నిర్ణయించారు. అందుకు తగినట్లుగానే ఫిబ్రవరిలోనే మిజోరమ్ తన నివేదికను అందించింది. జనవరిలో మిజోరమ్ ప్రభుత్వం అధ్యయన



బృందానికి తమ నివేదికను అందచేసింది. మిజోరమ్‌ముఖ్యమంత్రి జోరామ్‌తంగా అస్సాం సిఎం హిమంత బిశ్వశర్మలు రెండుసార్లు ఢిల్లీలోనే కలిసి చర్చలుజరిపారు. సరిహద్దు వివాదాన్ని కేంద్రం జోక్యంతోనే పరిష్కరించుకోవాలని రెండురాష్ట్రాలు ఇపుడు భావిస్తున్నాయి.



# భారీ వర్షాలకు పంజాబ్‌లో 2.40 లక్షల హెక్టార్ల పంటనష్టం

**చండీఘర్,జులై 14:** దేశ్యాప్తంగా ఉత్తరాది రాష్ట్రాల్లోకురిసిన వర్షాలకు ప్రత్యేకించి పంజాబ్‌లో 2.40 లక్షల హెక్టార్లలో వరిపంట దెబ్బ తిన్నట్లు రాష్ట్రప్రభుత్వం ప్రకటించింది. పంజాబ్‌లోనే కాకుండాపరిసరాల్లోని అనేక ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసాయి. దీనితో రాష్ట్రంలో 2.40 లక్షల హెక్టార్ల వరిపంట దెబ్బతినగా వాటిలో 83 వేలహెక్టార్లవరకూ మాత్రమే మళ్లీ నాట్లు పడ్డాయనిరాష్ట్రం వెల్లడించింది. పాటియాలా, సంగ్రూర్, మొహాలి, లూథియానా, జలం ధర్, ఫతేఘర్‌సాహిబ్ జిల్లాల్లోనే ఎక్కువ నష్టం వాటిల్లిందని సర్కారు వెల్లడించింది. రైతులకు వరినారును పంపిణీచేస్తున్నామని, మళ్లీ నాట్లు వేసుకునేందుకు వారిని ప్రోత్సహిస్తున్నట్లు వ్యవసాయ అధికారులు తెలిపారు.ఎక్కువగా పిఆర్ 126 రకం నాట్లు వేస్తున్నారని, వీటితోపాటే బాస్మతి ధాన్యం కూడా సాగుచేస్తున్నట్లు తెలిపారు.

# కొవిడ్‌తో, ఉక్రెయిన్ యుద్ధంతో మరింత పెరిగిన పేదరికం


### మూడేళ్లలోనే 165 మిలియన్ల మంది దుర్భరదారిద్ర్యంలోకి ఐక్యరాజ్యసమితి నివేదిక వెల్లడి

**న్యూయార్క్,జులై 14:** ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర, కొవిడ్19 మహమ్మారి ఉపద్రవాలతో ప్రపంచ వ్యాప్తంగా 165 మిలియన్ల మంది దుర్భరదారిద్ర్యంలోనికి నెట్టివేయబడ్డారని ఐక్యరాజ్యసమితి నివేదిక ప్రకటించింది. 2020నుంచి ఈ సంఖ్య పెరుగుతూనే వస్తోందని అందువల్లనే అభివృద్ధిచెందుతున్న దేశాలు తమతమ రుణాల చెల్లింపులను వాయిదా వేసుకోవాల్సి వస్తోందని వివరించింది. 75 మిలియన్ల మంది దుర్భరదారిద్ర్యంలోకి నెట్టివేయబడ్డారని, రోజుకు 2.15 డాలర్లకంటే తక్కువ సంపాదనతోనే కాలం వెళ్లదీస్తున్నట్లు సమితి నివేదికలోప్రస్తావించింది. 2020 నుంచి 2023 సంవత్సరం వరకూ ఇదేపరిస్థితి కొనసాగింది. 90 మిలియన్ల మంది రోజుకు 3.65 డాలర్లు మాత్రమే దినసరి ఉపాధిని పొందు తున్నారని, దీనివల్ల వీరుసైతం దారిద్ర్యంలో కొనసాగుతున్నట్లు ఐక్యరాజ్య సమితి నిర్ధారించింది. అంతకుముందే ఐక్యరాజ్య సమితి ప్రపంచ వ్యాప్తంగా 330 కోట్ల మంది తాము తీసుకుంగటున్న రుణాల్లో భారీ మొత్తం చెల్లింపులు చేస్తున్నారని వివరించారు. ఎక్కువ వడ్డీరేట్లకారణంగానే నిరుపేద దేశాల్లోప్రజానీకం తమ రుణభారాన్ని అధిగమించలేకపోతున్నట్లు వాదించింది. ప్రపంచ జిడిపిలో 0.065శాతంగా వీరి రాబడుల నష్టం ఉందని, అంటే 107 బిలియన్ డాలర్లవరకూ ఉంటుందని ప్రపంచ వ్యాప్తంగా ఉన్న విదేశీ రుణ సేవల్లో నాలుగో వంతు ఉన్నట్లు ఐక్యరాజ్యసమితి ప్రకటించింది. అంతకుముందే ఐక్యరాజ్యసమితిసెక్రటరీ జనర్ ఆంటోనియో గ్యుటరెస్ మాట్లాడుతూఅంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థలు, సంస్థలను సంస్కరించాల్సిన అవసర ంఎంతో ఉందని, కాలం చెల్లిన అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థలో ప్రాచీన కాలం నాటి చట్టాలు ఇకపై కొనసాగడం ఎంతమాత్రం వీలు కాదని మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక వ్యవస్థలు అవసరం ఎంతో ఉందని గ్యుటరెస్ అభిప్రాయపడ్డారు.

# జమ్ముబేస్‌క్యాంప్‌ల నుంచి బయలుదేరిన అమర్‌నాథ్ యాత్రికులు



**జమ్ము, జులై 14:** వాతావరణం అనుకూలించడంతో జమ్మునుంచిమరో అమర్‌నాథ్ యాత్ర బృందం బయలుదేరింది. కట్టుదిట్టమైన సెక్యూరిటీ మధ్య ఏడువేల మంది అమర్ నాథ్ యాత్రీకులు జ్యోతిర్లింగాన్ని సందర్శించేందుకు బయలుదేరారు. శుక్రవారం ఉదయంనుంచే దక్షిణ కాశ్మీర్‌లోని హిమాలయాల్లో ఉన్న మంచు శివ లింగ సందర్శనకు బయలు దేరారు. మొత్తం 7245 మంది యాత్రీకులు వారిలో 4880 మంది పురుషులు, 936 మంది మహిళలు, 424 మంది సన్యాసులు వివిధ మఠాల ప్రతినిధులు, ఆరుగురు చిన్నారులు కూడా భగవతినగర్ బేస్ క్యాంప్‌నుంచి బయలుదేరారు. మొత్తం 226 వాహనాల్లో ఈ కాన్వాయ్ అమర్‌నాథ్ గుహలకు బయలుదేరింది. అధికారులు వివరాలు వెల్లడిస్తూ 4101 మంది యాత్రీకులు పహల్గామ్ బేస్‌క్యాప్‌నుంచి 125 వాహనాల్లో బయలుదేరినట్లు తెలిపారు. మరో కాన్వాయ్ 101 వాహనాల్లో 3144 మంది యాత్రీకులతో బల్టాల్ బేస్‌క్యాంప్‌నుంచి అమర్‌నాథ్‌గుహలకు బయలుదేరినట్లు సరిహద్దుభద్రతా అధికారులు తెలిపారు. దీనితో 12వ బ్యాచ్ యాత్రీకులు బయలుదేరినట్లయింది. ఇప్పటివరకూ మొత్తం 72,789 మంది యాత్రీకులు జమ్ముబేస్‌క్యాంప్‌నుంచి అమర్‌నాథ్ గుహలకు బయలుదేరారు. జూన్ 30వ తేదీనుంచి అమర్‌నాథ్ యాత్ర ప్రారంభించిన సంగతి తెలిసిందే. అమర్‌నాథ్ శివలింగం వద్ద ఇప్పటివరకూ 1,62,569 మంది పవిత్ర శివలింగాన్ని దర్శించుకున్నట్లు తేలింది. అనంత్‌నాగ్ జిల్లాలోని పహల్గామ్,గండేర్‌బాల్ జిల్లాలోని బల్టాల్‌ప్రాంతంనుంచి యాత్రీకులు వెళుతున్నట్లు తెలిపారు. అమర్‌నాథ్‌యాత్ర ఆగస్టు 31వ తేదీతో ముగుస్తుంది.



# ఉక్రెయిన్‌కు చేరిన విధ్వంసక క్లస్టర్ ఆయుధాలు

**కీవ్, జులై 14:** యుద్ధ భూమిలో అతి భారీ స్థాయిలో విధ్వంసం సృష్టించే క్లస్టర్ ఆయుధాలు ఉక్రెయిన్‌కు చేరాయి. ఈ విషయాన్ని పెంటాన్ ధృవీకరించింది. రష్యా దళాలను సరిహద్దుల నుంచి పారదోలేందుకు వీలుగా ఈ ఆయుధాలను కీవ్‌కు సరఫరా చేస్తున్నట్లు గతంలో అమెరికా వెల్లడించింది. దీనిపై గత వారం జో బైడెన్ నిర్ణయం తీసుకోవడానికి కొన్ని నెలల ముందే అమెరికా అధికారులు వీటి సరఫరాపై మల్లగుల్లాలు పడ్డారు. సాధారణంగా క్లస్టర్ ఆయుధాలు గాల్లో ఉండగానే విచ్చుకొంటాయి. వాటిలోపల ఉన్న చిన్న బాంబులెట్స్ ఆ ప్రాంతం మొత్తం వెదజల్లుతాయి. వీటిల్లో కొన్ని పేలని వాటి శాతాన్ని డడ్‌రేట్‌గా పేర్కొంటారు. ఇవి అలాగే ఉండిపోయి యుద్ధం ముగిసిన తర్వాత ఆ ప్రాంతంలో జనసంచారం పెరిగిన సమయంలో పేలి ప్రమాదాలకు కారణం అవుతాయి. తాజాగా అమెరికా సరఫరా చేసే క్లస్టర్ ఆయుధాల్లో డడ్‌రేట్‌ను గణనీయంగా తగ్గించామని అమెరికా చెబుతోంది. వేల సంఖ్యలో తాము వీటిని ఉక్రెయిన్‌కు ఇస్తామని పెంటగాన్ చెబుతున్నా, కచ్చితమైన సంఖ్యను మాత్రం వెల్లడించలేదు. అమెరికా చివరిసారిగా వీటిని 2003లో ఇరాక్ యుద్ధంలో ఉపయోగించింది. తర్వాతి నుంచి వాటి వినియోగాన్ని ఆపేసింది. అప్పటి నుంచి అమెరికాలో భారీస్థాయిలో ఈ క్లస్టర్ ఆయుధాలు పేరుకుపోయాయి. ఇవి దాదాపు 30 లక్షల దాకా ఉన్నట్లు సమాచారం. వాటన్నింటినీ ఇప్పుడు ఉక్రెయిన్‌కు సరఫరా చేయడం ద్వారా అమెరికా వదిలించుకోబోతోంది. పెంటగాన్‌కు చెందిన డైరెక్టర్ ఆఫ్ ఆపరేషన్స్ లెఫ్టినెంట్ జనరల్ డగ్లస్ సిమ్స్ మాట్లాడుతూ, 'క్లస్టర్ ఆయుధాలు ఇప్పటికే ఉక్రెయిన్‌కు అందించేశాం. కానీ వాటిని కీవ్ దళాలు వాడాయో, లేదో తెలియదు' అని పేర్కొన్నారు. మరోవైపు మానవహక్కుల సంస్థ మాత్రం బైడెన్ ప్రభుత్వం నిర్ణయాన్ని తప్పుబట్టింది. ఈ క్లస్టర్ ఆయుధాల వల్ల 2021లో ప్రపంచవ్యాప్తంగా 149 మంది అమాయక పౌరులు మరణించడమో, గాయపడడమో జరిగిందని పేర్కొంది

# కొసావో పార్లమెంట్‌లో ఎంపిల మధ్య ఘర్షణ!

**కొసావో, జులై14:** బాధ్యతగల చట్టసభ సభ్యులే వీధి రౌడీల్లా బాహాబాహీకి తలపడ్డారు. అడ్డం వచ్చిన మహిళా సభ్యురాలినీ పక్కకు నెట్టేశారు. ఈ ఘటన కొసావో పార్లమెంట్‌లో చోటు చేసుకుంది. అధికార, ప్రతిపక్షాల మధ్య జరిగిన ఈ ఘర్షణ వీడియో వైరల్‌గా మారింది. కొసావో పార్లమెంట్‌లో ప్రధాని అల్బిన్ కుర్టి దేశంలోని సెర్బ్ జాతీయులతో ఘర్షలను తగ్గించేందుకు తీసుకుంటున్న చర్యలను సభకు వివరిస్తున్నారు. ఈ సమయంలో ప్రతిపక్ష సభ్యుడు మెర్గిమ్ లేచి కుర్టి వైపు దూసుకెళ్లి నీళ్లు చల్లారు. ఈ చర్యతో పార్లమెంట్ ఒక్కసారిగా ఉద్రిక్తంగా మారింది. అధికార, ప్రతిపక్ష సభ్యులు పరస్పరం దాడికి దిగారు. దీంతో భద్రతా సిబ్బంది జోక్యం చేసుకుని పరిస్థితిని చక్కదిద్దాల్సి వచ్చింది. ఓ లీకైన ఆడియోపై చర్చ సందర్భంగా ఈ గొడవ జరిగింది. దీంతో పార్లమెంట్‌ను రెండు గంటలపాటు వాయిదా వేశారు.




కొన్నాళ్లుగా జాతులపరమైన ఘర్షణలతో ఉత్తర కొసావాలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. దీనిలో అంతర్జాతీయ శాంతి దళాలకు చెందిన పలువురు సైనికులు గాయపడ్డారు. ఈ నేపథ్యంలో మరికొంత మంది సైనికుల్ని నాటో అక్కడికి తరలించింది. కొసావో ప్రజల భద్రతకు అవసరమైన అన్ని చర్యల్ని తీసుకుంటామని చెప్పింది. స్థానిక ఎన్నికలతో కొసావోలో గొడవలు మొదలయ్యాయి.

# దేశంలోనే మొదటిసారిగా ఎలివేటెడ్ ట్యాక్సీవే!

**న్యూఢిల్లీ, జులై14:** దేశంలోనే అతిపెద్దదైన ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో మరిన్ని సౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయి. కొత్తగా నిర్మించిన ఎలివేటెడ్ ఈస్ట్రన్ క్రాస్ టాక్సీవేలతో పాటు నాలుగో రన్‌వేను పౌరవిమానయానశాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా ప్రారంభించారు.



దేశంలో విమానయానరంగం వేగంగా అభివృద్ధి చెందుతోందని, ఈ సందర్భంగా పేర్కొన్నారు. కొత్తగా ఇసిటి అందుబాటులోకి రావడంతో కింది నుంచి రోడ్డు మార్గం, పై నుంచి వంతెన తరహా టాక్సీవే కలిగి ఉన్న దేశంలోని ఏకైక విమాన్శాయంగా ఐజిఐఎ అవతరించింది. ఇదిలా ఉండగా విమానాశ్రయంలోని టర్మినళ్లు, హ్యాంగర్లను రన్‌వేలతో అనుసంధానించే ప్రత్యేక మార్గాలే టాక్సీవేలు. ఇసిటి పొడవు 2.1 కిలోమీటర్లు. ఇది ఢిల్లీ విమానాశ్రయంలోని ఉత్తర దక్షిణ ఎయిర్‌ఫీల్డ్‌లను అనుసంధానిస్తుంది. మూడో రన్‌వే నుంచి టర్మినల్ 1కి మధ్య దూరాన్ని ఏడు కిలోమీటర్ల మేర తగ్గిస్తుంది. ఏ380, బి 777, బి747 సహా వైడ్ బాడీ విమానాలు దీనిపై నుంచి రాకపోకలు సాగించవచ్చు. ఇప్పటికే ఢిల్లీ యిర్‌పోర్టుకు రోజూ 1500లకు పైగా విమానాలు రాకపోకలు సాగిస్తున్నాయి. మున్ముందు మరింత రద్దీని తట్టుకునేలా ప్రయాణికుల సమయం ఆదా చేసేలా సౌకర్యాల కల్పనకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.



# సుప్రీంలో ఇద్దరు కొత్త న్యాయమూర్తుల ప్రమాణ స్వీకారం

**న్యూఢిల్లీ,జులై 14:** సుప్రీంకోర్టు న్యాయ మూర్తులుగా జస్టిస్ ఉజ్జల్ భూయన్, జస్టిస్ ఎస్. వెంకట నారాయణ భట్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇద్దరు కొత్త న్యాయమూర్తులతో సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ ప్రమాణ స్వీకారం చేయించారు. 2011లో గువాహటి హైకోర్టులో భూయాన్ హైకోర్టు జడ్జిగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఆయన తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తిగా పనిచేశారు. ఆ తర్వాత 2022 జూన్ 28 నుంచి తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా సేవలందించారు. తాజాగా సుప్రీంకోర్టులో న్యాయమూర్తి గా బాధ్యతలు చేపట్టారు. ట్యాక్సేషన్‌లాలో ప్రత్యేక నైపుణ్యం పొందారు. ఆయన బాంబే హైకోర్టు న్యాయమూర్తిగానూ సేవలందించి ట్యాక్సేషన్‌తో పాటు విభిన్న రంగాలకు సంబంధించిన కేసులను విచారించారు. ఆయన తీర్పుల్లో చట్టం, న్యాయానికి సంబంధించి విస్తృత కోణాలను స్పృశించారు. మరోవైపు జస్టిస్ వెంకట నారాయణ భట్ 2013లో ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో తొలిసారి న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం 2019లో ఆయన్ను కేరళ హైకోర్టుకు బదిలీ చేశారు. అక్కడ ఆయన 2023 జూన్ నుంచి ప్రధాన న్యాయమూర్తిగా అదే కోర్టులో బాధ్యతలను స్వీకరించారు.

# హాలీవుడ్‌లో మోగిన సమ్మె సైరన్
## 63యేళ్లలో తొలిసారి!




**లాజ్‌ఏంజెల్స్, జులై 14:** హాలీవుడ్‌లో సినిమా షూటింగ్‌లు ఆగిపోయాయి. స్టార్ట్..కెమెరా..యాక్షన్ పదాలు వినిపించట్లేదు. సినీప్రియులు ఎదురుచూస్తున్న ఎన్నో సినిమాలు, సిరీస్‌ల విడుదల ఆలస్యం కానుంది. 63 యేళ్లలో ఎన్నడూలేని విధంగా నటీనటులు, రచయితలు సమ్మె చేపడుతుండడంతో అమెరికా కాలమానం ప్రకారం గురువారం నుంచి చిత్ర పరిశ్రమలో అన్ని కార్యకలాపాలు నిలిచిపోయాయి. కృత్రిమ మేథ నుంచి పొంచి ఉన్న ముప్పు, అరకొర జీతాలపై ఆందోళన వ్యక్తం చేస్తూ, ఈ నిరవధిక సమ్మె జరుగుతోంది. తమ ఆందోళనపై నిర్మాణ సంస్థలతో జరిపిన చర్చలు సఫలం కాకపోవడంతో స్క్రీన్ యాక్టర్స్ గిల్డ్ ఈ సమ్మె చేపడుతోంది. ఈ గిల్డ్‌కు 1,60,000 మంది నటీనటులు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. 11 వారాల క్రితమే సమ్మె చేస్తోన్న రచయితలకు వీరు తోడయ్యారు. 1960లో అంటే సరిగ్గా దాదాపు 63యేళ్ల క్రితం అప్పటి ప్రముఖ యాక్టర్, అమెరికా మాజీ అధ్యక్షుడు రోనాల్డ్ రీగన్ నేతృత్వంలో ఈ రెండు సంఘాలు కలిసి సమ్మె చేశాయి.

# వైఎస్సార్సీ మళ్లీ అధికారంలోకి వస్తుంది

## - పోల్ స్ట్రాటజీ గ్రూప్ సర్వే నివేదిక: ఎంపి విజయసాయిరెడ్డి

**అమరావతి, జూలై 14, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపిలో ఇప్పటికిపుడు ఎన్నికలు జరిగితే జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలోని వైకాపా మళ్లీ అధికారంలోకి వస్తుందని ప్రముఖ పోల్ స్ట్రాటజీ గ్రూప్ సర్వే వెల్లడించిందని రాజ్యసభ సభ్యుడు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. సోషల్‌మీడియా వేదికగా శుక్రవారం విజయసాయిరెడ్డి పలు అంశాలు వెల్లడించారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి



పాలనపై రాష్ట్రంలో 56శాతం ప్రజలకు అనుకూలంత ఉన్నారని సర్వే నివేదికలో వెల్లడించిందని పేర్కొన్నారు. తెదేపా-జనసేన పార్టీలు కలిసినా మళ్లీ అధికారం వైకాపాకే దక్కుతుందని అన్నారు. కేంద్ర పథకాల క్రెడిట్ తీసుకునే ఆసక్తి రాష్ట్ర ప్రభుత్వానికి లేదు: కేంద్ర ప్రభుత్వ పథకాల నుంచి క్రెడిట్ తీసుకునే ఆసక్తి జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ఎంత మాత్రమూ లేదని ఎపి భాజపా అధ్యక్షురాలు పురందేశ్వరి గ్రహించాలని ఆయన కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రావాల్సిన ప్రత్యేక కేటగిరీ స్టేటస్, రైల్వే జోన్ , వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేయకుండా ప్రభుత్వ సంస్థగానే కొనసాగించటం, పోలవరం ప్రాజెక్టు పూర్తిచేయటం, చెన్నై-వైజాగ్ కారిడార్, రైతులకు మద్దతు ధర పెంపు మొదలగునవి త్వరితగతిన మంజూరు చేసేలా చూడాలని కోరారు.. ప్రభుత్వ సేవలను ప్రజలకు అందిస్తున్న సిపాయిలు వాలంటీర్లు: ప్రభుత్వ సేవలు ప్రజలకు అందిస్తున్న సిపాయిలు వాలంటీర్లు అని విజయసాయిరెడ్డి కొనియాడారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ సేవలందించే డెలివరీ సిస్టమ్‌లో వాలంటీర్లు కీలకపాత్ర పోషిస్తున్నారని అన్నారు. అవినీతికి ఆస్కారం లేకుండా గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థను ముందుకు నడిపించే క్రమంలో సైనికుల్లా పనిచేస్తున్నారని అన్నారు. వాలంటీర్ల వ్యవస్థలో ప్రజల ముంగిటకే పాలన వచ్చిందన్నారు. దేశం గర్వించే రీతిలో చంద్రయాన్-3 ప్రయోగం: ఆంధ్రప్రదేశ్ నుంచి చంద్రయాన్ -3 విజయవంతంగా ప్రయోగించిన ఇస్రో శాస్త్రవేత్తలు దేశానికి గర్వకారణమని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ప్రయోగం విజయవంతంగా పూర్తవుతుందని, చంద్రుడిపై సాఫీగా ల్యాండ్ అవుతుందని , ప్రపంచంలో ఈ ఘనత సాధించిన నాల్గవ దేశంగా ఇండియా అవతరిస్తుందని గట్టిగా నమ్ముతున్నానని ఆయన పేర్కొన్నారు.



# భోళాశంకరుని దర్శనానికి కదలి వచ్చిన భక్త జనం

**శ్రీకాళహస్తి,జూలై 14 ప్రభాతవార్త** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన శ్రీకాళహస్తీశ్వరాలయం శుక్రవారం శివభక్తులతో కిట కిట లాడింది.ఓ వైపు సామాన్యభక్తుల తాకిడి మరో వైపు విఐపిల తాకిడి పెరిగింది.ఓ వైపు రాజకీయ నాయకులు,మరో వైపు సినీ నటులతో ఆలయం రద్దీ రద్దీగా కనబడింది.వచ్చిన విఐపిలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు పర్యవేక్షించారు. విఐపిలకు ప్రోటోకాల్ ఏర్పాటు చేసారు. సామాన్య భక్తులు గంటల తరబడి క్యూలైన్లలో నిరీక్షించకుండా చక చకా క్యూలైన్ కదిలేందుకు చర్యలు తీసుకున్నారు. అయితే ఇక్కడకు వస్తున్న భక్తులు నిలువుదోపిడికి గురౌతున్నా పట్టించుకునే దిక్కులేదు. ఆలయ పరిసరాలు పుణ్యక్షేత్రం హరనామస్మరణతో మార్మోగింది. ఇక ఇక్కడకు వచ్చిన భక్తుల తిప్పలు తిప్పలే. సరైనా సమాచారం లేదు. దళారులు సుదర్శనం, సత్వర దర్శనం అంటూ మభ్యపెట్టి తమ వ్యాపారాలనుసజావుగా సాగాయి. శ్రీకాళహస్తీశ్వరాలయానికి తెలుగురాష్ట్రాల నుంచే కాకుండా పొరుగున ఉన్న తమిళనాడు, కర్నాటకల నుంచి విశేష సంఖ్యలో భక్తులు కదలివస్తున్నారు.దాంతో ఆలయంతో పాటు పట్టణం కిట కిట లాడుతుంది. ఇక్కడి ఆలయంలో నిర్వహిస్తున్న రాహుకేతుదోష నివారణ పూజలు మహిమాన్వితమైనవి కావటంతో భక్తులు కదలి తరంగాల్లా కదలి వస్తున్నారు. స్వామి అమ్మవార్లను దర్శించు కుంటున్నారు. వారంలో ఒక్క బుధ,గురువారం తప్ప మిగిలిన రోజుల్లో కనీసం 30వేల మంది దర్శించుకుంటున్నారు. వారికి సమాచారం అందించటంలో దేవస్థానం అధికారులు విఫలమౌతున్నారు. పాలకులు శివరాత్రి సందర్భంగా చూపుతున్న శ్రద్ద తరువాత చూపటం లేదు. దాంతో పలు అభివృద్ధి కార్యక్రమాలు నత్తనడకనుమరిపిస్తున్నాయి. ఇక ఆలయంలో దళారుల వ్యవస్థ రాజ్యమేలుతుంది. ఇక్కడ భక్తులకు సదుపాయాలు దైవాదీనం అన్నట్లు మారింది.శుక్రవారం సుమారు 3వేల రాహుకేతుదోష నివారణ పూజలు జరిగినట్లు దేవస్థానం విడుదల చేసిన సమాచారం మేరకు తెలిసింది.

మాస్టర్ ప్లాన్‌తోనే సమస్యలు పరిష్కారం:

శ్రీకాళహస్తీశ్వరాలయానికి సంబంధించిన దళారుల వ్యవస్థ రూపుమాపాలంటే మాస్టర్‌ప్లాన్ అమలు జరగాలి. కొత్తక్యూలైన్లు వస్తే ఒక సారి భక్తులు క్యూలైన్లలోకి ప్రవేశిస్తే ఇక దర్శనం తరువాతనే బయటకు వచ్చే అవకాశం.కానీ మాస్టర్ ప్లాన్ అమలు ప్రశ్నార్థకంగా మారింది. భక్తులు సమర్పించిన కానుకలు సుమారు వంద కోట్లు వెచ్చించారు కానీ అతీగతి లేదు. ఇది అమలు జరిగితే కొంత వరకు భక్తులకు దళారుల బాధ తప్పుతుంది.

# పుణ్యక్షేత్రంలో స్వామినారాయణన్ గురుకులం ట్రస్టు ఏర్పాటు

## కేంద్ర మాజీ మంత్రి జలగం ప్రసాదరావు పర్యవేక్షణ

## సుమారు రూ.100కోట్లతో ఏర్పాటుకు చర్యలు

**తొట్టంబేడు, జూలై 14 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో మరో ప్రతిష్ఠాత్మకమైన గురుకులం ప్రారంభం కానుంది. భారతదేశంలోనే ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న స్వామినారాయణ్ ట్రస్టు సారథ్యంలో పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తి నియోజకవర్గంలో మాజీ కేంద్రమంత్రి జలగం ప్రసాదరావు పర్యవేక్షణలో స్వామినారాయణ్ (స్వామినారాయణ గురుకుల్) గురుకులం ప్రారంభం కానుంది. ఈ గురుకులాన్ని విద్యాలయాల కేంద్రంగా ఉన్న ఏర్పేడు మండలంలోని మహిళా వైద్యకళాశాల సమీపంలోని వికృతమాల వద్ద ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం అనుమతించిందని ప్రసాదరావు వివరించారు. ఆంధ్రరాష్ట్రంలో సాంప్రదాయాలు, సంస్కృతి, ఆచార వ్యవహారాలకు ప్రాధాన్యత ఇస్తూ ఏర్పాటు చేయనున్న గురుకులం ఏర్పాటుకు ముఖ్యమంత్రి జగన్‌మోహనరెడ్డి చొరవతో శాసనసభ్యుడు మధుసూధనరెడ్డి సహకారంతో 15 ఎకరాల స్థలాన్ని అందించారని ప్రసాదరావు తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి జలగం వెంగళరావుకు శ్రీకాళహస్తి నియోజకవర్గంతో రాజకీయ సాన్నిహిత్యం ఉంది. తండ్రిబాటలోనే తనయుడు కూడా పయనిస్తూ ఇక్కడ గురుకులం ఏర్పాటుకు చొరవ చూపడంపై పలువురు అభినందిస్తున్నారు. చారిత్రాత్మక ప్రసిద్ధిచెందినగుడిమల్లం పరశురామేశ్వరాలయానికి సమీపంలో గల విశ్వతమాలలో ఆహ్లాదకర వాతావరణంలో గురుకులం ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయి. జిల్లా కలెక్టర్ కూడా తమకు సహాయసహకారాన్ని అందించి భూమిని అందించడంలో కృషిచేశారన్నారు. రాష్ట్రంలో మూడు గురుకులాలకు ఏర్పాటు.. స్వామినారాయణ్ గురుకులం ట్రస్టు ఏర్పాటును నియోజకవర్గంలోని ఏర్పేడు మండలం వికృతమాల వద్ద ఏర్పాటుచేస్తున్నామని ఇందుకు సంబంధించి ఈనెల 16వ తేదీన వివిధ ప్రాంతాల నుంచి వచ్చే స్వామీజీలు స్థల పరిశీలనకు వస్తున్నారన్నారు. నేటి విద్యావ్యవస్థలో చదువులున్నా, సంప్రదాయాలు, సంస్కృతి, తల్లిదండ్రులను గౌరవించడం పోవడం, ముఖ్యంగా యువత గాడితప్పుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలోనే ఎంతో ప్రతిష్టాత్మకమైన స్వామినారాయణ్ గురుకులం ట్రస్టు ఏర్పాటుకు సంబంధించి తాము రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావుతో చర్చించగా ఆయన ముఖ్యమంత్రితో చర్చించి సంసిద్ధం చేశారన్నారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డితో ఏర్పేడు మండలంలోని, విశాఖ పట్నంలో ఇంటర్నేషనల్ పాఠశాల ఏర్పాటు ప్రతిపాదనలు రాగా అప్పటికప్పుడే పాఠశాల ఏర్పాటుకు అవసరమైన భూమి వికృతమాల వద్ద 15 ఎకరాలు కేటాయించారన్నారు. విశాఖలోను 15ఎకరాలు,పులివెందులలో 12ఎకరాలలో ఏర్పాటుచేయడంతోపాటు నూజివీడు ఎంఎల్ఏ కూడా తమతోచర్చించారని త్వరలోనే ఇక్కడ కూడా పాఠశాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. గురుకుల పాఠశాలలో స్థానికులకు 25శాతం సీట్లు, రాష్ట్ర స్థాయిలో 50శాతం సీట్లు మరో 50శాతం సీట్లు అంతర్జాతీయ స్థాయిలో కేటాయించు ఉంటుందన్నారు.



ఇందులో అత్యంత విద్యాబోధనతో పాటు ప్రాచీనంగా క్రమశిక్షణ, సంస్కృతి, సాంప్రదాయాలకు పెద్దపీట వేయడం జరుగుతుందన్నారు. గురుకులంలో ఇది ప్రత్యేకమైందన్నారు. ఒక్కొ తరగతిలో 30సీట్లు మాత్రమే ఉంటాయన్నారు. అరుణాచలంకు చెందిన స్వామీజీలు కూడా వస్తున్నారని వివరించారు. ఇలాంటి పాఠశాల ఏర్పాటుతో విద్యార్థుల్లో చక్కని క్రమశిక్షణ చోటు చేసుకుంటుందన్నారు. నేటి పరిస్థితుల్లో చదువు కోవడం వేరు, వారి ప్రవర్తన వేరన్నారు. ప్రపంచ వ్యాప్తంగా 70 పాఠశాలలు ఉన్నాయన్నారు. గురు కులం లో 150 గోవులతో గోశాల ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. గోవుల ఇచ్చే పాలతోనే విద్యార్థులకు పంపిణీచేస్తామన్నారు. విశాలంగా జలగం వెంగళరావు ఛారిటబుల్ ట్రస్టుతో ఎస్సీ,ఎస్టీ, బీసీలు స్టార్టర్స్ మోటార్లు అందిస్తున్నామన్నారు. తమ కుటుంబసభ్యులతోనే ఇవి సాగుతున్నాయన్నారు. నేటి పరిస్థితుల్లో రాజకీయాలు మారాయని ఆయన అభిప్రాయపడ్డారు. తాను కూడా ఉమ్మడి రాష్ట్రంలో రెండుసార్లు కేంద్రమంత్రిగా పనిచేశానన్నారు. తమిళనాడు, ఒడిస్సా, ఏపి, తెలంగాణాలలో సేవా కార్యక్రమాలు చేపట్టా మన్నారు. నేటి యువతకు ఏం సందేశం ఇస్తారని ప్రశ్నించగా నేటియువతలో మార్పు తీసుకువచ్చేందుకే ఈ గురుకులంను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈప్రాంతంలో గురుకులం ఏర్పాటు చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. శ్రీకాళహస్తిలో పిఆర్‌మాధవరావు కుటుంబసభ్యులతో ఎంతో సాన్నిహిత్యం ఉందన్నారు. కళ్యాణిడ్యాం నిర్మాణం చేపట్టింది కూడా తన తండ్రి హయాంలోనే అని గుర్తుచేశారు.

# ఉపాధ్యాయ బదిలీల్లో పైరవీలు, అక్రమాలు

## -ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి విమర్శ

**అమరావతి, జూలై14, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని విద్యాశాఖ కార్యాలయాలు వైఎస్సార్సీ కార్యాలయాలుగా మారిపోయాయని, జగన్ ప్రభుత్వం తప్పులమీద తప్పులు చేస్తూ విద్యారంగాన్ని భ్రష్టుపట్టించిందని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి విమర్శించారు.సాధారణ బదిలీల అనంతరం బ్లాక్ చేసిన పోస్టుల్లో వెంటనే ప్రభుత్వ ఉత్తర్వుల ద్వారా అక్రమ బదిలీలు జరపటం సరికాదన్నారు.. విద్యాశాఖలో దొడ్డిదారిన బదిలీలు అధికమయ్యాయని తెలిపారు. రాష్ట్రంలో వందల మందికి ప్రభుత్వ బదిలీ ఉత్తర్వులు వచ్చాయని, మరికొంతమంది బదిలీల కోసం పైరవీలు చేస్తున్నారని అన్నారు. దీనివల్ల సామాన్య ఉపాధ్యాయులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. మార్మూల ప్రాంతాల్లో పనిచేసే ఉపాధ్యా యుల సర్వీసు మొత్తం అక్కడే పనిచేయాల్సి వస్తోందన్నారు. ఇటీవల జరిగిన బదిలీలు, ఉద్యోగోన్నతుల్లో వివిధ పాఠశాలలకు వెళ్లిన ఉపాధ్యాయులకు క్యాడర్ స్ట్రెంగ్త్ సమస్యలతో జీతాలు చెల్లించటంలో తీవ్రజాప్యం ఏర్పడుతోందని అన్నారు. దీన్ని వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. బదిలీలు, ఉద్యోగోన్నతుల్లో దాదాపు 40శాతం మంది ఉపాధ్యాయులు ఈ నెల జీతాలు అందుకో లేక పోయారని అన్నారు. పిజిటీలుగా వెళ్లిన స్కూల్ అసిస్టెంట్లు రెండు నెలలుగా జీతం కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. డిఇఒ పూల్‌లో ఉన్న ఎల్‌పీలకు కూడ జీతాలు ఆలస్యం అవుతున్నాయని పేర్కొన్నారు. ప్రాథమికోన్నత పాఠశాలల నుంచి ఉన్నత పాఠశాలలుగా మారిన పాఠశాలలకు డిడిఓ కోడ్స్ లేని కారణంగా వారికి జీతాలు ఆలస్యం అవుతున్నాయని పేర్కొన్నారు. తక్కువ మంది విద్యార్థులున్న ఉన్నత పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయుల పోస్టులను తొలగించిన కారణంగా ఆ పాఠశాలల్లోని ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించే మార్గదర్శకాలు ఇవ్వాలన్నారు.

# నేటి ఉదయం 8.30 గంటలకు బిఎస్ రావు అంతిమయాత్ర

**హైదరాబాద్, జులై 14,ప్రభాతవార్త:** భారత విద్యారంగ దిగ్గజం శ్రీచైతన్య విద్యాసంస్థల అధినేత డాక్టర్ బిఎస్ రావు గురువారం హైదరాబాద్‌లో హార్ట్ అటాక్‌తో కన్ను మూయటం యావత్ విద్యాలోకాన్ని దిగ్భ్రాంతికి గురి చేసిన విషయం తెలిసిందే. అదే రోజు ఆయన పార్థివ దేహాన్ని విజయవాడ తాడిగడప శ్రీచైతన్య మెయిన్ క్యాంపస్‌కు తరలించి సందర్శనార్థం ఉంచారు. ఆ మహోన్నత వ్యక్తికి నివాళులు అర్పించ డానికి రాజకీయ ప్రముఖులు, విద్యా, వ్యాపారవేత్తలతో పాటుఉ పలు రంగాలకు చెందిన ప్రముఖులు తరలివచ్చారు. బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందితోపాటు అశేష ప్రజానీకం తాడిగడప విచ్చేసి శ్రద్ధాంజలి ఘటిస్తున్నారు. ఈ రోజు అమెరికా నుంచి ఆయన చిన్న కుమార్తె సీమ విజయవాడ చేరుకోవడంతో ఆయన అంతిమయాత్రను శనివారం ఉదయం 8.30 గంటలకు ప్రారంభిస్తున్నట్టు ఈ అంతిమ యాత్ర విజయవాడ తాగిగడప శ్రీచైతన్య మెయిన్ క్యాంపస్ నుంచి ప్రారంభమై ఈడుపుగల్లులోని వ్యవసాయక్షేత్రం వరకు కొనసాగుతుందనీ.. అక్కడే అంతిమ సంస్కారాలు జరుగుతాయని కుటుంబసభ్యులు తెలిపారు.

# నకిలీ ప్రచారం చేసే ఏ ఒక్కరిని వదిలిపెట్టను

## తెలుగుదేశం పై సాగుతున్న విషప్రచారం కుట్రలకి చెక్ పెడతాను

## పోతుల సునీత,గుర్రంపాటి దేవేందర్ రెడ్డిలపై చెరో రూ.50కోట్ల దావా : నారా లోకేష్

**మంగళగిరి, జూలై 14, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ లక్ష్యంగా నలభైఏళ్ళుగా సాగుతున్న నిరాధార ఆరోపణలు,అసత్యాల ప్రచారానికి టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చెక్ పెడతానన్నారు.వైసీపీ సోషన్ మీడియా కో-ఆర్డినేటర్,ఏపి ఫారెస్టు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్,ఏపి ప్రభుత్వ చీఫ్ డిజిటల్ డైరెక్టర్ గుర్రంపాటి దేవేందర్‌రెడ్డి,వైసీపీ ఎమ్మెల్సే పోతుల సునీతలపై మంగళగిరి మెజిస్ట్రేట్ కోర్టులో క్రిమినల్ కేసులు దాఖలు చేసిన లోకేష్,శుక్రవారం వాంగ్మూలం నమోదుకి హాజరయ్యారు.అనంతరం మంగళగిరి టిడిపి కార్యాలయం ఎంఎస్ఎస్ భవన్‌లో మీడియాతో మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం 2008లో నా చదువు,ఫీజులై అడ్డగోలు ఆరోపణలుచేశారు.కాలేజీ ఫిజు చెల్లించిన మాబ్యాంక్ ఖాతాల వివరాలు,రశీదుదు ఆధారాలతో సహ నిరూపించామన్నారు.అంతటితో ఆగని కాంగ్రెస్ నేతలు మా వ్యక్తిగత జీవితంపై ఆరోపణలు గుప్పించారని,నాకు రెండోపెండ్లి అయ్యిందని,ఇంకో అబ్బాయి ఉన్నాడని,దారుణమైన ఫేక్ ప్రాపగాండ చేశారన్నారు.తాను ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చిన నాటి నుంచి వైకాపా బాడీ షేమింగ్ చేస్తూ,లేని ఫోటోలు మార్ఫింగ్ చేశారని



విమర్శించారు.తన విద్యాభ్యాసమంతా ఇంగ్లీషు మీడియంలో సాగడంతో తెలుగు మాట్లాడేటప్పుడు అటు ఇటు ఒక పదం అనడంవల్ల వాటినే భారీ ఎత్తున ట్రోలింగ్ చేశారని,దారుణమైన భాషతో నన్ను అవమానించారని ఆవేదన వ్యక్తంచేశారు.టిడిపి సర్కారు అధికారంలోకి వచ్చాక స్కిల్ డెవలప్‌మెంట్,ఫైబర్‌నెట్,వెంకటేశ్వరస్వామి పింక్ డైమండ్,అమరావతి ఇన్ సైడర్ ట్రేడింగ్,ఐటి కంపెనీలకు వచ్చిన ఇన్సెంటివ్ కుంభకోణం పేరుతో వైకాపా ఆరోపణలు చేసిందని తెలిపారు.టిడిపి పాలనలో 6లక్షల కోట్ల అవినీతి జరిగిందని పుస్తకం వేసి 6పైసల అవినీతిని కూడా నిరూపించలేని వైకాపా ఇప్పుడు మరో మార్గంలో ఆరోపణలు ఆరంభించిందన్నారు.జగన్ దళితులకు ఏంపీకారని నేను ప్రశ్నిస్తే...దళితులు ఏం పీకుతున్నారని వీడియో మార్ఫింగ్ చేయడం వైకాపా విషప్రచారానికి పరాకాష్ట అని పేర్కొన్నారు.వైకాపా కోసం పేటిఎం బ్యాచులు చేస్తునన ఈ ఫేక్ ప్రాపగాండకు చెక్ పెట్టాలనే నిర్ణయించుకున్నానని చెప్పారు.వైకాపా నేతల తప్పుడు ప్రచారంపై క్రిమినల్,సివిల పరువునష్టం కేసులు వేస్తున్నానన్నారు.విశాఖ ఎయిర్‌పోర్టులో 25లక్షల చిరుతిండ్లు నేనే భోంచేశానని సాక్షి,డెకన్ క్రానికల్,వీక్ పత్రికల్లో వేయించారు.దీనిపై నోటీసులుపంపితే వీక్ పత్రిక క్షమాపణలు చెప్పగా సాక్షి,డెక్కన్ క్రానికల్ స్పందించలేదన్నారు.సాక్షిపై 75కోట్లు,డెక్కన్ క్రానికల్ పై 25కోట్లు పరువనష్టం దాఖలు చేశానన్నారు.వైకాపా ఎమ్మెల్సీ పోతుల సునీత వ్యక్తిగతంగా నాతండ్రి తల్లి, భార్య బ్రాహ్మణి దూషించడంతోపాటు నీతి నిజాయితీగా వ్యాపారాన్ని నడుపుతుంటే సారా వ్యాపారం చేస్తున్నారని,మా అమ్మ,బ్రాహ్మణి తాగుతారని చెప్పలేని భాషలో ఆరోపించారు.ఆమెకి నోటీసులు పంపితే తీసుకోకపోవడంతో రూ.50కోట్లకి క్రిమినల్ డిఫర్మేషన్ కేసు దాఖలు చేశారన్నారు.మా పిన్నమ్మ కంఠమనేని ఉమామహేశ్వరీ చావుకి నేనే కారణం అని వైసిపీ నేత గుర్రంపాటి దేవేంద్రరెడ్డి అనేక ఆరోపణలుచేశాడు.నాకు అక్కాచెల్లెళ్ళు లేరు,నా పిన్నమ్మ కూతుర్లే నా చెల్లెళ్ళు,వారి పెళ్ళిళ్ళు నా తల్లి ఒక బాధ్యతగా చేసింది. మా పిన్నమ్మపై ఆస్తికోసం దాడి చేశానని,సోషల్ మీడియాలో గుర్రంపాటి దేవేందర్ రెడ్డి పోస్టులు పెట్టాడు.తప్పుడు సర్వే నంబర్లతో తప్పుడు పోస్టులు నాపై పెట్టిన గుర్రంపాటి దేవేందర్ రెడ్డికి నోటీసులు పంపితే.పిరికి సన్నాసి అవి తీసుకోలేదని ఎద్దేవా చేశారు.అందుకే రూ.50కోట్ల పరిహారానికి పరువునష్టం కేసువేశాను.1982నుంచి ఎన్టీఆర్,చంద్రబాబు, నేను,నాకుటుంబంపైన పథకం చేస్తున్న ఈ విషప్రచారానికి చెక్ పెట్టాలని,సివిల్,క్రిమినల్ కేసులు దాఖలుచేస్తున్నానని వివరించారు.ఎటువంటి ఆధారాలు లేకుండా అసత్య ఆరోపణలు చేసేవారిని ప్రచురించేవారిని,ప్రసారం చేసే ఏ ఒక్క వైకాపా వాడిని,మీడియాను వదిలిపెట్టను అని హెచ్చరించారు.తాను ఏనాడు ఒక్క తప్పు చేయలేదు.జగన్ తన తండ్రి అధికారం అడ్డుపెట్టుకొని 43వేల కోట్లు దోచుకున్నాడు అందుకే ఆస్తులు ఈడి ఆటాచ్‌మెంట్లో ఉన్నాయన్నారు.జగన్‌పై మేముచేసిన ఆరోపణలు సిబిఐ నిరా ధరించింది.మాపై వైకాపా చేసిన ఆరోపణల్లో ఒక్కటి కూడా నిరూపించలేకపోయారని అన్నారు.

# మారుడు తండ్రి కామవాంఛకు బలైన మైనర్లు

## - ఏలూరు సమీపంలోని గ్రామంలో ఆలస్యంగా వెలుగుచూసిన వైనం - అయిదేళ్లుగా లైంగిక వేధింపులకు గురి - ఎస్పీ ప్రశాంతి ఆదేశాలతో తల్లి, మారు తండ్రి అరెస్ట్

**ప్రభాతవార్త-ఏలూరు** రోజు రోజుకు సమాజ పోకడలతో మహిళలకు భద్రత కరువవుతోందనడంతో ఎటువంటి సందేహం లేదు. మహిళలు, మైనర్ బాలికల రక్షణకు ప్రభుత్వం అనేక రక్షణ చట్టాలు తీసుకువస్తున్నప్పటికీ లైంగిక వేధింపులు ఆగడం లేదు. తండ్రి స్థానంలో వున్న సదరు మారుడు తండ్రి వరుసకు కుమార్తెలైన ఇరువురు మైనర్లపై తల్లి ప్రోత్సాహంతోనే గత ఐదు సంవత్సరాలుగా లైంగిక వేధింపులకు పాల్పడి శారీరకంగా లోబర్చుకుని ఇరువురు మైనర్లను గర్భవతులు చేసిన సంఘటన తీవ్ర చర్చనీయాంశమైంది. ఎట్టకేలకు సమాచారం అందుకున్న ఏలూరు జిల్లా ఎస్పీ డి.మేరి ప్రశాంతి ఆదేశాల మేరకు ఏలూరు డిఎస్పీ శ్రీనివాసులు ఆధ్వర్యంలో దిశ పోలీస్ స్టేషన్ సిఐ ఇంద్ర శ్రీనివాస్ సదరు మారుడి తండ్రితో పాటు మైనర్ల తల్లిని సైతం అరెస్ట్ చేశారు. సభ్య సమాజం తలదించుకునే విధంగా చోటు చేసుకున్న ఈ సంఘటనతో ఇటు మహిళా సంఘాలు అటు ప్రజాసంఘాలు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నాయి. ఈ కేసుకు సంబంధించి దిశ పిఎస్ సిఐ ఇంద్ర శ్రీనివాస్ తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. ఏలూరు జిల్లాలోని నూజివీడు సబ్ డివిజన్ పెదపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో గల వట్లూరు పంచాయతీకి చెందిన ఒక గ్రామానికి చెందిన పుట్టా సతీష్ పవన్ కుమార్‌కు విశాఖపట్నంకు చెందిన పట్టా విజయలక్ష్మికి 2010వ సంవత్సరంలో రెండవ వివాహమైంది. వాస్తవానికి విజయలక్ష్మికి 2004వ సంవత్సరంలో వేరొక వ్యక్తితో వివాహం జరిగిన అనంతరం భార్య,భర్తలిద్దరూ జీవనోపాధి నిమిత్తం రాజమండ్రికి మకాం మార్చారు. అయితే రాజమండ్రిలో జీవనం సాగిస్తున్న సమయంలో విజయలక్ష్మికి మొదటి భర్తతో ఇరువురు కుమార్తెలు కలిగారు. తదనంతరం 2007వ సంవత్సరంలో విజయలక్ష్మి మొదటి భర్త మృతి చెందాడు. దీంతో వరుసకు బావ అయిన పుట్టా సతీష్‌కు సమాచారం అందడంతో ఆమెకు అండగా నిలిచి 2010వ సంవత్సరంలో అధికారికంగా విజయలక్ష్మిని రెండవ వివాహం చేసుకున్నాడు. వివాహానంతరం విజయలక్ష్మి, ఆమె కుమార్తెలను తీసుకువచ్చి ఏలూరు సమీపంలో సతీష్ కాపురం పెట్టాడు. అయితే గత ఐదేళ్ళ క్రితం పెద్ద కుమార్తెపై కన్నేసిన మారుడు తండ్రి సతీష్ ఆమెపై లైంగిక వేధింపులకు పాల్పడేవాడు. సతీష్ చేస్తున్న అఘాయిత్యాలకు మైనర్ల తల్లి విజయలక్ష్మి కూడా సహకరిస్తుండటంతో సతీష్ మారుడు తండ్రి అనే విషయాన్ని మరచి పెద్ద కుమార్తెను శారీరకంగా లోబర్చుకుని పలుమార్లు అత్యాచారానికి పాల్పడ్డాడు. ఇలా ఐదు సంవత్సరాలుగా పెద్ద కుమార్తెపై అత్యాచారాచానికి పాల్పడుతూనే చిన్న కుమార్తెపై కూడా గత మూడేళ్ళుగా అత్యాచారానికి పాల్పడుతున్నాడు. దీంతో 17 సంవత్సరాల పెద్ద కుమార్తె 2021వ సంవత్సరంలో ఒక ఆడబిడ్డకు జన్మనిచ్చింది. తదనంతరం 2022వ సంవత్సరంలో 16 సంవత్సరాల రెండవ కుమార్తె కూడా ఒక మగ శిశువుకు జన్మనివ్వగా పురిట్లోనే ఆ బిడ్డ మృతి చెందింది. ఇదంతా బయట ప్రపంచానికి తెలియనివ్వకుండా ఎంతో పకడ్బంధీగా తన నీచమైన కార్యకలాపాలను సతీష్ సాగిస్తున్నాడు. ఈ తరుణంలో ఈ అమానవీయ సంఘటన గురించి సమాచారం అందుకున్న ఎస్పీ డి.మేరి ప్రశాంతి ఆదేశాల మేరకు దిశ పోలీసులు పకడ్బంధీగా మారుడు తండ్రి సతీష్‌ను, తల్లి విజయలక్ష్మిని శుక్రవారం అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.



శుక్రవారం సాయంత్రం విజయవాడలో శ్రీచైతన్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ బిఎస్ రావు భౌతకకాయాన్ని సందర్శించి నివాళులర్పిస్తున్న టిడిపి అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు

# మద్యనిషేధం పేరుతో కోట్ల గడిస్తున్న సర్కార్

**తణుకు(గణపవరం)ప్రభాతవార్త.** మద్య నిషేధమని కోట్లు గడిస్తూ,రైతులను మోసం చేసిందని పవన్‌కళ్యాణ్ విమర్శించారు.శుక్రవారం తణుకులో జరిగిన వారహి యాత్ర జరిగింది.ఈ కార్యక్రమంలో జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ మాట్లడుతూ వైసిపి అధికారంలోకి వచ్చాక 60రూ.లు ఉన్న మద్యం 160రూ.లకు పెరిగిందని అన్నారు.మద్యం ధరలు పెంచి పేదల కడుపుకోడుతున్నారని అన్నారు.ఈ ప్రభుత్వం వచ్చాక 3లక్షల బెల్టు షాపులు పెరిగాయని అన్నారు.మహిళలు జగన్ పాలనలో 3172 మంది హత్యచారానికి గురైయారని అన్నారు.ఈ రాష్ట్రం మహిళ హోం మంత్రి ఏమి చేస్తోందని అన్నారు.జగన్ వచ్చాక నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి పోయాయన్నారు.రాష్ట్రం నుండి గంజాయి రవాణా అవుతుందని నివేదికలు వస్తున్నాయని అన్నారు.మహిళ వాలంటీర్ల కడుపుకోడుతున్నారని అన్నారు.తప్పు చేసిన వారు జైలుకు వెళ్ళండం తప్పదని అన్నారు.టిడ్కో గృహాల నిధులు బడ్జెట్లో చూపలేదన్నారు.జగన్ అవినీతిపై పోరాడుతున్నా అని అన్నారు.కాలువలు ఆధునికరణను ఈ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని అన్నారు.రైతు పండించిన పంటను సైతం రైతులను ఈ ప్రభుత్వం దోచుకోంటుందని అన్నారు.ఉద్యోగులను సిపిఎస్ రర్దు చేస్తామని మోసం చేసిందని అన్నారు.పంచాయితీ నిధులు సర్పంచ్‌లు ఇవ్వకుండా మోసం చేసిందని అన్నారు.వాలంటీర్ల.సచివాలయ నిధులు మళ్లించడంపై కోర్టుకు వెళుతున్నామని అన్నారు.సినిమాల్లో రోజుకు రెండు కోట్లు సంపాందిస్తాని అన్నారు.అంత సంపాదన వద్దని ఆంధ్ర ప్రజలకోసం పోరాడుతున్నామని అన్నారు.తణుకు ఎమ్మెల్యే అభ్యర్థి విడివాడరామచంద్రరావుఅని అన్నారు.ప్రజలలో వచ్చే చైతన్యం వస్తుందని తణుకులో జనసేన జెండా ఎగురవేస్తామని అన్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో రైల్వేలో వాణిజ్య విభాగం అధికారుల బదలీలు

**గుంతకల్లు రైల్వే, జులై 14 ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాల్లోని, దక్షిణ మధ్య రైల్వే వాణ్య విభాగం అధికారులకు బదిలీలు, పదోన్నతులతో స్థాన చలనం కల్పిస్తూ సంబంధిత ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. గుంతకల్లు డివిజన్‌లో 1సిఎంగా పనిచేస్తున్న ఎస్ఎస్‌పిరెడ్డిని విజయవాడ డివిజన్‌కు, బదిలీ చేశారు. ఆయన స్థానంలో ప్రస్తుతం సికింద్రాబాద్‌లో సిసిఐగా పని చేస్తున్న పి.రవిని గుంతకల్లు ఎసిఎంగా నియమించారు. కాగా నాందేడ్ డివిజన్‌లో ఎసిఎంగా పని చేస్తున్న మోసెస్ క్రిష్టియన్‌ను గుంటూరు డివిజన్‌కు బదిలీ చేశారు. ఆయన స్థానంలో హైదరాబాద్‌లో సిటిఐగా పని చేస్తున్న పిఆర్‌కె రాజును నాందేడ్ డివిజన్‌లో ఎసిఎంగా నియమించారు. వీరితోపాటు గ్రూప్-సి క్యాడర్‌లో వివిధ హోదాల్లో పనిచేస్తున్న పలువురికి గ్రూప్-బి పదోన్నతి కల్పించి జోన్ పరిధిలో ఉన్న ఖాళీలను సర్దుబాటు చేశారు.

# వేధింపులు తాళలేక భర్తను హత్య చేసిన భార్య


## - పోలీసుల ముందు లొంగిపోయిన నిందితురాలు

అయినవిల్లి, జూలై 14, (ప్రభాతవార్త) : తాగొచ్చి చిత్రహింసలు పెడుతున్న భర్తను భరించలేక కడతేర్చిందో భార్య. మద్యానికి బానిసై నిత్యం వేధింపులకు గురి చేస్తుండటంతో ఆ భర్త వేధింపులు భరించలేక విసిగిపోయి, తట్టుకోలేని భార్య భర్తను చెంబుతో కొట్టి దారుణంగా హతమార్చింది. ఈ ఘటన అంబేడ్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండలం అయినవిల్లి లంక గ్రామంలో గురువారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. ఈ ఘటనపై స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇసుకపట్ల రామకృష్ణ (34)కు సత్యనారాయణమ్మకు గత 15 సంవత్సరాల క్రితం వివాహం అయ్యింది. వీరికి కుమార్తె,కుమారుడు ఉన్నారు. కుమార్తె పదవ తరగతి చదువుతోంది. కుమారుడు వికలాంగుడు కాగా చదుకుకుంటున్నారు. రామకృష్ణ మద్యానికి బానిస కావడంతో వారి కాపురంలో కలహాలు మొదలయ్యాయి. ఇద్దరు చీటికి.. మాటికీ గొడవలు పడేవారు. ఒకానొక దశలో వారి కాపురం విడాకుల వరకు వెళ్లింది. ఈ నేపథ్యంలో ఇరువురు కుటుంబాల గ్రామ పెద్దలు వారిరువురి మధ్య గొడవలను సమర్థించడంతో కాపురం సజావుగా సాగుతుంది. అయినా రామకృష్ణ మద్యం సేవించడం మానలేదు. తరచూ ఇంట్లోనూ, వీధిలోనూ గొడవలు పడేవాడు. ఈ నేపథ్యంలో రామకృష్ణపై పలు కేసులు కూడా నమోదు చేసినట్లు పోలీసులు తెలుపుతున్నారు. కాగా గురువారం రాత్రి పీకలదాకా మద్యం సేవించి ఇంటికి వచ్చిన రామకృష్ణ అర్ధరాత్రి సమయంలో తన పిల్లలు పడుకున్న మంచంపై బట్టలు విప్పి మూత్రం పోసి అసభ్యంగా ప్రవర్తించాడు. ఈ నేపథ్యంలో రామకృష్ణకు, భార్య సత్యనారాయణమ్మకు మధ్య వాగ్వివాదంతో పాటు గలాట జరిగింది. దీంతో విసిగిపోయిన భార్య సత్యనారాయణమ్మ చెంబుతో భర్త రామకృష్ణ తలపై బలంగా కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడని తెలిపారు. స్థానికులు సమాచారం మేరకు ఘటనా స్థలికి చేరుకున్న అయినవిల్లి ఎస్సై ఎస్.నాగేశ్వరరావు, సిఐ ప్రశాంత్‌కుమార్ ఘటనా స్థలానికి చేరుకుని హత్యకు గల కారణాలపై విచారణ చేపట్టారు.

సిఐ ప్రశాంత్‌కుమార్ పర్యవేక్షణలో ఎస్సై నాగేశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కాగా నిందితురాలు సత్యనారాయణమ్మతో పాటు మృతుడు రామకృష్ణ తల్లిదండ్రులు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. హతుడు రామకృష్ణ తల్లి సత్యవతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నాగేశ్వరరావు తెలిపారు.

# రాష్ట్రంలో ఉపాధ్యాయుల ఖాళీలు గుర్తించి భర్తీ చేస్తాం :మంత్రి బొత్స సత్యనారాయణ

**విజయవాడ,జూలై14,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఉపాధ్యాయుల ఖాళీల వివరాలు తెలుసుకుంటున్నామని ఏపీ విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు.ఈ ప్రక్రియ పూర్తి చేసి,వెంటనే ఖాళీలను భర్తీ చేయాలనేది ప్రభుత్వ విధాన నిర్ణయం అన్నారు.ప్రభుత్వం నిధులను దారి మళ్ళిస్తుందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు వ్యాఖ్యానించడంపై తీవ్రంగా స్పందించారు.ఎవ్వరు డబ్బులు,ఎవరు దారి మళ్ళిస్తున్నారని? అన్నారు.ప్రజల కోసం,వారి జీవన ప్రమాణాలతో మెరుగుపరిచేందుకు ప్రజలకు వివిధ పథకాల ద్వారా నిధులు అందిస్తున్నామన్నారు.ఇందులో దారి మళ్ళింపు ఎంటీ అచ్చెన్ననాయుడు తెలివి తక్కువ తనంతో మాట్లాడుతున్నారన్నారు.అచ్చెన్న టీడీపీ అధికారంలో ఏం చేసారో చెప్పుకోవాలన్నారు.,ఇటువంటి పనికి మాలిన



విమర్శలు చేయడం అచ్చెన్నకు సరికాదన్నారు.వారి హయంలో ప్రభుత్వం నిధులు దోచుకునితిన్నారన్నారు.165 రోజులు కాదు,660 రోజులైన చంద్రబాబ సీఎం కాలేరన్నారు.తెలంగాణా విద్యావ్యవస్ధపై ఇటీవల చేసిన విమర్శలకు కట్టుబడి ఉంటామన్నారు.దీనిపై తెలంగాణా మంత్రులపై వ్యాఖ్యలపై తన స్పందన రెండ్రోజుల తరువాత మాట్లాడుతానని మంత్రి బొత్స సత్యనారాయణ చెప్పారు.చంద్రబాబు ఎన్ని కువిమర్శలు చేసినా.ఎందరు పవన్ కల్యాణ్‌లను వెంట పెట్టుకుని వచ్చిన సీఎం జగన్ ప్రభుత్వాని ఢోకా లేదన్నారు,విద్యారంగంలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంస్కరణలకు మంచి ఫలితాలు సాధిస్తున్నాయనా న్నరు.జాతీయ,అంతర్జాతీయ ప్రమాణాలతో మన విద్యా విధానం ఉందన్నారు.

# పోలవరం నిర్వాసిత సమస్యపై ఢిల్లీలో ధర్నా

## - వైఎస్సార్సీ టిడిపి, జనసేనకి వ్యతిరేకంగా రాజకీయ ప్రచారోద్యమం: సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.నివాస్‌రావు



**అనంతపురం, జులై 14 ప్రభాతవార్త బ్యూరో:** పోలవరం నిర్వాసితులకు పరిహారమివ్వాలని కోరుతూ పార్లమెంట్ శీతాకాల సమావేశాల సందర్భంగా ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ధర్నా నిర్వహించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సమావేశాల్లో నిర్ణయించినట్లు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు తెలిపారు. అనంతపురంలో మూడు రోజులుగా జరుగుతున్న సిపిఎం రాష్ట్ర కమిటీ సమావేశాలు శుక్రవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా మూడు రోజులపాటు జరిగిన చర్చల్లో తీసుకున్న నిర్ణయాలను ఆయన ఆఖరి రోజైన శుక్రవారం మీడియాకు వెల్లడించారు. ఇందులో పోలవరం నిర్వాసితుల సమస్యపై చర్చించినట్లు తెలిపారు. నిర్వాసితులకు పరిహారం అందివ్వడానికి అవసరమైన రూ.33 వేలకోట్లను మంజూరు చేయాలని కోరుతూ పార్లమెంట్ శీతాకాల సమావేశాల సందర్భంగా ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ధర్నా చేయాలని నిర్ణయించినట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు ఆ నిధులను రాబట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వము కేంద్రంపైన ఒత్తిడి పెంచాలని డిమాండ్ చేశారు. దీని కోసమై ఐక్యంగా కూడా పోరాటం సాగిస్తామని వివరించారు. ఇక మత్స్య బిజెపి, దానికి మద్దతుగా నిలుస్తున్న వైసిపి, టీడీపీ, జనసేన పార్టీలకు వ్యతిరేకంగానూ సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో రాష్ట్ర వ్యాప్తంగా రాజకీయ ప్రచారోద్యమాన్ని చేపట్టాలని ఈ కమిటీ సమావేశంలో నిర్ణయించినట్లు తెలిపారు. యుసిసి పేరుతో బిజెపి మతపరమైన విద్వేషాన్ని రెచ్చగొట్టే విధంగా వ్యవహరిస్తుంటే రాష్ట్రంలోను పై మూడు ప్రధాన పార్టీలు మౌనంగా ఉన్నాయని చెప్పారు. ఈ పార్టీల వైఖరులను కూడా ఈ రాజకీయ ప్రచారోద్యమంలో ప్రజలకు వివరిస్తామని పేర్కొన్నారు. ఇక మూడవ అంశంగా అక్రమంగా అన్యాక్రాంతమైన అసైన్డ్ భూములపై తమ పోరాటం ఉంటుందని తెలిపారు. రాష్ట్ర మంత్రి వర్గం అసైన్డ్ భూముల విషయంలో చేసిన నిర్ణయం పేదల కంటే పెద్దలకు, అక్రమార్కులకు ఎక్కువ ప్రయోజనం చేకూరే విధంగా ఉందని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా ఐదారు లక్షల ఎకరాలు భూ స్వాములు, రియల్టర్లు, దురాక్రమణ దారుల వద్ద ఉన్నాయన్నారు. వాటన్నింటి స్వాధీనం చేసుకుని నిజమైన లబ్ధిదారులకు అందివ్వాలని డిమాండ్ చేశారు. వాలంటీర్ల వ్యవస్థను ప్రజా సంక్షేమానికి ప్రజలకు చేర్చేదిగా కాకుండా రాజకీయంగా ఉపయోగించుకోవాలని చూడడమే సరైంది కాదని అన్నారు. సచివాలయాలను పంచాయితీల పరిధిలోకి తీసుకొచ్చి వాటికి అధికారాలు, విధులివ్వాలని డిమాండ్ చేశారు. సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎం.ఎ.గఫూర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో అంగన్‌వాడీలు చేపట్టిన ఉద్యమానికి మద్దతు తెలుపుతూ రాష్ట్ర కమిటీ నిర్ణయం చేసినట్లు తెలిపారు. అంగన్‌వాడీలు, ఆ సంఘం నాయకులతో రాష్ట్ర ప్రభుత్వం చర్చలు జరిపి పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. పురందేశ్వరి రాష్ట్రానికి జరిగిన అన్యాయంపైన మాట్లాడాలి.. కొత్తగా బాధ్యతలు చేపట్టిన బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి రాష్ట్రానికి జరిగిన అన్యాయంపైన మాట్లాడాలని డిమాండ్ చేశారు.

విశాఖ, ప్రత్యేక హోదా, వెనుకబడిన ప్రాంతాలకు నిధులు వీటిని రాష్ట్రానికి సాధించుకోవడం ఒరగబెట్టిన ఏమీ ఉంటుందని ఎద్దేవా చేశారు. విభజన హామీలు అమలు చేయాలని కేంద్రానికి ఆ పార్టీ నేతలు అడిగితే నిధులు రాష్ట్రానికి తెప్పించే ప్రయత్నం చేయాలన్నారు. ఇక ఉద్యోగులు ఓపిఎస్ (పాతపెన్షన్) విధానం కావాలని కోరుకుంటే రాష్ట్ర ప్రభుత్వం జిపిఎస్ పేరుతో కొత్తది తీసుకొస్తామంటోందన్నారు. ఈ జిపిఎస్ త్రిశంకు స్వర్గం వంటిదని పేర్కొన్నారు. ఉద్యోగుల డిమాండ్ చేస్తున్న ఓపిఎస్‌కే సిపిఎం మద్దతు తెలుపుతోందన్నారు. దీనికై వారు చేపట్టే ఉద్యమానికి మద్దతు కూడా ఇస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్ పాల్గొన్నారు.

# పోలీస్ వ్యవస్థ ఉన్నది ప్రజల కోసమా వైఎస్సార్సీ నేతల కోసమా?

## - డిజిపికి జనసేన జిల్లా అధ్యక్షుడు డా॥పసుపులేటి హరిప్రసాద్ ప్రశ్న

**తిరుపతి ప్రెస్‌క్లబ్, జులై 14 ప్రభాతవార్త:** గత కొంత కాలంగా శ్రీకాళహస్తి పట్టణంలో సిఐ అంజూ యాదవ్ ప్రవర్తిస్తున్న తీరు దారుణమని,పోలీస్ వ్యవస్థ అనేది రాష్ట్ర ప్రజల కోసం పని చేయాలా? లేకుంటే కేవలం వైసిపి నేతల కోసం మాత్రమే పని చేస్తుందా? అని జనసేన పిఏసి సభ్యుడు,ఉమ్మడి చిత్తూరు జిల్లా ఇన్‌ఛార్జ్ డా॥పసుపులేటి హరిప్రసాద్ రాష్ట్ర డిజిపిని సూటిగా ప్రశ్నించారు. శుక్రవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన జనసేన నాయకుడు,జాతీయ మీడియా ఇన్‌ఛార్జ్ అజయ్‌కుమార్‌తో కలిసి మాట్లాడుతూ రెండు రోజుల క్రితం శ్రీకాళహస్తిలో శాంతియుతంగా ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తున్న జనసైనికులపై స్థానిక సిఐ అంజూ యాదవ్ ప్రవర్తించిన తీరు అమానుషమని మండిపడ్డారు.జనసేన శ్రీకాళహస్తి ఇన్‌ఛార్జ్ కోట వినుత,ఆమె భర్త చంద్రబాబులను పోలీసులు అక్రమంగా హౌస్ అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ జనసేన పిలుపు మేరకు కార్యకర్తలు,నాయకులు ఆందోళన కార్యక్రమం చేపట్టారు. అయితే సిఐ అంజూ యాదవ్ జిల్లా కార్యదర్శి కొట్టే సాయిపై దాడి చేసి కొట్టడం దుర్మార్గమన్నారు.గతంలో కూడా ఇదే సిఐ ఒక మహిళ పట్ల అమానుషంగా ప్రవర్తించిందని,గతంలో ఆమెను కొట్టిన పోలీసు ఉన్నతాధికారులు పట్టించుకోక పోవడంతోనే ఈమె ఈ విధంగా దాడులకు తెగబడుతోందని దుయ్యబట్టారు. ఇలాంటి పోలీసులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని,తక్షణం అంజూ యాదవ్‌ను సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఆమె వ్యవహార శైలిపై న్యాయ పోరాటానికి దిగుతామని,అలాగే మానవ హక్కుల సంఘానికి సైతం ఫిర్యాదు చేస్తామన్నారు.30 పోలీస్ యాక్ట్,144 సెక్షన్‌లు అమల్లో ఉన్నాయంటున్న పోలీసులు..తమ అధినేత పవన్‌కళ్యాణ్ దిష్టి బొమ్మలు దగ్ధం చేస్తుంటే ఎందుకు స్పందించలేదో సమాధానం చెప్పాలన్నారు.కొట్టే సాయిపై జరిగిన దాడిని జనసేన తరపున తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.తమ అధినేత దిష్టి బొమ్మను వైసిపి నాయకులు దగ్ధం చేస్తున్నప్పుడు పోలీసులు వారికి బందోబస్తు చేస్తున్నారు.అదే పని జనసైనికులు చేస్తే మాత్రం వారిపైన కఠినంగా వ్యవహ రిస్తూ, కఠినమైన కేసులు పెట్టి వేధించడం ఎంత వరకు సమంజస మన్నా రు. రాబోయేది జనసేన ప్రభుత్వమని గుర్తు పెట్టుకుని వ్యవహరిస్తే మంచిదని పోలీసులకు సూ చించారు. ఆఖరుగా ఆయన మాట్లాడుతూ ఈరోజు మానవ హక్కుల కమిషన్ నుండి సిఐ అంజూ యాదవ్‌కు నోటీసు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న డా॥పసుపులేటి హరిప్రసాద్

రావడం ఆనందంగా ఉందన్నారు.సమావేశంలో జనసూన గౌరవాధ్యక్షుడు కృష్ణయ్య,తిరుపతి పట్టణ అధ్యక్షుడు రాజారెడ్డి,శ్రీకాళహస్తి ఇన్‌ఛార్జ్ కోట వినుత,చంద్రబాబు,జిల్లా కార్యదర్శులు ఆనంద్,బాటసారి, జనసైనికులు ముక్కు సత్యవంతుడు,కొండా రాజమోహన్,రాజేష్ ఆచారి, కిరణ్‌కుమార్, మనోజ్‌కుమార్, ఎస్‌కె.గౌస్‌బాషా, మోహిత్,బాలాజి,ఇంద్ర తదితరులు పాల్గొన్నారు.

# నవరత్నాల ద్వారా వందశాతం లబ్ధి చేకూరాలి

## జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి గుమ్మనూరు జయరాం

**శ్రీసత్యసాయిజిల్లా,జులై 14, ప్రభాతవార్త ప్రతినిధి:** నవరత్నాలు పథకాల ద్వారా అర్హులైనవారందరికీ వంద శాతం లబ్ధి చేకూరాలని శ్రీసత్యసాయి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి గుమ్మనూరు జయరాం అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని స్పందన సమావేశ భవనం నందు పుట్టపర్తి నియోజకవర్గ అభివృద్ధిపై మంత్రి గుమ్మనూరు జయరాం అధ్యక్షతన జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి, జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బోయగిరజమ్మ, జాయింట్ కలెక్టర్ టి.ఎస్.చేతన్, డిఆర్‌ఓ కొండయ్య, ఎడిసిసి బ్యాంక్ ఛైర్‌పర్సన్ లిఃత, పుడా ఛైర్ పర్సన్ లక్ష్మినరసమ్మ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి జయరాం మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పుట్పటర్తి నియోజకవర్గ అభివృద్ధి సమీక్షా సమావేశం నిర్వహించి అధికారులు తమ దృష్టికి వచ్చే సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకుచర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలందరికీ మేలు చేసేందుకు తమ ప్రభుత్వం ఉందని ముఖ్యమంత్రి చెప్పడం జరిగిందని అందుకు అనుగుణంగా అధికారులంతా పని చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో ఎక్కడా అవినీతి జరగకుండా చూడాలని, జిల్లా అభివృద్ధి కొరకు పారిశ్రామిక వేత్తలను మరియు ఎన్‌టిపిసి అధికారులతో జిల్లాలోని శాసన సభ్యుల అంగీకారంతో జిల్లా కలెక్టర్ సమక్షంలో తన ఆధ్వర్యంలో ఆగస్టు నెల నందు సమావేశం నిర్వహించాలన్నారు. మైన్స్ అధికారులు జిల్లా ప్లానింగ్ అధికారి, జిల్లా పరిశ్రమల అధికారులు సంయుక్తంగా కలసి అనంతపురం జిల్లాలో సిపిఓ సంప్రదించి మన జిల్లాకు రావాల్సిన నిధులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, సంబంధితఅధికారులను ఆదేశించారు. సిఎస్‌ఆర్‌ఫండ్‌నిధులపై త్వరితగతిన ప్రణాళికలు అమలు చేయాలన్నారు. సిఎస్‌ఆర్ నిధులద్వారా జిల్లాలోని పలు గ్రామాలను ఎస్‌సి కాలనీలో,గిరిజనుల కాలనీలను అభివృద్ధి చేయవచ్చని, నియోజకవర్గంలో 25 కోట్ల రూపాయలతో 412 సిసి రోడ్ల నిర్మాణం పనులు వేగవంతం చేయాలని, పుట్టపర్తి అండర్‌డ్రైనేజి స్కీమ్, అమృత పథకం ఫేస్-2 నందు, నల్లమాడ నందు ఆర్‌డబ్ల్యూఎస్ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పుట్టపర్తి శాసనసభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ, అధికారులు పేద ప్రజలకు సాయం అందించాలనే ఉద్దేశ్యంతో పని చేస్తున్నామని, అధికారులంతా వ్యక్తిగతంగా బాధ్యత తీసుకోవాలని, నియోజకవర్గ సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. నియోజకవర్గంలో 193 చెరువులకు నీరందించడం కొరకు భూసేకరణ చేయాలని, గాజుపల్లి,నల్లమాడ రిజర్వాయర్ నిర్మిస్తుండగా, భూసేకరణ పూర్తి చేసి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి పనులు చేపట్టాలన్నారు. ముదిగుబ్బ నుండి బుక్కపట్నం వరకు నిర్మిస్తున్న ఎన్‌హెచ్ 342రహదారి పనులు అక్టోబర్ నాటికి పూర్తి కావాలని, ప్రతి 15 రోజులకు ఒకసారి దీనిపై సమావేశం నిర్వహించాలని, ఎన్‌హెచ్716జి రహదారిలో భాగంగా జంక్షన్‌ల ఏర్పాటు కోసం స్థలసేకరణ చేయాలన్నారు. లోవోల్టేజి కారణంగా విద్యుత్‌మోటార్లు కాలిపోతున్నాయని, వచ్చే అక్టోబర్ నాటికి వేగంగా జగరాజుపల్లి, టి.కుంట్లపల్లి, నల్లమాడ వెస్ట్‌గేట్ సబ్‌స్టేషన్‌లు పూర్తి చేయాలని ఇందు కోసం భూమిని గుర్తించాలన్నారు. పుట్టపర్తి జిల్లా కేంద్రం కావడంతో ఇక్కడ 220కెవి సబ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని, జిల్లా కేంద్రంలో నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలన్నారు. నియోజకవర్గంలో మండలానికి 300 నుండి 400 విద్యుత్ పోల్స్ ఏర్పాటు చేయాలని, ఓడి చెరువులో ఏర్పాటు చేస్తున్న 132కెవి సబ్‌స్టేసన్ యుద్ధ ప్రాతిపదిక పూర్తి చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు మాట్లాడుతూ, పుట్టపర్తి నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడం, అభివృద్ధి పనులు చేపట్టడంలో వచ్చే ఒకట్రెండు నెలల్లోగా పురోగతి చూపించాలని, సమీక్షా సమావేశంలో ఇన్‌చార్జ్ మంత్రి, ఎమ్మెల్యే అందించిన సూచనలు, సలహాలను అధికారులు పాజిటివ్‌గా తీసుకోవాలన్నారు. వచ్చే సమావేశం నాటికి అభివృద్ధిలో పురోగతి చూపించాలని, సబ్ స్టేషన్ ఏర్పాటు, ఉపాధిపనులు, కృషి విజ్ఞాన కేంద్రాలకు కేటాయింపు, తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. విద్యుత్ శాఖలో కొత్తగా 971 విద్యుత్‌ఫోల్‌లు మంజూరుకాగా, వాటిని వెంటనే అవసరమైన చోట ఏర్పాటు చేయాలని, జిల్లా కేంద్రంలో 220 కెవి సబ్‌స్టేషన్ ఏర్పాటుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపాలన్నారు. హౌసింగ్ క్రింద జిల్లాలో ప్రాధాన్యత ప్రకారం ఇళ్ళ నిర్మాణం వేగవంతంగాచేపట్టాలని, సమావేశంలో వచ్చిన సమస్యలపై క్షేత్రస్థాయిలో సమీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. సమస్యల పరిష్కారానికి వేగవంతంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్‌చార్జ్‌మంత్రికి కలెక్టర్‌నంది విగ్రహాన్ని అందించి సత్కరించారు. ఈ సమావేశంలో ఆర్‌డిఓలు భాగ్యరేఖ, రాఘవేంద్ర, సిపిఓ విజయ్‌కుమార్, హౌసింగ్ పిడి చంద్రమౌళి రెడ్డి, పిఆర్ ఎస్‌ఇ గోపాల్ రెడ్డి, జిల్లా వ్యవసాయాధికారి సుబ్బారావు, డిఆర్‌డిఓ పిడి నరసయ్య, డిపిఓ విజయ్‌కుమార్, పట్టు పరిశ్రమ శాఖ జెడి పద్మమ్మ, డ్వామా పిడి రామాంజినేయులు, సోషల్ వెల్ఫేర్ శివరంగ ప్రసాద్, బిసి వెల్ఫేర్ డిడి నిర్మలజ్యోతి, గ్రామ, వార్డు సచివాలయాల నోడల్ ఆఫీసర్ శివారెడ్డి, నియోజకవర్గ తహశీల్దార్‌లు, ఎంపిడిఓలు, ఆ శాఖ డిఇలు, ఎఇలు, నియోజకవర్గ మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతం పవిత్రమైన భాష

≫ పాల్గొని ప్రసంగించారు. సంస్కృతం ప్రపంచంలోని పురాతన భాషల్లో ఒకటని, జాతీయ సంస్కృత విశ్వవిద్యా లయం ,మైసూర్‌లోని సంస్కృతి ఫౌండేషన్‌ల సహకారంతో జాతీయ సంస్కృత సదస్సును నిర్వహించేందుకు ఆధ్యాత్మిక నగరం తిరుపతిని వేదికగా ఎంచుకోవడం అభినందనీయమన్నారు. ఆజాదీకాఅమృత్ మహోత్సవ్‌లో భాగంగా జాతీ య సంస్కృత సమ్మేళనం నిర్వహించి, సంస్కృత సాహిత్యం, భాష పునాది అంశంపై ప్రజల్లో అవగాహన పెంచడం దృష్టిలో నిర్వహిం చబడటం సంతోషమన్నారు. మూడురోజుల సదస్సులో పాలొన్న ప్రముఖ సంస్కృతపండి తులు, రచయితలు, కవులు,పరిశోధకులందరికీ అభినందనలు తలెఇపారు. మనరాజ్యాంగంలో భారతదేశం యొక్క 22వ అధికారిక భాషలలో ఒకటిగా సంస్కృతం పేర్కొనబడిందన్నారు. హిందీ,కన్నడ, మళయాళం వంటి ఇతర భారతీయ భాషలపై సంస్కృతం ప్రధాన ప్రభా వాన్ని చూపిందన్నారు. నేటికీ కర్నాటక, మధ్య ప్రదేశ్‌లోని ఐదు గ్రామాలకు సంస్కృతం ప్రధమ భాషగా ఉందన్నారు. చైనా,థాయ్‌లాండ్, శ్రీలంక, ఇండోనేషియా, మలేషియా ,ఫిలీప్పీన్స్ లో మాట్లాడే భాషలు సంస్కృతం ద్వారా విపరీ తంగా ప్రభావితమయ్యాయన్నారు. తిరుపతిలో శ్రీవేంకటేశ్వర వేదవిశ్వవిద్యాలయం, జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం సంస్కృతంలో రెండు ప్రసిద్ధ ఉన్నత విద్యాసంస్థలు ఉండటం గర్వకారణమన్నారు. విశ్వవిద్యాలయం లైబ్రరీలో 1,22,946 పుస్తకాలు, సంస్కృతం,తెలుగు, కన్నడ,తమిళం దేవనాగరిగ్రంధం, తెలుగు, కన్నడ, తీగలరి తదితర వివిధ లిపిలలో 6వేల కంటే ఎక్కువ మాన్యుస్క్రిప్ట్‌లు ఉన్నాయన్నారు. దాదాపు 3వేల పురాతన మాన్యుస్క్రిప్ట్‌లు సేక రించి భౌతిక, డిజిటలైజ్డ్ రూపంలో భద్రపరచి పరిశోధకులకు సహాయపడనున్నాయన్నారు. పురాతన, మధ్యయుగ కాలాల్లో సంస్కృతంలో మతపరమైన ,తాత్విక రచనలేగాకుండా వివిధ శాస్త్రాలు,చట్టపరమైన డైజెస్ట్‌లు రాయబడ్డాయన్నారు. మహాత్మాగాంధీ ఒకసారి సంస్కృతం ప్రాధాన్యతను వివరిస్తూ సంస్కృతం అధ్యయనం లేకుండా భారతీయుడు నేర్చుకోలేడని అన్నారు. సుప్రసిద్ధ జర్మన్ ఫిలోలజిస్ట్ ,ఓరియంటలిస్ట్ అయిన మాక్స్‌ముల్లర్ రుగ్వేదాన్ని మొదటిసారిగా అనువధించి 1874,1884 మధ్య 49 సంపుటాలలో తన "ఎదిసీక్రెడ్ బుక్స్ఆప్ ది ఈస్ట్"లో వివరించారన్నారు. అంతకుముందు సదస్సులో పాల్గొనేందుకు విచ్చేసిన గవర్నర్ జస్టిస్ నజీర్‌కు విశ్వవిద్యాలయం వేదపండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సాహిత్య అకాడమీ కార్యదర్శి డాక్టర్ కె.శ్రీనివాసరావు, జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య జిఎస్‌ఆర్ కృష్ణమూర్తి, వేదిక్‌విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య రాణిసదాశివమూర్తి, మాజీ ఉపకులపతి ఆచార్య హరేకృష్ణశతపతి, పద్మావతి మహిళ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య భారతి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# 23 ఎస్సీ ఎస్టీ ఉద్యోగులు చలో విజయవాడ

**విజయవాడ, జులై 14, ప్రభాతువార్త' :** డిమాండ్ల సాధన కోసం 23న ఎస్సీ ఎస్టీ ఉద్యోగులు చలో విజయవాడకు పిలుపునిచ్చారు. ఆ క్రమంలో ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్, టీచర్స్, ఆఫీసర్స్ జెఎసి'గా ఏర్పడినట్లు రాష్ట్ర గౌరవాధ్యక్షులు పట్టపు శ్రీనీయ్య, కన్వీనర్ ఎన్ జగదీష్, రాష్ట్ర నాయకులు బేతాల సుదర్శన్, మేడికొండ ప్రసాద్, శ్రీనుబాబు, అశోక్, పి.వెంకట్రావు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. 23న అంబేద్కర్ భవన్‌లో బహిరంగ సభ ఏర్పాటు చేస్తామని తెలిపారు. సభ అనంతరం ప్రతి జిల్లాలో కలెక్టరేట్ల ఎదుట ధర్నాలు, అనంతరం లక్షమందితో చలో సెక్రటేరియట్ కార్యక్రమాలు నిర్ణయించామన్నారు.ఎంఎల్‌వో కమిటీలు, నివేదికలను రద్దు చేయాలని ప్రతి విభాగంలోని పదోన్నతుల్లో రిజర్వేషన్లు విధిగా అమలు చేస్తామని, ఎఫ్‌ఎసి ఇన్‌చార్జుల్లో ఆర్‌వోఆర్‌ను అమలు చేయాలని ఇప్పటి వరకు పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని, ఎస్సీ, ఎస్టీ సంఘాలతో ప్రభుత్వం చర్చలు జరపాలనే తదితర డిమాండ్లతో దశల వారీ ఆందోళనకలకు పిలుపునిచ్చినట్లు పేర్కొన్నారు. కార్యక్రమానికి లక్షలాదిగా ఎస్సీ ఎస్టీ ఉద్యోగులు టీచర్లు అధికారులు తరలివచ్చి విజయవంతం చేయాలని జెఎసి నేతలు కోరారు.

# గ్యాస్ లీకేజీ ప్రమాద బాధితులు మరో ముగ్గురు మృతి

**హైదరాబాద్ (ధర్నాచౌక్), జులై 14, ప్రభాతవార్త:** దోమలగూడలోని రోజ్ కా లనీలో ఒక ఇంట్లో జరిగిన గ్యాస్‌లీకేజీ ప్రమాద ఘట నలో తీవ్రంగా గాయ పడి, చికిత్స పొందుతున్న మరో ముగ్గురు శుక్రవారం ఉద యం మరణించారని దోమ లగూడ పోలీసులు వెల్లడిం చారు. ఈ నెల 11వ తేదీ బోనాల పండుగ సంద ర్భంగా పిండివంటలు చేస్తున్న క్రమంలో గ్యాస్ లీకయి, ఒకే కుటుంబానికి చెందిన ఏడుగురు తీవ్రగాయాల పాలయిన విషయం తెలిసిందే.

# ప్రజలు నిర్మాణ రంగం వైపు దృష్టి సారించాలి

## - డైరెక్టర్ ఆఫ్ క్వాలిటీ డాక్టర్ అరుణ వి.బడిగ

**నగరి, జూలై 14 ప్రభాతవార్త:** దేశం స్థిరాభివృద్ధి సాధించడానికి ప్రజలు నిర్మాణ రంగం వైపు దృష్టి సారించాలని అబోట్ డయాగ్నో స్టిక్స్(యూఎస్ఏ) డైరెక్టర్ ఆఫ్ క్వాలిటీ డాక్టర్ అరుణ వి.బడిగ సూచించారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం రసాయన శాస్త్ర వభాగం వైద్య పరిరకాల ఉత్పత్తి నాణ్యత అనే అంశంపై ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కోవిడ్-19 సమయంలో తమ కంపెనీ తయారు చేసిన రక్షణ పరికరాలు ప్రజలకు ఎంతగానో ఉపయోగ పడిందన్నారు. ఉపాధి లభించడానికి దేశం స్థిరాభివృద్ధి సాధించడానికి ప్రజలు నిర్మాణ రంగం వైపు దృష్టి సారించాలన్నారు. విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. వేణుగోపాల్ అతిథి ఉపన్యాసమిస్తూ భారతదేశంలో ఉత్పత్తి రంగాన్ని మరింతగా విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రపంచంలో చైనా వంటి దేశాలు అభివృద్ధి చెందడానికి ప్రధాన కారణం ఉత్పత్తి రంగంలో అనూహ్యమైన ప్రగతిని సాధించడమే అన్నారు. ఉత్పత్తి రంగాన్ని విస్తరిస్తే దేశాభివృద్ధి సాధ్యమంటూ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రసాయన శాస్త్ర విభాగం ఇన్‌చార్జి డా. ఇందిరాప్రియదర్శిని, డా. నరసయ్య, మునికుమారి, శివ లక్ష్మమ, లాల్ బాషా, విద్యార్థులు పాల్గొన్నారు.



ఇంద్రకీలాద్రి ఈవో, ఛైర్మన్, పాలక మండలి, ఇంజనీరింగ్ విభాగం వారిని స్వాగతిస్తున్న హైదరాబాద్ భాగ్యనగర్ మహంకాళి జాతర ఉమ్మడి దేవాలయాల ఛైర్మన్, ట్రస్టుబోర్డు సభ్యులు

# హైదరాబాద్ ఉమ్మడి దేవాలయాల అమ్మవార్లకు ఇంద్రకీలాద్రి నుండి ఆషాడ పవిత్రసారె

**ఇంద్రకీలాద్రి, జులై 14, ప్రభాతవార్త :** హైదరాబాద్ భాగ్యనగర్ శ్రీ మహంకాళీ జాతర బోనాల ఉత్సవాల సందర్భంగా ఉమ్మడి దేవాలయాలలోని అమ్మవార్లకు ప్రతి సంవత్సరం లాగానే ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం తరపున పవిత్ర సారె సమర్పించవలసినదిగా ఉమ్మడి దేవాలయాల ఛైర్మన్ మరియు కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు ఉమ్మడి దేవాలయాల అమ్మవార్లకు సారె సమర్పించుటకు ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఈవో దర్భముళ్ల భ్రమరాంబ, ఉప ఈవో పి.గురుప్రసాద్, ఛైర్మన్ కర్నాటి రాంబాబు, ట్రస్టుబోర్డు సభ్యులు బుద్దా రాంబాబు, కట్టా సత్తయ్య, దేవిశెట్టి బాలకృష్ణ, నంబూరి రవి, చింతా సింహాచలం, చింకా శ్రీనివాస్, కేసరి నాగమణి, బచ్చు మాధవీకృష్ణ, తొత్తడి వేదకుమారి, వైదిక సిబ్బంది, ఆలయ ఈఈ లింగం రమాదేవి మరియు ఆలయ సిబ్బంది ఉమ్మడి దేవాలయాలకు వెళ్లగా, ఉమ్మడి దేవాలయాల ఛైర్మన్‌లు మరియు కమిటీ సభ్యులు వీరిని ఆలయ మర్యాదలతో స్వాగతించి, ఉమ్మడి దేవాలయాల అమ్మవార్ల దర్శనం చేసుకొని, పవిత్ర సారె సమర్పణ, పూజలు నిర్వాహణలో భాగంగా ఉప్పుగూడలోని మహంకాళీ దేవస్థానం, గౌలిపురలోని కోట మైసమ్మ, సుల్తాన్ శాయ్‌లోని జగదాంబ దేవస్థానం, లాల్ దర్వాజలోని సింహవాహిని, బేల ముత్యాలమ్మ, హరిబౌలిలోని బంగారు మైసమ్మ దేవస్థానం, అక్కన్న మాదన్న దేవస్థానం మరియు మిర్యాలమండిలోని మహంకాళేశ్వర దేవస్థానముల్లో కొలువైన దేవదేవేరులకు పూజలు నిర్వహించి, పవిత్ర సారె సమర్పించారు. ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో కొలువైన దుర్గమ్మ జక్కిలంగ తనూజ బృందం, కైవల్యాకృతి సేవా బృందం 80మంది, అమలాపురం నుండి గురుభవానీల బృందం, భవానీపురం నుండి వెంకటేశ్వర సేవా బృందం 60 మంది మిరయు ఇతర బృందాలు మొత్తం 700మంది పైగా భక్తులు 6వ అంతస్తులోని అమ్మవారికి సారె సమర్పించుకుని, పూజలు నిర్వహించుకొని, ఆశీర్వచనములు, ప్రసాదములు అందుకున్నారు.

# పంచాయతీ సిబ్బంది ఆందోళనకు ఉద్యమ కార్యాచరణ

## కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశాలు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జులై 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలో 12,769 గ్రామాలలో పల్లె ప్రజలకు ప్రత్యక్ష సేవలందిస్తున్న 50వేల మంది పంచాయితీ సిబ్బంది చేస్తున్న ఆందోళనకు ప్రభు త్వం స్పందించక పోవడం శోచనీ యమని రిటైర్డ్ ఐఎస్ అధికారి జేవీ.రాజు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం బాగ్‌లింగంపల్లి సుందర య్య విజ్ఞానకేంద్రంలో గ్రామ పంచాయతీ సిబ్బంది చేస్తున్న సమ్మెకు సంఘీభావంగా రౌండ్‌టేబుల్ సమా వేశం కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జరిగింది. కెవిపిఎస్ నగర అధ్యక్షుడు ఎం.దశరథ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జేబీ.రాజు మాట్లాడుతూ ప్రజలకు వివిధ రూపాలలో సేవలందిస్తున్న పంచాయితీ సిబ్బందిప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం తగదని, నూటికి 80శాతం మంది దళితులే పంచాయితీ కార్మికులు కావడం వల్లే వివక్ష కొనసాగిస్తున్నారా అని విమర్శించారు. కరోనా సమయంలో కూడా ప్రాణాలను పణ్ణంగా పెట్టి ప్రజలకు సేవలందిం చారని, మోడీ స్వచ్ఛభారత్ కెసిఆర్ పచ్చదనం పరిశుభ్రత పిలుపును చిత్తశుద్ధితో అమలు చేశారని అన్నారు. వేతనాలు పెంపు కోసం ప్రభుత్వం రూపొందించిన జీవో 60 ప్రకారంగా గ్రామపంచాయితీ సిబ్బందికి రూ.19వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయితీ జేపీసీ ఛైర్మన్, సిఐటియు ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ కేవలం రూ.8500లతో ఎలా జీవిస్తారో ఒక నెల ఇదే జీతంతో సిఎం గడిపితేనే గ్రామపంచాయితీ కార్మికుల జీవితాలు అవగతమవుతాయని అన్నారు. వేతనాలు పెంచకపోవడంతో సిబ్బంది ఆరోగ్యాలు, పిల్లల చదువులు, సరైన భోజనం చేయలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్‌బాబు మాట్లాడుతూ గ్రామపంచాయితీ కార్మికుల సమ్మెలో గొంతెమ్మ కోర్కెలు లేవని, న్యాయం, ధర్మం, నీతి మాత్రమే ఉందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాల అమలు కోసమే నేడు సమ్మె జరుగుతోందని అన్నారు. ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లులక్ష్మి మాట్లాడుతూ గ్రామపంచాయితీ సిబ్బందికి పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించకపోవడం అన్యాయమని అని ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయితీ సిబ్బంది అంటే ప్రజా సేవకులు వారి పట్ల ఉదాసీనత సరైంది కాదన్నారు. తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీరామ్‌నాయక్, ప్రముఖ ప్రజావైద్యులు డాక్టర్ స్వామి ఆల్వాల్, ఐఎఫ్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్యం, ఎపిపిఎస్‌ఓ రాష్ట్ర నేత జి.రఘుపాల్, ఎస్‌ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దామెర్ల కిరణ్, దళిత హక్కుల పోరాట సమితితి రాష్ట్ర సహాయ కార్యదర్శి జేరిపోతుల కుమార్, మాదిగ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గద్ద యాదయ్య, టిపిఎస్‌కె రాష్ట్ర నాయకుడు భూపతి వెంకటేశ్వర్లు, కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.కృపాసాగర్, బాలపీరు, గంధం మనోహర్ తదితరులు పాల్గొన్నారు.



# గ్రూప్-2 పరీక్ష రెండురోజులు విద్యాసంస్థలకు సెలవులు

**హైదరాబాద్, జులై 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఆగస్టు 29, 30 తేదిల్లో నిర్వహించనున్న గ్రూప్-2 పరీక్ష రోజుల్లో విద్యా సంస్థలకు సెలవులు ప్రకటించారు. తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ) ఆగస్టు 29, 30 తేదిల్లో గ్రూప్-2 పరీక్షలను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. పరీక్ష నిర్వహణ కోసం టీఎస్‌పీఎస్‌సీ పాఠశాలలతోపాటు.. విద్యా సంస్థలను ఉపయోగించుకోనున్న నేపథ్యంలో వచ్చే నెల 29, 30 తేదిల్లో రెండు రోజులు సెలవులను ప్రకటిస్తూ విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణ మెమో జారీ చేశారు. గ్రూప్-2 పరీక్ష నిర్వహణ కోసం విద్యాసంస్థల భవనాలను టీఎస్‌పీఎస్‌సీ కోరగా.. అందుకు ఆగస్టు 29, 30 తేదిలు పనిదినాలు కావడంతో ఎక్కువ విద్యా సంస్థలు తమ భవనాలను ఇవ్వడానికి సుముఖతను వ్యక్తం చేయలేదు. దీంతో టీఎస్‌పీఎస్‌సీ కార్యదర్శి ప్రభు త్వానికి లేఖ రాశారు. ఆ రెండు రోజులు సెలవు దినాలుగా ప్రకటించాలని కోరుతూ లేఖ రాశారు. దీంతో టీఎస్‌పీఎస్‌సీ కోరిన నేపథ్యంలో గ్రూప్-2 పరీక్షా కేంద్రాలు ఉన్న విద్యా సంస్థలకు సెలవులు ప్రకటిస్తూ విద్యా శాఖ కార్యదర్శి గురువారం(జులై 13) మెమో జారీ చేశారు.

# ఉచిత విద్యుత్‌పై కాంగ్రెస్‌కు మాత్రమే పేటెంట్

## టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి మద్ది శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్, జులై 14, ప్రభాతవార్త :** భారతదేశంలో మొట్టమొదటిసారిగా ఉచిత విద్యుత్ 2004 నుంచి 2014 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఇచ్చిన ఘనత మాదేనని దానిపై పేటెంట్ రైట్ కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఉంటుందని టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి మద్దిశ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం గాంధీ భవన్‌లో విలేకరులతో మాట్లాడుతూ బిఆర్‌ఎస్‌కు ఉచిత విద్యుత్ పై మాట్లాడే హక్కులేదని అన్నారు. కాంగ్రెస్ మొదటి నుంచి రైతు పక్షపాతని గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి పంట ఋణాలను ఒకేసారి ఏకమొత్తంగా మాఫీ చేశారని ఇదీ కాంగ్రెస్ చరిత్ర అని ఆయన గుర్తుచేశారు.రైతుకు చాలా రకాల సబ్సిడీలను అందించి రైతును రాజుగాచేసింది కాంగ్రెస్ అని అన్నారు. చంద్రబాబు ప్రభుత్వం విద్యుత్ చార్జీల పెంపుదలను, విద్యుత్ కోతలను నిరసిస్తూ వైఎస్ రాజశేఖర్ రెడ్డి నిరాహాదీక్ష చేస్తే, నేటి ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు చంద్రబాబు దగ్గర రిసెర్చ్ అండ్ డెవలప్మెంట్‌కి సలహాదారుగా ఉండేవాడని ఇపుడు ఆయన పార్టీ నేతలు రేవంత్ రెడ్డి మాటలు వక్రీకరించడం తెలంగాణ సమాజం గమనిస్తుందని ఆయన చెప్పారు. బషీర్‌బాగ్‌లో రైతులపై కాల్పుజరుపుతుంటే డిప్యూటీ స్పీకర్‌గా ఉన్న కేసిఆర్ ఏం చేశారని ప్రశ్నించారు. విద్యుత్ సబ్‌స్టేషన్ లో లైన్ క్లియర్ రిజిస్టర్స్‌ను పరిశీలిస్తే మీరు 10 లేదా 11గంటలు మించి ఉచిత విద్యుత్ ఇవ్వడంలేదని చాలా చోట్ల రికార్డులు తెలుపుతున్నాయని మద్ది శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఉచిత విద్యుత్ కాంగ్రెస్ తన మానిఫెస్టోలో పెడుతుందని సెప్టెంబర్ 17 టిపిసిసి అధ్యక్షుడు రేవంతరెడ్డి తెలియజేస్తారని ఆయన చెప్పారు.

# అప్పుల వేధింపులతో ఒకరు ఆత్మహత్య

**హైదరాబాద్ (పేట్‌బషీర్‌బాద్), జులై 14, ప్రభాతవార్త:** ఫైనాన్సర్ల వేధింపులు తాళలేక ఓ వ్యక్తి చెరువులోకి దూకి ఆత్మహత్య చేసు కున్న సంఘటన పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆలస్యం గా వెలుగులోకి వచ్చింది. పోలీ సులు తెలిపిన వివరాల ప్రకారం.. నర్సాపూర్ గ్రామానికి చెందిన పి.లక్ష్మణ్ ఇందిరమ్మ కాలనీ, బహదూర్‌పల్లిలో కుటుంబంతో కలిసి జీవనం సాగిస్తున్నాడు. అయితే లక్ష్మణ్ తనఅవసరాల నిమిత్తం ఫైనాన్స్‌వారి నుంచి కొంత ధనం అప్పుగా తీసుకున్నాడు. ఈ క్రమంలో ఫైనాన్స్ వారు లక్ష్మణ్‌ను అప్పు చెల్లించాలని తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తూ వేధింపులకు పాల్పడ్డారు.

# విజయ్ ఆంటోనీ చిత్రం 'హత్య'

బిచ్చగాడు-2 మూవీతో ఈ మధ్య సూపర్ హిట్ అందుకున్న తమిళ హీరో విజయ్ ఆంటోనీ ..మరో సినిమాతో అలరించటానికి రెడీ అవుతున్నారు.. సరికొత్త లైన్‌తో క్రైమ్ థ్రిల్లర్ బ్యాక్ డ్రాప్‌తో తెరకెక్కించిన 'హత్య' మూవీతో ఆడియెన్స్ ముందుకు వస్తున్నారు.. ఇన్వెస్టిగేషన్ థ్రిల్లర్ నేపథ్యంలో సాగే ఈసినిమాలో విజయ్ ఆంటోనీ డిటెక్టివ్ పాత్రలో కన్పించనున్నారు. రితికా సింగ్, మీనాక్ష చౌదరి హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఇటీవల రిలీజ్ అయిన ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చింది. తాజాగా ఈ మూవీకి సంబంధించి మరో అప్‌డేట్‌ను మేకర్స్ విడుదల చేశారు.. ఈ సినిమాను తెలుగులో భారీఎత్తున రిలీజ్ చేసేందుకు ప్లాన్‌చేశారు. తెలుగు రాష్ట్రాలకు సంబంధించి హక్కులను సురేష్ ప్రొడక్షన్స్, ఏషియన్ సినిమాస్ సొంతం చేసుకుంది.. ఈ రెండు డిస్ట్రిబ్యూషన్





సంస్థలు కలిసి 'హత్య' మూవీని ఈనెల 21న విడుదల చేస్తున్నాయి. రీసెంట్‌గా ఈ మూవీనుంచి రిలీజ్ అయిన ఎవరు నువ్వు? అంటూ సాగే లిరికల్ సాంగ్‌కు మంచి స్పందన వచ్చింది.. బాలాజీ కుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన హత్య మూవీలో విజయ్ ఆంటోనీ కంప్లీట్ మేకోవర్‌తో, సరికొత్త లుక్‌లో కన్పించనున్నారు. లోటస్ పిక్చర్స్‌తో కలిసి ఇన్ఫినిటీ ఫిల్మ్ వెంచర్స్ ఈచిత్రాన్ని నిర్మిస్తోంది. కమల్ బోరా, జి.ధనుంజయన్, ప్రదీప్, పంకజ్ బోరా, విక్రమ్ కుమార్, తాన్ శ్రీ దొరైసింగం పిళ్లై,, సిద్ధార్థ్ శంకర్, ఆర్‌విఎస్ కుమార్ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ఈచిత్రంలో మురళీ శర్మ, మీనాక్షి చౌదరి, జాన్ విజయ్, రాధిక శరత్‌కుమార్, సిద్ధార్థ్ శంకర్, అర్జున్ చిదంబరం, కిశోర్ కుమార్, సంకీత్ బోరా తదితరులు నటిస్తున్నారు.

# 'అసురగణ రుద్ర' నుంచి గీతం

నరేష్ అగస్త్య, సంగీర్తన విపిన్, ఆర్యన్ రాజేష్ ప్రధాన పాత్రలు పోషిస్తున్న మెడికల్ క్రైమ్ థ్రిల్లర్ 'అసురగణ రుద్ర'.. మురళీ కాట్రగడ్డ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.. ఈచిత్రాన్ని కమ్ముల ప్రొడక్షన్స్ పతాకంపై మురళీ వంశీ నిర్మిస్తున్నారు.. తాజాగా ఈచిత్రం నుంచి నీ కనుల లో.. పాటను విడుదల చేశారు.. శేఖర్‌చంద్ర ఈ పాటని మళ్లీమళ్లీ వినాలన్పించేలా బ్యూటిఫుల్ మెలొడీ కంపోజ్ చేశారు. సిద్ధార్థ్ మీనన్ లైవ్లీగా పాడిన ఈ పాటకు నికేష్‌కుమార్ దాసగ్రంథి



ఆకట్టుకునే సాహిత్యం అందించారు.. ఈ పాటలో లీడ్‌పెయిర్ మధ్య కెమిస్ట్రీ చాలా ప్రజంట్‌గా ప్రజెంట్ చేశారు.. మురళీశర్మ, ఆమని, శత్రు, అమిత్, అభినయ, దేవీ ప్రసాద్ లాంటి ప్రముఖ తారాగణం ఈచిత్రంలో కీలకపాత్రల్లో నటిస్తున్నారు.

# 'మయాబజార్ ఫర్ సేల్' వెబ్‌సిరీస్

ప్రముఖ డిజిటల్ మాధ్యమం జీ5 త్వరలోనే 'మయాబజార్ ఫర్ సేల్' అనే సరికొత్త మల్టీస్టారర్ తెలుగు వెబ్‌సిరీస్ ఒరిజినల్‌ను అందించనుంది.. వివిధ కథ, కథనాల ద్వారా సెటైరికల్ డ్రామాగా రూపొందుతోంది.. మాయాబజార్ ఫర్ సేల్ వెబ్‌సిరీస్ గేటెడ్ కమ్యూనిటీలోని కుటుంబాలకు సంబంధించిన ఆసక్తికరమైన అంశాలతో రూపొందుతోంది.. జీ5తో పాటు రానా దగ్గుబాటికి సంబంధించిన స్పిరిట్ మీడియా బ్యానర్ కలిసి సునిశితమైన , హృద్యమైన డ్రామాగా మాయా బజార్ ఫర్‌సేల్ ను రూపొందిస్తున్నారు.. గేటెడ్ కమ్యూనిటీలోని కుటుంబాల మధ్య కథ తిరుగుతూ ఉంటుంది.. గౌతిమి చిల్లగుట్ల దర్శకత్వం వహించారు. ఈసిరీస్ ఈనెల 14నుంచి జీ5లో



స్ట్రీమింగ్ కానుంది.. ఈసందర్భంగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. నవదీప్ మాట్లాడుతూ, యంగ్ టీమ్‌ను,. కొత్త ప్రొడక్షన్స్‌ను స్క్రీన్‌పై తీసుకొస్తున్న మా రానాకు ఆల్‌ది బెస్ట్ అన్నారు. మాయాబజార్‌లో పనిచేయటం చాలా ఆనందంగా ఉందన్నారు. దర్శకుడు తరుణ్ భాస్కర్ మాట్లాడుతూ, మాయాబజార్ మూడో ఎపిసోడ్ చూశామని, అద్భుతంగా వచ్చిందన్నారు. ఇంతమంది నటీనటులను ఒకే చోట చేర్చటం చాలా కష్టమైన పని అన్నారు. కార్యక్రమంలో సీనియర్ నటుడు వీకే నరేష్, దర్శకురాలు గౌతమి, సంగీత దర్శకుడు జెర్రీ, లిరిక్ రైటర్ ఉమ, రైటర్ శ్వేత, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ ప్రణవ్, హరతేజ, రవి వర్మ, సీనియర్ నటి గీతా, జీ5 కంటెంట్ వైస్ ప్రెసిడెంట్ సాయితేజ, ప్రముఖ హీరోయిన్ ఇషారెబ్బా తదితరులు మాట్లాడారు.

# 'రాజంపేట రాణి' లిరికల్ సాంగ్



సాయికుమార్, ఆదిత్యాఓం, ఐశ్వర్య, రాజీవ్ కనకాల, శ్రీనివాస్ సాయి, దీపాలి రాజ్‌పుత్ ప్రధాన పాత్ర ధారులుగా శాంతికుమార్ తూర్లపాటి దర్శకత్వంలో ప్రశాంత్ టంగుటూరి నిర్మిస్తున్న చిత్రం 'నాతో నేను'. ఈచిత్రంలోని రాజంపేట రాణిని అంటూ సాగే ప్రత్యేక పాటను శేఖర్ మాస్టర్ విడుదలచేశారు.. సత్య కశ్యప్ సంగీతం అందించారు.. శాంతి స్వరూప్ సాహిత్యం అందించిన ఈపాటను గీతామాధురి ఆలపించారు. శేఖర్ మాస్టర్ మాట్లాడుతూ, జబర్దస్త్ ఆర్టిస్టుగా శాంతి కుమార్ అందరికీ పరిచయమే అన్నారు. ఇపుడు ఒక అడుగు ముందుకేసి సినిమాకు దర్శకత్వ బాధ్యత తీసుకున్నారని అన్నారు. తప్పకుండా విజయం సాధిస్తుందని నమ్ముతున్నానని అన్నారు.. కార్యక్రమంలో శాంతికుమార్ తదితరులు మాట్లాడార. ఈచిత్రం అన్నికార్యక్రమాలు పూర్తిచేసుకుని ఈనెల 21న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.



# షూటింగ్‌కు గంట ముందు లుక్‌టెస్ట్

**ఉదయనిధి స్టాలిన్, వడివేలు, ఫహద్ ఫాసిల్, కీర్తిసురేష్ ప్రధాన పాత్రలు పోషించిన పొలిటికల్ యాక్షన్ థ్రిల్లర్ 'మామన్నన్'. మారి సెల్వరాజ్ దర్శకత్వం వహించారు. ఈచిత్రం తమిళంలో సంచలన విజయం సాధించింది. ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ సంస్థలు ఏషియన్ మల్టీప్లెక్స్ లిమిటెడ్, సురేష్ ప్రొడక్షన్స్ ఈచిత్రాన్ని నాయకుడు పేరుతో తెలుగులో గ్రాండ్‌గా విడుదల చేశారు.. ఈచిత్రం అందరినీ ఆకట్టుకుంటోంది.. ఈ నేపథ్యంలో కీర్తిసురేష్‌తో ఇంటర్వ్యూ విశేషాలు.**

**నాయకుడు విజయం ఎలాంటి ఆనందాన్ని ఇచ్చింది?**

మామన్నన్ తమిళంలో గొప్ప విజయం సాధించింది.. ఈసినిమాలో ఓ కామన్ ఎమోషన్ ఉంది. ఆ ఎమోషన్ తెలుగు ప్రేక్షకులకు కూడ కనెక్ట్ కావటం గొప్పఆనందాన్ని ఇచ్చింది.

**దర్శకుడు ఈ కథ చెప్పినపుడు ఎలా అన్పించింది?**

మారి సెల్వరాజ్ గారి దర్శకత్వంలో పనిచేయాలని ప్రతి హీరోయిన్‌కు ఆసక్తి ఉంటుంది.. ఆయన కథలో అమ్మాయిలకు చాలా ప్రాముఖ్యత ఉంటుంది.. ఆయన కథ చెప్పినపుడు చాలా ఎక్సయిటింగ్‌గా అన్పించింది.. అయితే ఆయన చెప్పినదానికంటే నాలుగు రెట్లు ఇంపాక్ట్‌ఫుల్‌గా సినిమా తీశారు.. చిన్నగా మొదలైన గొడవ అది ఎంతటికి దారితీస్తుందో అని చాలా బ్రిలియంట్‌గా చూపించారు.. ఈ ఎమోషన్‌కి ప్రేక్షకుల నుంచి మంచి స్పందన రావటం సంతోషాన్నిచ్చింది.

**మీ పాత్రకు మంచి స్పందన వస్తోంది కదా.. దర్శకుడు ఈ పాత్ర గురించి చెప్పినుడు మీరు ఎలా ప్రిపేర్ అయ్యారు?**

ఈచిత్రం నాకు ముందు లుక్ టెస్ట్ చేయలదేఉ. సింపుల్ అండ్ స్ట్రాంగ్ క్యారెక్టర్‌ని అద్భుతంగా రాసుకున్నారు దర్శకుడు.. మామూలుగా జీన్స్ షర్ట్, షూ వేసుకునే ఓ మామూలు అమ్మాయిని.. షూటింగ్‌కి గంట ముందు లుక్ టెస్ట్ చేసి ఫైనల్ చేశారు.. మీరు గమనిస్తే ఉదయనిధిగారిది, నాది ఒకే డ్రెస్ స్టయిల్ ఉంటుంది. నాకు షర్ట్ లేకపోతే మీ షర్ట్ వేసుకోవచ్చు... కదా అని ఆయనతో సరదాగా అన్నా (నవ్వుతూ).. ఇంటర్వెల్‌లో కొందరు అమ్మాయిలు వచ్చి మీ డ్రెస్సింగ్ బాగుందని అన్నారు.అలా సింపుల్‌గా కాజువల్‌గా ఉండటం వారికి కనెక్ట్ అయ్యింది.

**స్టాలిన్‌తో వర్క్ చేయటం ఎలా అన్పించింది?**


ఉదయనిధి స్టాలిన్ గారు చాలా ఫన్‌పర్సన్.. ఆయనలో చాలా హ్యూమర్ ఉంటుంది. సెట్‌సలో చాలా జాలీగా ఉంటారు. ఈసినిమా ఎంత ఇంటెన్స్‌గా ఉంటుందో దానికి పూర్తి విరుద్ధమైన వ్యక్తిత్వం ఆయనది.. చాలా సరదాగా ఉంటారు.. ఆయనతో వర్క్ చేయటం చాలా ఆనందాన్ని ఇచ్చింది.

**వడివేలు ఇందులో సీరియస్ రోల్ చేశారు కదా.. ఆయనిన అలాంటి పాత్రలో చూడటం మీకు ఎలా అన్పించింది?**

వడివేలుగారు అద్భుతమైన యాక్టర్.. ఆయన ఇలాంటి పాత్రలు మరిన్నిచేయాలి.. హాస్యమే కాదు ఇలాంటి సీరియస్ రోల్స్ కూడ ఆయన అద్భుతంగా పండిస్తారు.

**రెహమాన్ మ్యూజిక్ గురించి చెప్పండి?**

రెహమాన్‌గారు ఇచ్చిన ఆర్‌ఆర్ ఈ సినిమాకు మరో ప్రత్యేక ఆకర్షణ.. థియేటర్‌లో ఆడియెన్స్ చాలా ఎంజాయ్ చేస్తున్నారు.. వడివేలుగారికి చేసిన పాట, ఆలాగే నేను, ఉదయ్ గారు చేసిన పాటకు కూడ అద్భుతమైన స్పందన వస్తోంది.. కమ్యూనిజం నేపథ్యంలో వచ్చే పాట.. అందులో డ్యాన్స్‌ని ప్రేక్షకులు గొప్పగా ఆస్వాదించటం ఆనందాన్ని ఇచ్చింది.




# 'నేను సూపర్ ఉమెన్ షో'

ప్రముఖ తెలుగు ఓటిటి 'ఆహా' తాజాగా నేను సూపర్ ఉమెన్ -సౌత్ ఇండియాలోనే అతిపెద్ద బిజినెస్ రియాలిటీ షోను నిర్వహిస్తోంది.. ఈనెల 21న నుంచి ప్రతి శుక్ర, శనివారాల్లో ఈ రియాలిటీ షో స్ట్రీమింగ్ కానుంది.. ఈ షో మహిళా దృఢసంకల్పకానికి నాందిగా నిలవనుంది. తొలివారంలోనే ఏంజెల్స్ మహిళా ఆఫన కంపెనీస్‌లో రూ.1.35 కోట్లు పెట్టుబడులను పెట్టారు.. ఇన్వెస్ట్‌మెంట్ మాత్రమే కాకుండా ఈ షో ద్వారా ఒక మహిళ, ఏంజెల్స్ యొక్క మెంటార్‌షిప్ , కార్పస్‌ఫండ్ కూడ అందుకోవచ్చని తెలిపింది.. ఈ షో ద్వారా వచ్చే కంటెస్టెంట్స్ అందరూ కూడ, ఏంజెల్స్ వద్ద నుంచి ఫండింగ్ , వారి మెంటార్‌షిప్, కార్పస్‌ఫండ్ పొందే విధంగా ఆహా ఈ షోను తీర్చిదిద్దింది.ఈ షోకు శ్రీరామచంద్ర హోస్ట్‌గా వ్యవహరిస్తున్నారు. ఇందులో సక్సెస్‌ఫుల్ వ్యాపారవేత్తలున్నారు..

# ఇంతటి ప్రేమ చూపిస్తున్న ప్రేక్షకులకు థాంక్స్: విజయ్ దేవరకొండ

ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య, విరాజ్ అశ్విన్ నటించిన తాజా చిత్రం 'బేబి'. మాస్ మూవీ మేకర్స్ బ్యానర్‌పై ఈచిత్రాన్ని ఎస్‌కెఎన్ నిర్మిస్తున్నారు.. సాయిరాజేష్ దర్శకత్వం వహిస్తు న్నారు.. ఇప్పటికే బేబి మూవీ నుంచి విడుదలైన సాంగ్స్ సెన్సేషన్ క్రియేట్ చేశాయన్నారు.. విజయ్ బుల్గానిన్ ఇచ్చిన సంగీతం సినిమాకు ప్రాణంగా నిలిచిందన్నారు. టీజర్, ట్రైలర్‌తో సాయి





రాజేష్ రాసిన డైలాగులు ఆకట్టుకున్నాయి. ఈచిత్రం ఈనెల 14న రిలీజ్ అయ్యింది.. అయితే ఈనెల 13న వేసిన ప్రీమియర్స్‌కు అద్భు తమైన స్పందన వచ్చింది.. విజయ్ దేవర కొండ ఈ ప్రీమియర్ షోను వీక్షించారు.. అనం తరం మేకర్స్ మీడియాతో మాట్లా డారు.. ప్రముఖ హీరో విజయ్ దేవర కొండ మాట్లాడుతూ, సాయి రాజేష్‌ను చూస్తుంటే గర్వంగా ఉందన్నారు.. ఎస్‌కేఎన్, దీరజ్‌లను చూస్తుంటే గర్వంగా ఉందన్నారు. ఆనంద్, వైష్ణవి, విరాజ్ అశ్విన్ అద్భుతంగా నటిం చారని అన్నారు.. కార్యక్రమంలో సాయి రాజేష్, ప్రముఖ దర్శకుడు మారుతి, అనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య, విరాజ్ అశ్విన్, ప్రముఖ హీరోయిన్ రాశీఖన్నా తదితరులు మాట్లాడారు. తమిళంలో సైరన్,రఘు తార, రివాల్వర్ రీటా చిత్రాలు చేస్తున్నాను.. తెలుగులో చిరంజీవిగారి భోళాశంకర్ మూవీ ప్రేక్షకుల ముందుకు రాబోతోందని అన్నారు.

# మోహన్‌లాల్ పాన్‌ఇండియా మూవీ

మలయాళ సూపర్‌స్టార్ మోహన్‌లాల్ నటిస్తున్న భారీ బడ్జెట్ పాన్‌ఇండియా మూవీ.. వృషభ.. రీసెంట్‌గా సినిమా గురించి అనౌన్స్‌మెంట్ రాగానే అంచనాలు పెరిగాయని. అందరిలోనూ మళ్లీ ఆసక్తి నెలకొందని వైకాపా నేత అభినందలు అందించారు.. 2014లో భారీ బడ్జెట్‌తో వృషభ చిత్రం తెరకెక్కుతోందని తెలిపారు. తండ్రీ కొడుకుల మధ్య సాగే ఇంటెన్స ఎపిక్ డ్రామాగా ఈ



చిత్రాన్ని రూపొందించనున్నట్టు తెలిపారు.విజువల్ వండర్‌గా ఈచిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ సందర్భంగా ఏషియన్ స్టూడియోస్ అధినేత,నిర్మాత అభిషేక్ వ్యాస్ మాట్లాడారు. ఈచిత్రాన్ని అత్యద్భుతంగా తెరకెక్కించేలా సన్నాహాలు చేస్తున్నామని అన్నారు. అభిమానులు ఎంజాయ్ చేసేలా ఉంటుందన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ నంద కిషోర్, రోషన్ మేక, బాలాజీ టెలీఫిల్మ్స్ , కనెక్ట్ మీడియా సమర్పణలో ఏవిఎస్ స్టూడియోస్ బ్యానర్‌పై రూపొందుతోంది.. ఈచిత్రం షూటింగ్ ఈనెల తర్వాత ప్రారంభం కానుందని తెలిపారు.. ప్రపంచ వ్యాప్తంగా 4500 స్క్రీన్స్‌లో మలయాళ, తెలుగు, కన్నడ, తమిళ, హిందీ భాషల్లో రిలీజ్ కానుందని తెలిపారు..

# విజయ్ సేతుపతి 'మహారాజా'



మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి తన మైల్‌స్టోన్ 50వ చిత్రం కోసం ప్యాషన్ స్టూడియోస్, ది రూల్ అండ్ థింక్ స్టూడియోస్‌తో కలిశారు.. గతంలో 'కురంగు బొమ్మై' చిత్రంతో అందరి దృష్టిని ఆకర్షించిన నితిలన్ సామినాథన్ ఈచిత్రాన్ని దర్శకత్వం వహిస్తున్నారు.. మహారాజాలో అనురాగ్ కశ్యప్, మమతా మోహన్‌దాస్, నట్టి నటరాజన, మరికొంత మంది ప్రముఖ నటులు కీలక పాత్రల్లో కన్పించనున్నారు. చిత్రీకరణ పూర్తయిన ఈచిత్రం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు చివరి దశలో ఉన్నాయి.. ట్రైలర్, ఆడియో ప్రపంచ వ్యాప్తంగా థియేట్రికల్ విడుదలపై త్వరలో మేకర్స్ ప్రకటన చేయనున్నారు.





# వేల మందికి అంతిమ సంస్కారాలు చేసి..

'చావు కూడ ఆపెళ్లిలాంటిదే బ్రదర్'.. అని పాడుకున్నంత ఈజీకాదు జీవితపు అంతమఘట్టం. ఈ భూమ్మీద నుంచి గౌరవప్రదంగా నిష్ట్ర మించాలనే ఉంటుంది. ఎవరికైనా. కానీ అనాథల మాటేంటి? అయినవాళ్ల ఆదరణలేని అభాగ్యుల సంగతేంటి? అలాంటి వేల మందికి అంతిమ సంస్కారాలు చేసి సగౌరవంగా సాగనంపుతున్నారు వర్షవర్మ.. మానవతకు నిలువెత్తు రూపం లాంటి ఓ సేవామూర్తి స్ఫూర్తి తెలుసుకుందాం..

కొవిడ్ రెడో దశ. నా ప్రాణ స్నేహితురాలు ఊపిరి తీసుకోవడంలో ఇబ్బందై ఆసుపత్రిలో చనిపోయింది. ఇంటికి తీసుకెళదామంటే సాయంత్రం వరకు అంబులెన్స్ దొరకలేదు. కొందరు బయపడితే.. ఇంకొందరు చాలా పెద్దమొత్తం డబ్బులు అడిగారు. చివరకు 4 కి.మీ. దూరంలోని ఇంటికి తీసుకెళ్లడానికి రూ. 25వేలు ఇవ్వాల్సొచ్చింది. మేమంటే ఎలాగోలా చెల్లించాం. ఆసుపత్రి ఖర్చుతో చితికిపోయిన వారికిది అదనపు భారమేగా అనిపించింది. ఇలాంటి వాళ్లకి సాయపడాలని అద్దెకు వాహనాన్ని తీసుకొని అంబులెన్స్, శవాలు తీసుకెళ్లే వాహనాలు ఏర్పాటు చేశా' అంటారు 44 ఏళ్ల వర్ష. ఈవిడది లఖ్‌నవూ. చావు భయంతో సొంతవాళ్ల దేహాలను ఆసుపత్రుల్లో, రోడ్ల పక్కన వదిలేస్తున్న సంఘటనలు చూశాక వాళ్ల దహన కార్యక్రమాలూ ఆవిడే చూసుకోవడం మొదలుపెట్టారు. 'తొలి దహన కార్యక్రమం తర్వాత కొద్దిరోజులు అన్నం సహించలేదు. నిద్ర కరవైంది. నిజానికి డాక్టర్ అవ్వాలనుకున్న నేను.. ఓ యాక్సిడెంట్‌లో చనిపోయిన వ్యక్తిని చూసి ఆలోచన మానుకున్నా. ఆ ట్రామా నుంచి బయటపడటానికి కొన్ని నెలలు పట్టింది. నన్ను అమ్మానాన్న ఆటలవైపు మళ్లించడానికీ అదే కారణ'మనే వర్ష జూడోలో జాతీయస్థాయి క్రీడాకారిణి, రచయిత్రి.

**ఆమె బాధ చూసి......** నిజానికి ఆమె సేవా ప్రయాణం చిన్నప్పట్నుంచే ప్రారంభమైంది. అమ్మా నాన్నల్ని చూసి 16వ ఏట నుంచే మతిస్థిమితం లేనివారు. ఇల్లులేని వృద్ధులను ఆదరించి ఆశ్రమాల్లో చేర్చడం, ఆహారం వైద్యసాయం అందివ్వడం చేసేవారు. 2015లో 'ఏక్ కోషిష్ ఐసే భీ' సేవాసంస్థని ప్రారంభించినామె. కొవిడ్ నుంచి అంతిమ సంస్కార కార్యక్రమాల్నీ దానిలో చేర్చారు. 'లఖ్‌నవూ మెడికల్ హబ్. ఎక్కడెక్కడ్నుంచో చికిత్సకు వస్తుంటారు. నయమయ్యాక అంబులెన్స్ అవసరమైనా, చనిపోయాక శరీరాన్ని తీసుకోవాలన్నా పేదవాళ్లకి తలకు మించిన భారం. అనాథలు, వైద్యపరీక్షల కోసం శరీరాలు ఇచ్చినవాళ్లు. ఎవరికైనా సరే అంతిమ యాత్ర గౌరవంగా జరగాలి. దాదాపు 5వేల అంత్యక్రియలు చేశా. వారివారి మతాలు కనుక్కొని మరీ నిర్వహిస్తా'నసే ఆవిడ చదువుకు దూరమైన పేదపిల్లలను స్కూలు బాట పట్టిస్తున్నారు. కొవిడ్ సమయంలో తండ్రికి అంత్యక్రియలు చేస్తూ రోదిస్తున్న అమ్మాయిని ఊరడిస్తోంటే. 'నిన్న తమ్ముడు, ఈ రోజు నాన్న.. ఇప్పుడే అన్నయ్యా చనిపోయాడన్ని వార్తొచ్చింది. అమ్మెలాగుందో తెలియదు. ఒంటరిగా మిగిలా'నని వెక్కి వెక్కి, ఏడ్చింది. కొవిడ్ తర్వాత అలాంటి ఎందరినో చూశాక ఒంటరైన పిల్లలకు ఆదారం చూపించడం, చదువు చెప్పించడం ప్రారంభించానంటారు. తన సేవలకు ఎన్నో పురస్కారాలందుకున్నారు. ప్రతిష్ఠాత్మక ఫోర్బ్స్ జాబితాలోనూ చోటు దక్కించుకున్నారు.

**డబ్బే కానక్కర్లేదు....** 'మొదట్లో నా సొంతడబ్బులే తర్వాత సోషల్ మీడియా సాయం తీసుకునేదాన్ని. డబ్బు రూపేణానే కాదు.. మాట, వస్తు ఇలా తోచిన రూపంలో సాయపడమనేదాన్ని. ఇతర ఎన్‌జీఓలు, ప్రభుత్వంతోనూ కలిసి నడుస్తున్నా'నని వర్ష కౌన్సెలింగ్, గృహహింస, డ్రగ్ అడిక్షన్ వంటి ఎన్నో అంశాల్లో తోడ్పడుతున్నారు. 'మావారు ఇంజినీర్, కొవిడ్ సమయంలో నాకేమైనా అవుతుందేమోనని భయపడ్డారు. సాయానికి రమ్మన్నా 'నువ్వు కావాలంటే చావు.. మాకు చావాలని లేద'నేవారు. అప్పుడు కాస్త బాధపడేదాన్ని. కానీ మా అమ్మాయి మాత్రం నిన్ను చూస్తే గర్వంగా ఉంది అంది. ఆమాట, నా నుంచి సాయం పొందిన నిస్సహాయుల కళ్లల్లో కనిపించే ఆనందమే నాకు బలాన్నిస్తుంటాయి. వాటి ముందు ఏదైనా చిన్నదేనంటారు వర్ష. ఉత్తర్‌ప్రదేశ్‌కే పరిమితమైన సేవల్ని దేశావ్యాప్తం చేయడం ఆమె కలట. ❑

# సాంత్వననిచ్చే కలబంద !



పెరట్లో పెంచుకునే కలబంద.. సౌందర్య పోషణలో కీలకంగా పని చేస్తోంది. అందుకే ఇప్పుడు జెల్‌లూ, సబ్బులూ, షాంపూలూ.. అన్నీ దీని మేళవింపుతోనే. మరి దీన్ని మనం ఎలా ఉపయోగించుకోవచ్చో తెలుసుకుందాం..

- కలబందలోని యాంటీ ఆక్సిడెంట్‌లూ, పోషకాలు చర్మాన్ని శుభ్రపరచడమే కాకుండా కావాల్సిన పోషణను అందిస్తాయి. ఇందుకోసం కలబంద గుజ్జులో అరచెంచా ఓట్‌మీల్, చెంచా తేనె కలిపి ముఖానికి రాసి ఆరనివ్వండి. ఆపై చల్లటి నీళ్లతో కడిగేస్తే మోము మెరిసిపోతుంది.
- వయసు మళ్లిన వారిలా ముఖంపై గీతలూ, ముడతలూ వేధిస్తోంటే..కలబంద గుజ్జులో కాస్త పెరుగు కలిపి ముఖానికి రాసేయండి. ఇలా తరచూ చేస్తుంటే సమస్య దూరమవుతుంది.
- మొటిమలు వచ్చినా, అవి పోయాక వాటి మచ్చలు కనిపించినా.. అమ్మాయిల్లో ఆందోళన మొదలవుతుంది. వీటిని తగ్గించడంలో కలబందకు మించింది లేదంటారు సౌందర్య నిపుణులు కలబంద గుజ్జులో రెండు చుక్కల గులాబీనూనె కలిపి ముఖానికి రాయండి. దీన్ని కాసేపు అలానే వదిలేస్తే సరి. చర్మానికి పోషణ అంది ఉపశమనం కలుగుతుంది.
- . అలోవెరా జెల్ సూర్యకాంతి వల్ల కమిలి పోయిన చర్మానికి సాంత్వనను చేకూరుస్తుంది. అతినీల లోహిత కిరణాల వల్ల దెబ్బతిన్న చర్మాన్ని బాగుచేస్తుంది. దీనిలోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు వాపును తగ్గిస్తాయి. గాయాలు మానేలా చేస్తాయి.❑

# వర్షంలో స్టయిల్‌గా పాంచోస్..





చిటపట చినుకులను ఆనందించాలి. తడవకుండా మెరిసిపోవాలి. కొత్తగా ఉండాలి. స్టయిల్‌గా కనిపించాలి. మబ్బు పట్టిన సమయమైనా ముసురు పట్టిన రోజులైనా డ్రెస్‌కు అడ్రెస్‌గా ఉంటూ టెన్షన్ ఫ్రీగా గడిపేయాలనుకునేవారికి డిజైనర్ వాటర్ ప్రూఫ్ పాంచోస్ రెడీ టూ వేర్‌గా ఆకట్టుకుంటున్నాయి.







బత్తాయిలు, నిమ్మకాయల్ని పదినిమిషాలు వేడినీటిలో ఉంచితే రసం ఎక్కువగా వస్తుంది

**చెలి చిట్కా**

## ఆరోగ్య భాగ్యం


# చెవి నుండి చీము కారడం



డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి

చెవి నుండి బైటికి వచ్చే ఏదైనా స్రావాన్ని 'ఓటోరియా' లేదా 'ఇయర్ డిస్‌శ్చార్జ్' అంటారు. ఇది 17% పిల్లల్లో ఎక్కువగా కన్పిస్తుంది. ఇది బాలికల కన్నా బాలురుల్లో ఎక్కువగా కనిపిస్తుంది.

**కారణాలు :** స్ట్రెప్టోకాకస్ న్యూమోనియా, హెచ్ ఇన్‌ఫ్లుయెంజా మీజిల్స్ వైరస్ ఇన్ఫెక్షన్స్ వల్ల ఎక్కువగా మధ్యచెవి ఇన్ఫెక్ట్ అయి స్రావాలు వస్తాయి. చిన్నప్పుడు తల్లిదండ్రుల్లో ఈ చెవి సమస్య ఉన్నప్పుడు పెద్దయ్యాక వారి పిల్లలకు వచ్చే ఆస్కారం ఎక్కువ. అపరిశుభ్రత, జనసమర్థ్యమునాన మురికి వాడల్లో నివసించే పిల్లలు, బాటిల్‌లో పాలు త్రాగే పిల్లలో , పొగ త్రాగేవారి పిల్లల్లో క్రానిక్‌గా, తీవ్రంగా ఈ సమస్య ఉంటుంది. పసిపిల్లలకు వస్తే వ్యాధి తీవ్రత ఎక్కువ రోజులుండడం కాకుండా తిరగబెట్టే అవకాశం అధికమే. ఇది వానకాలంలో, చలికాలంలో ఎక్కువగా, తరుచుగా వస్తుంది. జలుబు చేసినపుడు నీటిలో మునగడం వల్ల బ్యాక్టీరియా, వైరస్ వంటి సూక్ష్మ జీవులు యుస్టేషియన్ ట్యూబ్ ద్వారా గొంతు నుంచి చెవిలోకి ప్రవేశించే అవకాశం ఉండి చెవిలోని ఇయర్ డ్రమ్ వెనుక ఉన్న చిన్న స్థలంలో నీరు, చీము చేరి నిండిపోవడంతో ఇయర్ డ్రమ్‌పై ప్రెషర్ పెరిగి నొప్పి, చీము కారడం ఉంటుంది. కర్ణభేరి పగిలినపుడు, కర్ణభేరికి రంధ్రం పడినపుడు వెలుపలి చెవికి ఫంగల్ ఇన్ఫెక్షన్‌స వచ్చినప్పుడు, పుర్రె ఎముకలు ఫ్రాక్చర్ అయినపుడు, గ్రహణం మొర్రివంటి పుట్టుకలో అంగవైకల్యం ఉన్న పిల్లల్లో, స్విమ్మర్స్ ఇయర్ ఉన్న, కోలీస్టయటోమా, కేన్సర్ ట్యూమర్స్, మాలిగ్నెంట్ ఎక్స్‌టర్నల్ ఓటైటిస్ ఉన్నప్పుడు చెవి నుండి స్రావాలు కారుతుంటాయి.



**రకాలు :** ఒక చెవి లేదా రెండు చెవుల నుండి స్రావాలు కన్పించవచ్చు సాధారణంగా 5 రకాల స్రావాలు చెవిలో కన్పిస్తాయి.

**1. చెవి గుబిలి :** ఇది చెవిలో సహజ సిద్ధంగా ఉత్పత్తి అయ్యే ద్రవం. ఇది తెలుపు, పసుపు, గోధుమ రంగులో చెవిని శుభ్రంగా ఆరోగ్యంగా ఉంచడానికి, ఇన్ఫెక్షన్ నుండి రక్షించడానికి చెవుల్లోని సెరూమిన్ గ్రంథులుత్పత్తి చేస్తాయి. ఇవి ఈత కొట్టేటప్పుడు, తలస్నానం చేసినప్పుడు, నీటిలో మునిగినప్పుడు, చెవిలో నీళ్ళు పోయినప్పుడబు కారుతున్నట్లు ఉంటుంది.

**2. నీళ్ల వంటి ద్రవం..** ఈతకొట్టడం, తలస్నానం చేయడం, నదులు, తీర్థాలు, జలపాతాల్లో మునగడం వల్ల, వర్షాకాలంలో తడవడం వల్ల చెవిలోకి నీళ్ళు పోతాయి. వెలుపలి, మధ్య చెవి నుండి తడిగా ఉంటుంది. ఒక్కోసారి చెవిలో అన్య పదార్థాలు ఇరుకున్నప్పుడు, దెబ్బలు, ఆక్సిడెంట్స్ వల్ల కూడా చెవి నుండి క్లియర్ ఫ్లూయిడ్ వస్తుంది. మధ్య చెవిలోకి పోయిన ద్రవం ఇన్ఫెక్షన్ కలిగించి చీముగా మారుతుంది.

**3. రక్తం :** చెవిలో పిన్నులు పెట్టి త్రిప్పడం వల్ల గీరుకుపోవడం వల్ల, కర్ణభేరి పగలడం వల్ల, చెవి ఇన్ఫెక్షన్స్ వల్ల, చెవి దగ్గరగా పేలుడు, టపాకాయలు వంటి భారీ శబ్దాలు, లేడ్ స్పీకర్ శబ్దాలు, అరుపులు, చెవి మీద కొట్టినా, చెవిలో సెగ్గడ్డలున్నా, క్రింది పడినా, ఆక్సిడెంట్స్, తలకు గాయాలు, ఫ్రాక్చర్స్ అయినా, గాలి ప్రెషర్ వల్ల కూడా చెవి నుంచి రక్తం వస్తుంది.

**4. చీము :** మధ్య చెవి ఇన్ఫెక్షన్స్, జలుబు, ఫ్లూ, టాన్సిలైటిస్ మస్టాయిడైటిస్, చీము గడ్డలు, న్యూమోనియా, గొంతు నొప్పి, గవద బిళ్లలవాపు, డిప్తీరియా వంటి వ్యాధుల వల్ల చెవిలో అన్య పదార్థాలు ఇరుకున్న ప్పుడు చెవి నుండి చిక్కగా చీము కారడంతో పాటు నొప్పి, జ్వరం, వికారం, తలనొప్పి వంటి లక్షణాలుంటాయి.

**5 మ్యూకస్:** స్కూబాడ్రైవింగ్, ఎక్కువగా ఈతకొట్టే పిల్లలు, ఎగ్జిమా, సోరియాసిస్, ఎలర్జీ, ల్యూపస్, డెర్మటైటిస్ వంటి చర్మవ్యాధులున్నప్పుడు, చెవిలో నీళ్ల పోయినప్పుడు జలుబు, అన్య పదార్థాలు ఇరుకున్నప్పుడు జిగురు వంటి మ్యూకస్ స్రావం కన్పిస్తుంది. ❑

# సొరకాయ దోశ..



**కావలసినవి :** మీడియం సైజు సొరకాయ- ఒకటి, బియ్యప్పిండి- ఒకటిన్నర కప్పు, బొంబాయి రవ్వ-అరకప్పు, ఉప్పు-రుచికి సరిపడా, నీళ్లు-నాలుగు కప్పులు, ఉల్లిపాయ-ఒకటి (సన్నగా తరగాలి), పచ్చిమిర్చి-రెండు (సన్నఆ తరగాలి), జీలకర్ర-టీస్పూను, కొత్తిమీర తరుగు-రెండు టేబుల్ స్పూన్లు, ఆయిల్-దోశ వేయించడానికి సరిపడా.

**తయారీ ...**
- ముందుగా సొరకాయ తొక్క తీసి శుభ్రంగా కడగాలి, తరువాత గింజలు తీసేసి ముక్కలుగా తరగాలి.
- . ముక్కలను మెత్తగా పేస్టులా చేసుకోవాలి.
- . ఈ పేస్టుని ఒక పెద్దగిన్నెలో వేసి బియ్యప్పిండి, బొంబాయి రవ్వ, రుచికిసరి పడా ఉప్పు, నాలుగు కప్పుల నీళ్లుపోసి బాగా కలపాలి.
- ఉల్లిపాయ ముక్కలు, పచ్చిమిర్చి తరుగు, కొత్తిమీర, జీలకర్ర వేసికలిపి ఇరవై నిమిషాల పాటు పక్కన పెట్టాలి.
- తరువాత వేడెక్కిన పెనం మీద కొద్దిగా ఆయిల్ చల్లుకుని దోశలా పోసుకోవాలి. దోశను రెండువైపనుల క్రిస్పీగా కాల్చితే సొరకాయ దోశ రెడీ. ❑

# ఆత్మవిశ్వాసాన్ని వీడొద్దు..



**అధికారులు, సహోద్యోగులు,** క్లైంట్స్ నుంచి వచ్చే ఫీడ్‌బ్యాంక్ కొన్నిసార్లు ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీస్తుంది. అప్పటివరకు పడిన కష్టమంతా ఆవిరి అయినట్లు అనిపిస్తుంది. ఇటువంటి విమర్శలొచ్చినప్పుడు పరిస్థితిని సవాలుగా తీసుకోవాలంటున్నారు నిపుణులు. ధైర్యంగా ముందడుగు వేయాలని సూచిస్తున్నారు. నెగెటివ్ ఫీడ్‌బ్యాక్‌తో ఆత్మ విశ్వాసం తగ్గే అవకాశం ఎక్కువ. మన నైపుణ్యాలపై దాడి చేసినట్లు అనిపిస్తుంది. అయితే అన్ని రకాల ఫీడ్‌బ్యాక్ కుంగుబాటుకు గురిచేయదు. కొన్ని నిర్మాణాత్మక విమర్శలు మనల్ని మనం మరింత అభివృద్ధి చేసుకోవడానికి కూడా ఉపయోగపడతాయి. ప్రొఫెషనల్ కెరియర్‌లో ఇటువంటి విమర్శలుంటేనే నైపుణ్యాలను మరింత మెరుగుపరుచు కోవచ్చు. ఏయే చోట్ల లేదా ఎటువంటి సందర్భాల్లో వెనకబడ్డామో ఈ విమర్శలద్వారా తెలుసుకోవచ్చు. వాటి నుంచి బయటపడే విధానాలనూ గుర్తించగలిగితే ఎదుగుదలకు సాయపడతాయి.

**నిశ్శబ్దంగా..** విమర్శలొచ్చినప్పుడు ప్రశాంతంగా ఉండటానికి ప్రయత్నించాలి. ప్రతి స్పందనను వారెదుట ప్రదర్శించకూడదు. తాత్కాలిక ఎమోషన్స్‌కు ప్రాధాన్యతనిస్తే ఆఫీస్‌లో ప్రొఫెషనల్ రిలేషన్స్ దెబ్బ తింటాయి. ఎదుటివారితో కమ్యూనికేషన్ దూరమవుతుంది. అవతలి వారు తమ విమర్శలను ఏ స్థాయిలో చెప్పినా వాటిని పూర్తిగా వినడం మంచిది. ఒంటరిగా ఉన్నప్పుడు తిరిగి జ్ఞాపకం తెచ్చుకొని సమీక్షించుకోవడం నేర్చుకోవాలి. ఇలా చేసినప్పుడు మనసు ఉద్వేగం చెందదు. చేయాల్సిన పనిపైన ఏకాగ్రత పోదు.

**వివరణ...** విమర్శ ఎదురవగానే ఆత్మవిశ్వాసాన్ని కోల్పోవనవసరం లేదు. విమర్శిస్తున్న వారిని వాటిపై వివరణ అడగడం మంచిది. అప్పుడే అపార్థాలు తొలగుతాయి. అవతలివారేం చెబుతున్నారో పూర్తిగా విన్న తర్వాత మీ అభిప్రాయాన్ని మీరు పాటించే విధానాలను వివరించాలి. అప్పుడే విమర్శలకు మరోసారి తావుండదు.

**పొరపాటును..** ఏదైనా పొరపాటు జరిగితే దాన్ని ధైర్యంగా స్వీకరించాలి. అవతలివారిపై రుద్దడానికి ప్రయత్నించి తప్పించుకోవాలని చూడకూడదు. దానికి పూర్తిగా మనం బాధ్యత తీసుకోవడానికి సిద్ధంగా ఉండాలి. అప్పుడే పరిష్కారం ఆలోచించడానికి కూడా వీలుంటుంది. భవిష్యత్తులో అటువంటి పొరపాటు మరోసారి చేయకుండా ఉండటానికి అవకాశం ఉంటుంది. అంతేకాదు ఈ ప్రవర్తనతో కెరియర్‌లో ఎదుగుదలతోపాటు అవతలివారి మనసులో నమ్మకాన్ని సంపాదించొచ్చు. ❑

# భారతం పంచమవేదం



**మహాభారతం మనకెన్ని** పాఠాలు నేర్పుతుందో! ఇందులో లేనిది ఇంకెక్కడా ఉండదన్నారు. ఎంత గుణవంతుడైనా వ్యవసానలకు లోనైతే ధర్మరాజులా జూదరిగా మారి సర్వస్వాన్నీ పోగొట్టుకోవాల్సి వస్తుంది. మహాభారతం మనకెన్ని పాఠాలు నేర్పుతుందో! ఇందులో లేనిది ఇంకెక్కడా ఉండదన్నారు. ఎంత గుణవంతుడైనా వ్యసనాలకు లోనైతే ధర్మరాజులా జూదరిగా మారి సర్వస్వాన్నీ పోగొట్టుకోవాల్సి వస్తుంది. కనుక అలా కావద్దని సూచిస్తుంది. దాయాదులు స్నేహంగా ఉండాలే గానీ ప్రతీకారాలకు పోతే దుర్యోధనుడిలా నాశనమైపోతారన్న నీతి బోధపడుతుంది. ధృతరాష్ట్రుడిలా మితిమీరిన పుత్రప్రేమ చూపితే అనాథల్లా మిగులుతారని పాఠం చెబుతుంది. భీష్ముడంతటి వీరుడైనా, విద్యావంతుడైనా చెడుపక్షాన నిలబడితే శిఖండి వంటి అల్పుడు కూడా హతమార్చగలడని బోధిస్తుంది. మహావీరుడైన కర్ణుడు చెడు స్నేహం వల్ల మరణం పాలైన నీతిని ఉద్బోధిస్తుంది. తనకు తెలిసిన సగం విద్యతో పద్మవ్యూహంలోకి పరుగులు తీసిన అభిమన్యుడి మరణం తొందరపాటు ఎన్నటికీ హితం కాదన్న నీతిని ఉపదేశిస్తుంది. పరిచారికా వృత్తిలో ఉన్న ద్రౌపది వివాహిత అని తెలిసి కూడా రాజాధికార గర్వంతో ఆమెని అనుభవించాలని ప్రయత్నించి చనిపోయాడు కీచకుడు. రక్షించాల్సిన యజమాని భక్షించాలని చూస్తే నీచమరణం తప్పదనే హెచ్చరిక అది. ఇలా ఉద్బోధలో, ఎన్నెన్ని పాఠాలో! అలాగే విదుర నీతి, సంజయరాయబారం, భీష్మహితం, భగవద్గీత. ఇలా ధర్మోపదేశాలు, సత్యావిష్కరణలతో మహాభారతం పంచమవేదమయ్యింది. కనుకనే చదివితే భారతమే చదవాలన్న నానుడి పుట్టింది. ❑

ఆధ్యాత్మికం




**BIG SAVINGS**

**ALTO K10 ₹66 100*** **S-PRESSO ₹71 100*** **WAGONR ₹66 000*** **CELERIO ₹59 100***

ALTO K10 S-PRESSO WAGONR CELERIO

*E-BOOK TODAY AT WWW.MARUTISUZUKI.COM OR VISIT YOUR NEAREST MARUTI SUZUKI DEALERSHIP.*

*Black glass on the vehicle is due to lighting effect.*

**MARUTI SUZUKI AUTHORISED DEALERS: CENTRAL ANDHRA: VISHNU CARS PVT. LTD.:** (NELLORE) CALL: 9100776888. **NOVELTY REDDY & REDDY:** (BHIMAWARAM) CALL: 9948814222. **MITHRA AUTO:** CALL: 8297174444. **SANTOSH:** CALL: 9209094999. **VARUN:** CALL: 9885260333. **BHARGAVI:** (NELLORE) CALL: 9848074447. **JAYALAKSHMI:** (GUNTUR) CALL: 7093522444, (ONGOLE) CALL: 9618599433. **REDDY & REDDY MOTORS:** (ELURU) CALL: 9133377574. **E-OUTLETS: VARUN:** (GUDIWADA) CALL: 9885260333, (JAGGIAHPET) CALL: 9885260333, (NUZVID) CALL: 9885260333. **MITHRA AUTO:** (MACHILIPATNAM) CALL: 8886063493. **JAYALAKSHMI:** (CHIRALA) CALL: 9100980063, (TENALI) CALL: 9100790152, (NARASARAOPET) CALL: 9959963538. **BHARGAVI:** (KAVALI) CALL: 7658923339, (GUDUR) CALL: 7658923339. **REDDY & REDDY:** (JANGAREDDY GUDAM) CALL: 9912911455, (TANUKU) CALL: 9553514455.

*Applicable Terms and conditions available at Maruti Suzuki Arena authorized dealer. Maruti Suzuki reserves the right to withdraw offers at any point in time without any advance notice. All offers are applicable till 31st July 2023 or till stocks last. Offers applicable on selected models and selected cities. Car models and accessories shown may vary from the actual product. Images used are for illustration purpose only. Offers shown above include Consumer Offer and Exchange Bonus. Prices mentioned are tentative and might vary basis applicable offers and registration cost. ^All loans and schemes are at the sole discretion of the Finance Partner.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.